≫ ఈ విషయంపై యువనేత నారా లోకేష్ స్పందిస్తూ ,జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడానికి మహిళలకు అనేక హామీలు ఇచ్చి మోసగించారని దుయ్యబట్టారు. మహిళలు దాచుకున్న 2500 కోట్ల అభయహస్తం డబ్బును గజదొంగ జగన్ దోచుకున్నారని ఆయన ఆరోపించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే ఉద్ధేశ్యంతో డ్వాక్రా సంఘాలను చంద్రబాబు బలోపేతం చేశారన్నారు. టిడిపి అధికారంలో రాగానే డ్వాక్రా సంఘాలకు గత వైభవం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అభయహస్తం పథకాన్ని పునరుద్ధరిస్తామన్నారు. ఆ తర్వాత పరవాడ ఐటీసీ పెంట్రోల్ బంకు వద్ద కాపు సామాజిక వర్గాల ప్రతినిధులు కలిసి వినతి పత్రం అందజేశారు. టిడిపి పాలనలో పరవాడ కాలనీలో కాపు సామాజిక వర్గం భవనానికి 50 లక్షల రూపాయలు మంజూరు కాగా, ఇప్పటివరకు భవన నిర్మాణానికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని కాపు ప్రతినిధులు లోకేష్‌తో చెప్పారు. సిఎం జగన్ కాపుల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యంచేశారని, మూడువేల కోట్ల బడ్జెట్ ఇస్తామని మోసం చేశారని లోకేష్ అన్నారు. టిడిపి, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరవాడతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా అసంపూర్తిగా నిలిచిపోయిన కాపు సంక్షేమ భవనాలను పూర్తిచేశామని హామీ ఇచ్చారు. కాపు రిజర్వేషన్ల విషయంలో గతంలో అసెంబ్లీలో చేసిన తీర్మానానికి కట్టుబడి ఉన్నామన్నారు. గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామని చెప్పారు. ఈ ప్రభుత్వంలో యువత భవిష్యత్తు ఆగమ్యగోచరంగా మారిందని నారా లోకేష్ ఆవేదన వ్యక్తంచేశారు. పెందుర్తి నియోజకవర్గానికి చెందిన గొర్లవానిపాలెం, బోనంగి, లెమర్తి, తాడి, తానం గ్రామాల నిరుద్యోగ యువత లోకేష్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఫార్మాసిటీలో మా ప్రాంతానికి చెందిన నిర్వాసితులకు ఎలాంటి ఉద్యోగాలు కల్పించడం లేదని నిరుద్యోగులు ఇవ్వడం లేదని వాపోయారు. భూములు కోలో ్పయిన నిర్వాసితులకు ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. చంద్రబాబు నేతృత్వంలో రాబోయే ప్రభుత్వం కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. ఫార్మాసిటీ కారణంగా భూగర్భజలాలు కలుషితం కాకుండా ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. పరిసర గ్రామాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు.

పంచ గ్రామాల ప్రజలు పడుతున్న బాధలు తెలుసునని నారా లోకేష్ అన్నారు. ఈ సమస్యపై పూర్తిగా అవగాహన ఉందన్నారు. పరవాడ సంతబయలు వద్ద పంచగ్రామాల ప్రజలతో ఆయన ముఖాముఖి అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వేల ఎకరాలు, 18వేల ఇళ్లకు సంబంధించి సమస్యని అన్నారు. సుమారు లక్షమంది ప్రజలు ఇబ్బందిపడుతున్నారని, వారి పిల్లలు వివాహాలు, చదువులు, వైద్యం , ఇతర అవసరాలకు కోసం ఆస్థులు అమ్ముకునే హక్కు లేకుండా పోయిందన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం భూములు రెగ్యులరైజ్ చేయడం కోసం చంద్రబాబు 578 జీఓను తీసుకువచ్చారన్నారు. జగన్ పాదయాత్రలో అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లో ఈ సమస్య పరిష్కారిస్తానన్నారు. బిల్డప్ బాబాయ్ ఆదీప్ రాజ్ ఎమ్మెల్యే అయిన వెంటనే సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. నాలుగున్నరేళ్లుగా కమిటీ పేరుతో కాలక్షేపం చేశారని, ఒక్క అడుగు ముందుకు వేయలేదన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్య పరిష్కారం చేస్తామన్నారు. పంచగ్రామాల ప్రజలు అంతా ఒకే మాటకు కట్టుబడి ఉంటే సమస్య పరిష్కారమవుతుందన్నారు. ఈ పాదయాత్రలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనువాసరావు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి, ఎమ్మెల్యే గణబాబు, జనసేన రూరల్‌అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద, భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు తదితర్లు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 18-12-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
షష్ఠి మ.3.14, ధనిష్ఠ ఉ.7.43,
శతభిష ఉ.5.57, వ.ఉ.9.38-11.08,
దు.మ.12.26-1.10, 2) మ.2.39-3.23
శుభసమయం ఉ.6.00-6.30,మూల కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** బాధ్యతలకు ప్రాధాన్యతనిచ్చి కుటుంబ అవసరాలపైన దృష్టిని సారిస్తారు.

**వృషభం :** వ్యవహారాలలో ప్రత్యక్ష పర్యావేక్షణ అవసరమవుతుంది. ఆదాయ వ్యవహారాలు బాగుంటాయి.

**మిథునం :** శత్రువర్గం నుండి పరోక్షంగా చికాకులను ఎదుర్కొంటారు. వాహనయోగం.

**కర్కాటకం :** దిశా,దశా లేకుండా ఆలోచనలు సాగిస్తారు. వ్యాపారం చేసేవారికి అనుకూలంగా ఉంది.

**సింహం :** సౌందర్య సాధక చిట్కాల పట్ల ఆకర్షితులవుతారు. సంతాన పురోగతి బాగుంటుంది.

**కన్య :** భూ,గృహ సంబంధితమైన విషయాలకు సంబంధించిన లావాదేవీలు సానకూల పడతాయి.

**తుల :** ఓర్పు సహనాలను కనబరచి పనులను చక్కదిద్దుకుంటారు. ఋణ యత్నాలు కలిసి వస్తాయి.

**వృశ్చికం :** తప్పుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ అన్న విధంగా వ్యవహరిస్తారు. వాహనయోగం.

**ధనుస్సు :** అసూయా ద్వేషాలు కలిగిన వారితో వాదించకుండా దూరంగా ఉండండి. దైవదర్శనం.

**మకరం :** వృత్తి,రీత్యా కొన్ని రహస్యాలను తెలుసుకుంటారు. వేచి చూసే ధోరణిని కనబరుస్తారు.

**కుంభం :** మీలోని శాంత,గాంభీర్య గుణాలు ఉపకరిస్తాయి. రిజిస్ట్రేషన్ పనులు సానుకూల పడతాయి.

**మీనం :** ఓదార్పు కలిగే సంఘటనలు చోటు చేసుకుంటాయి. వినోద కార్యక్రమాలకు ప్రాముఖ్యతనిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రపంచంలోనే అతిపెద్ద డైమండ్ ట్రేడ్ ఎక్ఛేంజి ప్రారంభం




## సూరత్‌లో ప్రారంభించిన ప్రధాని మోడీ

**సూరత్, డిసెంబరు 17:** ప్రపంచంలోనే అతిపెద్ద వజ్రాల వ్యాపార కాంప్లెక్స్‌ను ప్రధాని నరేంద్రమోడీ ఆదివారంప్రారంభించారు. సూరత్ డైమండ్ ఎక్ఛేంజిగా పేరున్న ఈ కాంప్లెక్స్ ప్రపంచంలోనే అతిపెద్దదయిన అత్యాధునికఅంతర్జాతీయ వజ్రాలు, ఆభరణాల వ్యాపార కేంద్రంగా నిలుస్తోంది. 67 లక్షల చదరపు మీటర్ల వైశాల్యంలో ఈభవనాన్ని నిర్మించారు. సూరత్ నగరానికి సమీపంలోనే ఉన్న ఖాజోడ్‌గ్రామంలో ఈ కాంప్లెక్స్‌ను 35 ఎకరాల విస్తీర్ణంలో 15 అంతస్తుల్లో నిర్మించిన ఈభవనం అమెరికా రక్షణరంగ కేంద్రం పెంటగాన్‌కంటే పెద్దది అని అంచనా. డైమండ్ రీసెర్చ్ అండ్ మర్కంటైల్ నగరంలో ఈభవనం ఉంది. ఈ ప్రాంతం అతిపెద్ద వ్యాపార జిల్లాగా కూడా మారుతోంది. ఎందుకంటే ఇక్కడే గుజరాత్ ఇంటర్నేషనల్‌ఫైనాన్స్ టెక్‌సిటీ లేదా గిఫ్ట్‌సిటీని నిర్మించారు. ప్రధానిమోడీకి అత్యంతప్రతిష్టాత్మకంగా మారిన ఈ కేంద్రం నిర్మాణానికి ప్రధాని ఎంతో చొరవచూపించారు. అంతర్జాతీయ డిజైన్ పోటీల్లో మోర్ఫోజెనిసిస్ సంస్థ ఈ డిజైన్‌ను దక్కించుకుంది. పంచతత్వ ఆలోచనల ఆధారంగా ఐదు మూలాలను ఎంపికచేసుకుని ఈ కేంద్రం నిర్మాణంచేసారు. జాతీయ అంతర్జాతీయ వ్యాపారులకోసం సూరత్ డైమండ్ ఎక్ఛేంజిలో 4500 వరకూ కార్యాలయాలు ఉంటాయి. ప్రాజెక్టు సిఇఒ మహేష్ గధావి మాట్లాడుతూ కొత్త భవన కాంప్లెక్స్ వేలాది మందికి ఆశ్రయం కల్పిస్తుందని, ప్రయాణాలుచేసేవారికి, కొన్నిసార్లు రోజువారి ముంబయికి వెళ్లివచ్చేవారికి కూడా అనువుగా ఉంటుందని చెప్పారు. రిక్రియేషనల్ జోన్; 20 లక్షలచదరపు అడుగుల పార్కింగ్‌ప్రాంతంతో ఉంది. సూరత్ వజ్రాల వ్యాపారం భారత్; బ్రిటన్, నెదర్లాండ్స్, పోర్చుగల్ దేశాలతో వాణిజ్యసంబంధాలను కొనసాగిస్తోంది. అరేబియా కోస్తాతీరంలో అతిముఖ్యకేంద్రంగా విరాజిల్లుతోందని మహేష్ చెప్పారు. కంపెనీలచట్టం సెక్షన్ 8 ప్రకారం రిజిష్టరుచేసారు. డైమండ్ ఎక్ఛేంజిని మరింతగా ప్రోత్సహించేందుకు వీలుగా ఈ కాంప్లెక్స్ నిర్మాణం జరిగింది.



## అయోధ్యలో ప్రతిష్ట వేళ రద్దీ నివారణపై ట్రస్టు ఫోకస్!

**లక్నో, డిసెంబర్ 17:** రామమందిర ప్రతిష్ట నేపథ్యంలో అయోధ్యలో ఏర్పాట్లు శరవేగంగా జరుగు తున్నాయి. 2024 జనవరి 22న జరగనున్న ఈ కార్యక్రమానికి భారీ స్థాయిలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఆ మేరకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వెయ్యికి పైగా రైళ్లను నడపాలని నిర్ణయించినట్లు రైల్వేశాఖ వర్గాలు ప్రకటించాయి. మరోవైపు ఈ కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున తరలిరావద్దని రామ మందిర ట్రస్ట్ కార్యదర్శి చంపత్‌రాయ్ విజ్ఞప్తి చేశారు. జనవరి 22న అయోధ్యకు వచ్చే బదులు భక్తులు తమ సమీపంలోని మందిరాల్లోనే ప్రత్యేక పూజలు చేయాలని రాయ్ సూచించారు. నగరంలో రద్దీని నివారంచడం కోసమే తాము ఈ విజ్ఞప్తి చేస్తున్నట్లు వివరించారు. మరోవైపు వచ్చే భక్తుల కోసం సాధారణ భోజనం, నిద్రించడానికి స్థలం, విడిది కేంద్రాల వంటి కనీస వసతులను అందుబాటులో ఉంచేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. మందిర నిర్మాణం పూర్తికావడానికి మరో రెండేళ్లు పట్టవచ్చని వివరించారు. పవిత్ర ప్రాణప్రతిష్ట కార్యక్రమ తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో అయోధ్య ప్రధాన పర్యాటక కేంద్రంగా మారుతోంది.

## లిబియాలో పడవ మునిగి 60 మందికి పైగా మృతి!



**ట్రిపోలి, డిసెంబర్ 17:** డజన్ల కొద్దీ వలసదారులతో ఐరోపాకు బయలుదేరిన ఓ పడవ లిబియా తీరం వద్ద సముద్రంలో బోల్తా పడింది. ఈ ఘటనలో దాదాపు 60 మందికిపైగా మరణించినట్లు ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ వెల్లడించింది. మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నట్లు తెలిపింది. లిబియా పశ్చిమ తీరంలోని జవారా పట్నం తీరంలో వచ్చిన బలమైన అలల తాకిడికి పడవ కొట్టుకుపోయినట్లు ఈ ప్రమాదం నుంచి బయటపడిన వారు తెలిపారు. తాజా ఘటన జరిగిన మధ్యధరా సముద్రంలోని ఈ మార్గంలో గతంలో కూడా పలు ప్రమాదాలు సంభవించాయి. మెరుగైన జీవితాన్ని ఆశిస్తూ చాలా మంది ఆఫ్రికా దేశాల నుంచి ఐరోపా దేశాలకు వలస వెళుతుంటారు. అలాంటి వారంతా ఈ మార్గాన్నే ఆశ్రయిస్తున్నారు. యుద్ధాలు, పేదరికం నేపథ్యంలో పశ్చిమాసియా, ఆఫ్రికా దేశాల నుంచి యేటా వేలాది మంది ఐరోపాకు వలసపోతున్నారు. వారికి లిబియా ప్రధాన రవాణా కేంద్రంగా మారింది. దశాబ్దాల పాటు పాలించిన నియంత గడాఫీ మరణం తర్వాత ఈ దేశంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఇక్కడి భూభాగంపై ఎవరికీ సరైన నియంత్రణ లేకపోవటంతో ఐరోపాకు చేరుకోవాలనుకుంటున్న వారంతా ఈ దేశ తీరం నుంచే బయల్దేరుతున్నారు. ఐఒఎం అధికార ప్రతినిధి చెప్పిన వివరాల ప్రకారం ఈ యేడాదిలోనే ఇప్పటి వరకు దాదాపు 2,250 మంది మరణించినట్లు తెలుస్తోంది.

మరోవైపు మానవ అక్రమ రవాణాదారులకు లిబియాలోని కల్లోల పరిస్థితులు అనుకూలంగా మారాయి. ఆరు దేశాలతో సరిహద్దులు పంచుకుంటున్న లిబియాలోకి ఆఫ్రియా దేశాల నుంచి వలసదారులు పోటెత్తుతున్నారు. వీరందరినీ ప్రమాదకరమైన పడవల్లో కుక్కి తీరం దాటిస్తుంటారు. ఎవరైనా పట్టుబడి తిరిగి లిబియాకు వస్తే వారిని ప్రభుత్వ నిరాశ్రయ కేంద్రాల్లో ఉంచుతున్నారు. వీరిని నిర్బంధ శ్రామికులుగా మారుస్తున్నారు. అలాగే వీరిపై అత్యాచారం వంటి ఘోరాలు జరుగుతున్నాయి. పైగా దేశాన్ని విడిచి వెళ్లేటప్పుడు వారి వద్ద ఉన్న డబ్బు లాక్కుంటున్నట్లు ఐక్యరాజ్యసమితి నియమించిన అధికారుల బృందం గుర్తించింది.

## లోక్‌సభ సంఘటన మూలాలను రాబట్టాల్సిందే



### భద్రతా వైఫల్యం సంఘటనపై స్పందించిన ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** పార్లమెంటులో భద్రతా వైఫల్యంపై ప్రధానిమోడీ స్పందించారు. ఈ సంఘటన అత్యంత తీవ్రమైనదని, లోతుల్లోకి వెళ్లి విచారణ చేయాల్సిన అవసరం ఉందని, ఎవరి ప్రమేయం ఉందన్నది బయటికి రావాలని ఈ సంఘటనపై చర్చఅనవసరమని పేర్కొన్నారు. భద్రతా వైఫల్యం సంఘటనలో పోలీసులు ఇప్పటివరకూ ఆరుగురిని అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం దర్యాప్తు సంస్థలు విచారణచేస్తున్నాయని, లోక్‌సభ స్పీకర్ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారని, తెరవెనుక ఏ శక్తులు ఉన్నాయన్నది బయటికి రావాలని, వారి లక్ష్యాలు ఏమిటన్నది కూడా తెలియాలని మోడీ పేర్కొన్నారు. ఈ సంఘటనపై చర్చలు కొనసాగించడం అనవసరమని సమగ్ర విచారణ అవసరమని అన్నారు. బుధవారం లోక్‌సభ సందర్శకుల గ్యాలరీనుంచి ఇద్దరు ఆగంతకులు సభలోకి దూసుకురావడం వెనువెంటనే గ్యాస్ గొట్టాలను విడుదలచేసి పసుపురంగు గ్యాస్‌ను విడుదలచేసిన సంఘటన తీవ్ర భయభ్రాంతులకు గురిచేసింది. వెనువెంటనే ఎంపిలు ఆగంతకుడిని పట్టుకుని భద్రతా సిబ్బందికిఅప్పగించారు. అలాగే పార్లమెంటు బయట మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు గురుగ్రామ్‌లో ఒకరిని, హర్యానాలో ఒకరిని అరెస్టులుచేసిన సంగతి తెలిసిందే. ఈ సంఘటనపై విపక్షాలు పట్టుబట్టాయి. అయితే పట్టుబడిన ఆగంతకులు మాత్రంమణిపూర్‌లో హింస,నిరుద్యోగం, రైతుల సమస్యలపై ప్రభుత్వం పట్టించుకోవాలన్న లక్ష్యంతో ఉన్నట్లు చెప్పారని దర్యాప్తు అధికారులు చెపుతున్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలనిరోధక చట్టం, ఉగ్రవాద వ్యతిరేక చట్టం, ఐపిసిలోని వివిధ సెక్షన్లకింద వారిపై కేసులు నమోదుచేసిన సంగతి తెలిసిందే. ప్రధానమోడీ, హోంమంత్రి అమిత్‌షాలు ఈ సంఘటనపై నోరువిప్పాలని పట్టుబట్టిన విపక్షాలకు ప్రధానిమోడీ సుదీర్ఘ వివరణ ఇచ్చారు. చర్చ అనవసరమని, సంఘటనకు తెరవెనుక మూలాలు రాబట్టాలని అందరూ సహకరించాలనికోరారు.

### పార్లమెంట్‌లో చొరబాటు ఘటన..

## కాల్చేసిన ఫోన్లను గుర్తించిన పోలీసులు



**న్యూఢిల్లీ / జైపూర్, డిసెంబరు 17:** పార్లమెంట్‌లో అలజడి సృష్టించిన ఘటనలో ఆరుగురిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనకు ప్రధాన సూత్రధారిగా అనుమానిస్తున్న లలిత్‌ఝా, కేసుకు సంబంధించిన కీలక ఆధారాలను రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాలో ధ్వంసంచేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆదివారం ఉదయం కాలిపోయిన ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటనానంతరం లలిత్ ఢిల్లీ నుంచి రాజస్థాన్‌కు పారిపోయి ఆ తర్వాత పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం విదితమే.

పార్లమెంట్‌లో అలజడి తర్వాత లలిత్ ఝా రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లా త్రిశాంగ్య అనే గ్రామానిక వెళ్లాడు. అక్కడే ఓ చిన్న హోటల్‌లో బస చేసిన తన స్నేహితుడు మహేశ్ కుమావత్‌ను కలిశాడు. తర్వాత ఇద్దరుకలిసి పార్లమెంట్‌లో భద్రతా ఉల్లంఘలనకు పాల్పడిన నలుగురి ఫోన్లతో పాటు మరికొన్ని ఆధారాలను కాల్చేశారు. ఘటనకు ముందు నలుగురినుంచి ఫోన్లు తీసుకున్నట్లు పోలీసుల విచారణలో లలిత్‌తెలిపాడు. మహేశ్ కుమావత్ బస చేసిన హోటల్‌కు దగ్గర్లో కాలిపోయిన ఫోన్లను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

గత బుధవారం మనోరంజన్, సాగర్‌శర్మ అనే ఇద్దరు వ్యక్తులు విజిటర్స్ గ్యాలరీ నుంచి లోక్‌సభ చాంబర్‌లోకి దూకగా.. నీలమ్, అమోల్ షిందే అనే మరో ఇద్దరు పార్లమెంట్ భవనం వెలుపల గందరగోళం సృష్టించారు. ఈ ఘటన మొత్తాన్ని లలిత్ విడియో తీసి సామాజిక మాధ్యమాల్లో వాటిని వైరల్ చేయాలని పశ్చిమబెంగాల్‌కు చెందిన తన మిత్రుడు సౌరవ్ చక్రవర్తికి పాంపాడు. అనంతరం రాజస్థాన్ వెళ్లి ఆధారాలను ధ్వంసం చేసి పోలీసుల ఎదుట లొంగిపోయాడు.

## సార్వత్రిక ఎన్నికల కార్యాచరణకోసం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** సార్వత్రిక ఎన్నికలకు వ్యూహరచన, కార్యాచరణనురూపొందించేందుకు కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ ఈనెల 21వ తేదీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నది. బిజెపిని గద్దెదించేవిధంగా క్షేత్ర స్థాయినుంచి ప్రచారానికి కార్యాచరణను రూపొందించేందుకు వర్కింగ్ కమిటీ సమావేశంలో చర్చలు జరపుతారు. ఎఐసిసి కేంద్ర కార్యాలయంలో జరిగే ఈసమావేశానికిముందు 19వ తేదీ ఇండియా కూటమి పార్టీల సమావేశం కూడా ఢిల్లీలోనే జరుగుతుంది. ఈసమావేశం కేవలం సీట్ల పంపకాలు, ప్రచారంపైనే ఉంటుంది. అలాగే రెండో విడత భారత్‌జోడో యాత్రను 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందే నిర్వహిస్తారని కూడా వినవస్తోంది. నిరుద్యోగం పెరుగుదల, ధరల పెరుగుదలపైనే ఎక్కువగా కాంగ్రెస్ యాత్ర కొనసాగుతుంది. తూర్పునుంచి పశ్చిమ రాష్ట్రాలమీదుగా జరిగే యాత్ర హైబ్రిడ్ మోడ్‌లో ఉంటుంది. యాత్రకు సంబంధించి ఈ సమావేశంలో కూడా తుదినిర్ణయం తీసుకుంటారు. ఈ సమావేశానికిముందుగానే ఇండియా కూటమి పార్టీలు 19వ తేదీ మధ్యాహ్నంమూడు గంటలకు సమావేశం అవుతాయి. కీలక అజెండా ఈ సమావేశంలో కేవలం పార్టీలమధ్య సీట్ల పంపకం మాత్రమేనని తెలుస్తోంది. అంతేకాకుండా పార్టీలన్నీ ఉమ్మడిగానే ప్రచార ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించాయి.

## పూజారిని చంపి కళ్లు పెకలించిన దుండగులు

**గోపాల్‌గంజ్, డిసెంబరు 17:** బీహార్‌లోని గోపాల్ గంజ్ జిల్లాలో ఒక పూజారిని కాల్చి చంపడంతో పాటు ఆతని కళ్లనుసైతం పెకలించిన సంఘటన గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేసింది. ముందురోజు రాత్రి సమీపంలోని ముళ్లపొదలనుంచి ఆతని మృతదేహాన్ని స్వాధీనంచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆతని ప్రైవేటు భాగాలపైనా తీవ్ర స్థాయి గాయాలయినట్లు తెలిపారు. 32 ఏళ్ల మనోజ్‌కుమార్ పూజారిగా కొనసాగుతున్నాడు. సోమవారం రాత్రినుంచి కనిపించడంలేదని కుటుంబసభ్యులు తెలిపారు. పూజారి శరీరం బయట పడగానే గ్రామంలో ఘర్షణలు లేచాయి. పోలీసులు నిర్లక్ష్యం వల్లనే ఈసంఘటన జరిగిందని స్థానికులు ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు.

## కేరళలో కొవిడ్ కొత్త వేరియంట్ ఉధృతి

### దక్షిణాది రాష్ట్రాల్లో పెరుగుతున్న ఆందోళన

**తిరువనంతపురం, డిసెంబరు 17:** కరోనా మహమ్మారి దాదాపుగా అంతరించిపోయిందను కుంటున్న తరుణంలో ఇపుడిపుడే కొత్తకొత్త వేరి యంట్లు పుట్టుకువస్తున్నాయి. దేశంలో మరోసారి కొవిడ్‌కేసుల్లో పెరుగుదల కనిపిస్తోంది. కేరళలో కొత్త వేరియంట్‌కూడా నమోదయింది. కేరళలో వెలుగుచూసిన ఈ జెఎన్‌వన్ సబ్ వేరియంట్ తొలిసారి అమెరికాలో గుర్తించగాప్రస్తుతం చైనాలో భారీగా కరోనా కేసులు నమోదుకావడానికి కారణం అయింది. అయితే మనదేశంలో మాత్రం తొలిసారి ఈ జెన్‌వన్ వేరియంట్‌ను గుర్తించారు. జెన్‌వన్ సబ్ వేరియంట్‌ను బిఎ2.86 వేరియంట్‌గా కూడా పిలుస్తారు. ఈ జెఎన్‌వన్ సబ్ వేరియంట్ మొదటి సారిగా సెప్టెంబరులో అమెరికాలో గుర్తించారు. ప్రస్తుతం ఈ కొత్త వేరియంట్ కేరళలో వెలుగులోకి రావడంతో దక్షిణాదిరాష్ట్రాల్లో తీవ్ర ఆందోళనగా ఉంది.

కొవిడ్‌సబ్ వేరియంట్ జెఎన్‌వన్‌ను ఈనెల 8వ తేదీ కేరళలో గుర్తించారు. 79 ఏళ్ల మహిళలో లక్షణాలు కనిపించడంతో ఆమె శాంపిళ్లుతీసి ల్యాబ్‌కు పంపించి పరీక్షించగా కొత్తవేరియంట్ బయటపడింది. ఈవేరియంట్ వేగంగా వ్యాప్తి చెందడంతో పాటు మనుషుల రోగనిరోధక వ్యవస్థపై తీవ్ర ప్రభావంచూపిస్తున్నదని వైద్యులు తెలిపారు. గతంలో సింగపూర్‌లో కూడా జెఎన్‌వన్ వేరియంట్ కేసును గుర్తించారు. తమిళనాడులోని తిరుచిరాపల్లి జిల్లాకు చెందిన ఒక వ్యక్తిలో కూడా ఈవేరియంట్ బయటపడింది. తర్వాత దేశంలో ఎక్కడా వెలుగులోకి రాలేదు. తాజాగా కేరళలో వెలుగుచూడటంతో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ వెంటనే అప్రమత్తం అయింది. కొవిడ్ వేరియంట్ బిఎ.2.86కు ఉపవేరియంట్‌గా జెఎన్‌వన్‌ను చెపుతున్నారు. ఇప్పటివరకూ ఆసుపత్రిలో చేరడంకానీ, తీవ్రమైన అనారోగ్యానికి గురికావడం కానీ కేసులురాలేదని ఇన్చార్జ్‌చీఫ్ ఎన్‌కె అరోరా తెలిపారు. ఇదిలా ఉంటే ఏడునెలల తర్వాత భారత్‌లో కొవిడ్‌కేసులు పెరుగుతున్నాయి.



## యుద్ధంతోనే బందీల విడుదల సాధ్యం: నెతన్యాహు

**జెరూసలెం, డిసెంబర్ 17:** హమాస్‌తో యుద్ధ విరమణ గురించి ఇజ్రాయెల్ ఏ మాత్రం ఆలోచించడం లేదు. సంపూర్ణ విజయం సాధించే వరకు యుద్ధాన్ని కొనసాగిస్తామని ఆ దేశ ప్రధాని నెతన్యాహు తెగేసి చెప్పారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బందీలను సురక్షితంగా ఇళ్లకు చేర్చేందుకు తీసుకొంటున్న దౌత్య సైనిక చర్యల తీవ్రతను ఇజ్రాయెల్ ఏ మాత్రం తగ్గించబోదన్నారు. విజయం సాధించడానికి సైనిక పరమైన ఒత్తిడి చాలా కీలకమని వ్యాఖ్యానించారు. తమ వ్యూహంతో 100 మంది బందీలను సురక్షితంగా వారి వారి నివాసాలకు చేరుకుంటారని ఆశిస్తున్నామన్నారు. ఇప్పటికే బందీల విడుదలపై చర్చలకు పిలుపులు వచ్చాయని నెతన్యాహు తెలిపారు. ఈ చర్చల్లో సైనిక చర్య ఒత్తిడే కీలక పాత్ర పోషిస్తుంది. అదే లేకపోతే చర్చలపై మా పట్టు ఉండదు అని పేర్కొన్నారు. గాజాలో హమాస్‌కు చెందిన 200 స్థావరాలపై దాడులు చేసినట్లు ఐడిఎఫ్ ప్రకటించింది. ఈ క్రమంలో తమ పారాట్రూప్ దళాలు గాజాలోని షిజైయ పట్టణంలో హమాస్ వినియోగిస్తున్న పలు అపార్ట్‌మెంట్లపై దాడులు నిర్వహించినట్లు వెల్లడించింది.

ఈ సందర్భంగా పలు ఆయుధాలు, సైనిక పరికరాలను స్వాధీనం చేసుకొన్నారు. దక్షిణ గాజాలో హమాస్ కీలకమైన ఆయుధ డంప్‌గా వాడుతున్న ఇంటిపై ఇజ్రాయెల్ వైమానిక దాడి నిర్వహించింది. ఇజ్రాయెల్‌కు చెందిన 646 బ్రిగేడ్ యూఎన్‌రా సంస్థ నిర్వహిస్తున్న పాఠశాలలో ఓ ఆయుధ తయారీ పరికరాలను గుర్తించింది. వీటిని రాకెట్ల తయారీకి వాడుతున్నట్లు గుర్తించారు. ఇదే పాఠశాలలో ఓసొరంగ ద్వారంకూడా ఉండటం గమనార్హం.

## పార్టీ ఓటమిని ఊహించలేదు



### కాంగ్రెస్ నేత చిదంబరం

**కోల్‌కతా, డిసెంబర్ 17:** చత్తీస్‌గఢ్, రాజస్థాన్ అసెంబ్లీలకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని ఊహించలేదని ఆ పార్టీ సీనియర్ నేత పి.చిదంబరం పేర్కొన్నారు. అంతేకాకుండా ఇది పార్టీకి ఆందోళనకర అంశమన్నారు. ప్రతి ఎన్నికకు తుది సమరంవలె భావిస్తూ బిజెపి పోరాడుతోందని, ఈ విషయాన్ని విపక్షాలు గ్రహించాలని సూచించారు. ఒక ఇంటర్వ్యూలో చిదంబరం ఈ వ్యాఖ్యలు చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు చత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో విజయం సాధించడంబిజెపిలో ఉత్సాహం నింపింది. చత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పరాజయం మాత్రం ఊహించలేదు. ఇది పార్టీకి ఆందోళన కలిగించే అంశం. ఈ బలహీనతను అగ్రనాయకత్వం పరిష్క రిస్తుందని విశ్వసిస్తున్నాను అని చిదంబరం పేర్కొ న్నారు. ఈ మూడు రాష్ట్రాలతో పాటు తెలంగాణ లోనూ పార్టీ ఓటు బ్యాంకు మాత్రం చెక్కుచెదరలేద న్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి ఇది 45 శాతానికి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఎదు ర్కొనే వ్యూహరచనకు కాంగ్రెస్ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా డిసెంబర్ 21న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కానున్నట్లు ఆపార్టీ వర్గాలు వెల్లడించాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో ఈ భేటీ జరగనుంది. ఇటీవల జరిగిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ప్రతికూల ఫలితాలతో పాటు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రపై ప్రధానంగా చర్చించనున్నట్లు సమాచారం. మరోవైపు సీట్ల పంపకమే ప్రధాన అజెండాగా విపక్షాల కూటమి ఇండియా నాలుగోసారి సమావేశం కానుంది. డిసెంబర్ 19వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు ఢిల్లీలో ఈ భేటీ జరగనుంది.

## వచ్చే మేనెల నుంచే అయోధ్యలో కొత్త మసీదు నిర్మాణం

**లక్నో, డిసెంబరు 17:** అయోధ్యలో నిర్మించ తలపెట్టిన కొత్త మసీదు వచ్చే ఏడాది మేనెల నుంచి నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభిస్తుందని తెలుస్తోంది. అయోధ్యలోని రామమందిర ట్రస్టు మసీదు స్థానంలో కొత్త మందిరం నిర్మాణం చేపట్టిన సంగతి తెలిసిందే. ఇండో ఇస్లామిక్ కల్చురల్ ఫౌండేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో కొతనత మసీదును అయోధ్యలోని ధన్నిపూర్‌లో నిర్మించనున్నారు. అంతేకాకుండా విభిన్న రాష్ట్రాలు, దేశాల్లో ఇన్‌ఛార్జిలను నియమించి ఫిబ్రవరినుంచి నిధుల సమీకరణకు ఉపక్రమించనున్నారు. శతాబ్దకాలం క్రితంనాటి మసీదు స్థానంలోనే సుప్రీంకోర్టు తీర్పుతో అక్కడ రామమందిరం నిర్మాణం జరుగుతోంది. అంతేకాకుండా అయోధ్యలోనే మరొక ప్రాంతంలో ప్రత్యామ్నా యంగా మసీదు నిర్మాణానికి స్థలం కేటాయించా లని కూడా ఆదేశించింది. ఇండో ఇస్లామిక్ ఫౌండేషన్ చీఫ్‌ట్రస్టీ జుఫార్ ఫరూఖీ మాట్లాడుతూ మసీదు తుదివిడత డిజైన్ ఫిబ్రవరి మధ్యస్తం నాటికిసిద్ధం అవుతుందని, పాలనాపరమైన ఆమో దానికి పంపిస్తామని, ఫిబ్రవరిలోనే సైట్ ఆఫీసును కాంప్లెక్స్‌లో ఏర్పాటుచేస్తామని చెప్పారు.అన్నీ పూర్తిచేసి వచ్చే మేనెలనుంచి మసీదునిర్మాణం ప్రారంభించనున్నట్లు తెలిపారు. మహ్మద్ బిన్ అబ్దుల్లా అయోధ్య మసీదు నిర్మాణంలో జాప్యానికి కారణం డిజైన్‌లో పలు మార్పులు సవరణలు తీసుకురావడమేనని చెప్పారు. ముందుగా అనుకున్నట్లు 15 వేల చదరపు అడుగులు కాకుండా 40 వేల చదరపు అడుగుల్లో ఈ మసీదును నిర్మించాలని నిర్ణయించామన్నారు.

ఐఐసిఎఫ్ అంతకుముందు డిజైన్‌కాకుండా మరింత గొప్ప డిజైన్‌ను ప్రతిపాదించిందని చెప్పారు. అవసరమైతే క్రౌడ్ ఫండింగ్‌కు కూడా వెళవచ్చని ఫరూఖీ చెప్పారు. ఇప్పటికే మసీదుకు సంబంధించిన మాప్ మొత్తం భవనాలు, మసీదుతో కూడిన మ్యాప్‌లను అయోధ్య డెవలప్‌మెంట్ అథారిటీకి 2021లోనే పంపించామని, ఈ ఏడాది మార్చిలో ఆమోదం తెలిపిందన్నారు.

**ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరి-ఘట్‌కోపర్ లింక్ రోడ్, ఛాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093

INDOSTAR

**స్వాధీనతా ప్రకటన**

(నిబంధన 8(1) మరియు (2))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు (యాక్ట్) 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క (నిబంధన 3) తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను నెరవేర్చే నిమిత్తం ఇందులో పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి రుణగ్రహీత(లు) నోటీస్‌లో పేర్కొన్న మొత్తాన్ని సదరు నోటీస్ స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా పిలుపుయిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసారు.

రుణగ్రహీత(లు) ఇట్టి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి, దిగువ సంతకందారు ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధీకృత అధికారి అయినందున సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులను క్రింద పేర్కొనబడిన ప్రతీ ఆస్తి ఎదురుగా ఉన్న తేదీన స్వాధీనం చేసుకొన్నారని ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది.

చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క సబ్ సెక్షన్ (8) నియమాల ఏర్పాట్లు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడం ఏమనగా అందలి నిర్దేశితాలను అనుసరించి రుణగ్రహీత లభ్యంగా గల సమయంలోగా తనఖా పెట్టబడిన ఆస్తులను తిరిగి పొందవచ్చును.

ప్రధానంగా రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా తెలుపబడిన ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఒకవేళ అలా జరిపిన పక్షంలో ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు వడ్డీ మరియు ఆపై ఇతర ఛార్జీలు మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

| రుణ ఖాతా నం. | రుణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
|---|---|---|---|---|
| LNSRK0HL-03190009648 | 1. మంచిపిల్లి శ్రీనాస్ 2. మంచిపిల్లి గోవిందమ్మ 3. మంచిపిల్లి విమల | రూ.10,46,775/- (రూపాయలు పది లక్షల నలభైఆరు వేల ఏడువందల డెబ్బై ఐదు మాత్రమే) తేదీ: 21/06/2023 | 13-12-2023 | సింబాలిక్‌గా స్వాధీనం |

ఆస్తి కలిగివున్న వివరాలు : టెక్కలి గ్రామం వద్ద వున్న సర్వే నం.415/1, 195 చ.గజాల విస్తీర్ణం, బ్లాక్-15, వార్డ్-1, ఇం.నం.15-173 కలిగి వున్న ఆస్తి యొక్క ఆ మొత్తం ఆస్తి అంతా. దాని సరిహద్దులు ఈ క్రింది విధంగా తూర్పు: జమ్మా జగన్నాథం యొక్క స్థలం. పడమర: సంపతిరావు నారాయణమూర్తి ఇల్లు. దక్షిణం: పంచాయతీరోడ్. ఉత్తరం: 3 వెడల్పు కామన్ దారి.

ప్రదేశం : శ్రీకాకుళం, ఎ.పి.

తేదీ : 18.12.2023

సం/- అధీకృత అధికారి
ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

# అంగన్‌వాడీ కేంద్రాలను రాజకీయ అడ్డాలుగా మార్చిన ప్రభుత్వం

సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా భావించి

సంక్షేమ పథకాల రద్దు దుర్మార్గం

అంగన్‌వాడీలపై మంత్రుల వ్యాఖ్యలు సిగ్గుచేటు

మీడియా సమావేశంలో తెలుగుమహిళ

నాయకురాలు పొదిలి లలిత ఆరోపణ



**అమరావతి, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాలను వైకాపా ప్రభుత్వం రాజకీయ అడ్డాలుగా మార్చివేసిందని తెలుగు మహిళ నాయకురాలు పొదిలి లలిత ఆరోపించారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు 18,301 అంగన్‌వాడీ కేంద్రాలను నూతనంగా నిర్మించి 40లక్షల మందికి లబ్ధిచేకూర్చితే జగన్‌రెడ్డి అంగన్‌వాడీలను నడివంచన చేశారని ఆమె దుయ్యబట్టారు. ఆదివారం టిడిపి జాతీయ కార్యాలయంలో లలిత మీడియాతో మాట్లాడారు. 'నాడు-నేడు' పేరుతో అంగన్‌వాడీలకు రంగులు వేయటం తప్ప జగన్‌రెడ్డి చేసింది ఏమీలేదన్నారు.. జగన్‌రెడ్డి తన విలాసాలకు ఖర్చుచేస్తున్నారని, అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు తీర్చలేదన్నారు. వైకాపా ప్రభుత్వంలోని మంత్రులకు అంగన్‌వాడీలపై ఎందుకింత కక్ష? అని ప్రశ్నించారు. పక్క రాష్ట్రం తెలంగాణ కంటే ఎక్కువ న్యాయంచేస్తానని జగన్‌రెడ్డి నమ్మించి మోసం చేశారన్నారు. చంద్రబాబు హయాంలో 2018లో రూ.4,500 ఉన్న అంగన్‌వాడీ టీచర్ల జీతాన్ని రూ.10,500, సహాయకులకు రూ.2,950 ఉన్న జీతాన్ని రూ.6 వేలకు పెంచారన్నారు. నాలుగున్నరేళ్ల కాలంలో జగన్‌రెడ్డి ఏం చేశారని నిలదీశారు.. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా భావించి సంక్షేమ పథకాలు రద్దుచేస్తారా? అని నిలదీశారు.. జగన్‌రెడ్డి వీరికి పెంచిన రూ.వెయ్యితో రూ.11వేల జీతం అంగన్‌వాడీలకు నెల మొత్తం సరిపోతుందా? అని ప్రశ్నించారు. పెరిగిన నిత్యావసర ధరలతో చాలీచాలని జీతాలతో ఎలా బతకాలని అన్నారు. అంగన్‌వాడీలు ఒళ్లుబలిసి ధర్నాలు, సమ్మెలు చేస్తున్నారని మంత్రులు మాట్లాడటం దుర్మార్గం అని అన్నారు.. సిఎంగా మంత్రులను కట్టడి చేయలేని బాధ్యత జగన్‌రెడ్డిపై లేదా? అని ప్రశ్నించారు. ఇదేనా మహిళలకు జగన్‌రెడ్డి ఇస్తున్న గౌరవం అని అన్నారు. ప్రభుత్వంలోని మహిళామంత్రులు ఎక్కడికి పోయారని, కనీసం స్పందించటం లేదన్నారు.

**నాసిరకం పౌష్టికాహారం:** అంగన్‌వాడీల్లో ఇస్తున్న నాశిరకం పౌష్టికాహారం తిని పలువురు ఆసుపత్రి పాలవుతున్నా జగన్‌రెడ్డికి పట్టటం లేదన్నారు.. ఈ నాశిరకం ఆహారం తింటే, బాలింతలు,పిల్లలు ఏమవుతారో ఒక్కసారైనా సిఎం ఆలోచించాలన్నారు. పసిబిడ్డల ఆరోగ్యాలతో ఆటలాడొద్దని హెచ్చరిస్తున్నామన్నారు. వలంటీర్లతో అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టించటం నీచమైన చర్యగా పేర్కొన్నారు. తమ సమస్యలపై నిరసన తెలిపే హక్కు అంగన్‌వాడీలకు లేదా? అని ప్రశ్నించారు. అంగన్‌వాడీలకు మద్దతు తెలిపేందుకు ప్రజలను కూడ రానీయటం లేదన్నారు. రక్షణ లేదిలేదే జగనన్న సురక్ష అంటూ కార్యక్రమాలు చేస్తున్నారని, జగనన్న సురక్షలో ఆశాలు ముత్తైదెంటే కూడా ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. సుప్రీంకోర్టు మంజూరుచేసిన గ్రాట్యూటీకి కూడ ఈరాష్ట్రంలో దిక్కులేదన్నారు. యావత్‌దేశంలో పనిభారం పెంచారని, అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన నడుస్తుందా? నియంత పాలన నడుస్తుందా? అన్న అనుమానాలు కలుగుతున్నాయన్నారు.ఒంగోలులో హనుమాయమ్మను వైకాపా నాయకుడు ట్రాక్టర్‌తో తొక్కించి చంపేస్తే, ఆ కుటుంబానికి ఇంతవరకు న్యాయం చేయలేదన్నారు. అంగన్‌వాడీలకు టిడిపి అండగా నిలుస్తుందన్నారు.

# రాష్ట్రంలో ఏ వర్గం సంతోషంగా లేదు

జగన్ పాలనకంటే బ్రిటీష్ పాలనే నయమని ప్రజల భావన

రానున్న 3నెలలైనా ఉద్యోగులకు ఒకటినే జీతాలు వచ్చేనా?

మీడియా సమావేశంలో టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు వ్యాఖ్యలు



**అమరావతి, డిసెంబర్17, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోఉద్యోగులు, రైతులు,కార్మికులు ఏ వర్గం సంతోషంగా లేదని జగన్‌రెడ్డి పాలన కంటే బ్రిటీషువారి పాలనే నయమని ప్రజలు భావిస్తున్నారని టిడిపి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో అశోక్‌బాబు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 13,42,00 మంది ఉద్యోగులున్నారని, ఇందులో 6లక్షల మంది రెగ్యులర్ ఉద్యోగులు అని తెలిపారు. రెగ్యులర్ ఉద్యోగుల పరిస్థితి ఘోరంగా ఉందన్నారు. మిగిలిన వారి పరిస్థితి చెప్పాల్సిన అవసరం లేదన్నారు. జగన్‌రెడ్డి ఉద్యోగులకు ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ఉద్యోగులకు 1వ తారీఖున జీతాలు వచ్చే పరిస్థితి లేదని, పిఆర్సీ ఎరియర్స్‌కు దిక్కులేదన్నారు. సిఎం తన స్వార్థప్రయోజనాల కోసం టీచర్లను ఎన్నికల విధుల నుంచి తప్పించాలని చూశారని, జగన్‌రెడ్డికి తన ఇంటిలోని తన తల్లి, చెల్లి కూడ ఓటు వేయరని అన్నారు. అంగన్‌వాడీలకు 2016,2018 లో తెలుగుదేశం ప్రభుత్వం రెండు పర్యాయాలు జీతాలు పెంచిందని, జగన్‌రెడ్డి ఎన్నికల మూడు నెలల్లోనైనా ఉద్యోగులకు 1వ తారీఖునే జీతాలు ఇవ్వగలరా? అని అశోక్‌బాబు ప్రశ్నించారు.

# వైఎస్సార్సీ పాలనలో మైనార్టీలపై దాడులు

నోరుమెదపని మైనార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు

రాష్ట్ర టిడిపి మైనార్టీసెల్ అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్ విమర్శ



చికిత్సపొందుతున్న నౌషాద్‌ను పరామర్శించిన మౌలానా ముసాక్ అహ్మద్, మొహమ్మద్ నసీర్ తదితరులు

**అమరావతి, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇసుక రీచ్‌ను ఇప్పిస్తాననిచెప్పి బాపట్ల ఎంపి నందిగం సురేష్ అనుచరుడు సన్నీ రూ.25లక్షలు డబ్బు తీసుకుని మోసం చేశారని పేర్కొంటూ ఆత్మహత్యాయత్నంకు పాల్పడి చికిత్సపొందుతున్న నౌషాద్‌ను ఆదివారం టిడిపి నేతలు పరామర్శించారు. టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్, గుంటూరు 'తూర్పు' తెదేపా ఇన్‌చార్జి మొహమ్మద్ నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మౌలానా ముస్తక్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చాక మైనార్టీలపై దాడులు పెరిగాయన్నారు. వక్ఫ్ బోర్డు భూములను దోచుకుంటున్నారని ప్రశ్నించే మైనార్టీల గొంతు నొక్కే కార్యక్రమాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంత జరుగుతున్నా వైకాపా మంత్రివర్గంలోని మైనార్టీ మంత్రులుగానీ, ఎమ్మెల్యేలుగానీ మాట్లాడకపోవటం సిగ్గుచేటని పేర్కొన్నారు. నౌషాద్ కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని తెలిపారు. గుంటూరు 'తూర్పు' తెదేపా ఇన్‌చార్జి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ, నౌషాద్ ఆత్మహత్యాయత్నంకు పాల్పడి మూడు రోజులు అవుతున్నా ఇప్పటివరకు స్థానిక వైకాపా నాయకులుగానీ, అధికారులు గానీ, పోలీసులుగానీ ఎలాంటి దృష్టి సారించకపోవటం హేయమని అన్నారు. ఇంత జరుగుతున్నా స్థానిక వైకాపా ఎమ్మెల్యే మొహమ్మద్ ముస్తఫా స్పందించటం లేదని దుయ్యబట్టారు. నౌషాద్ కుటుంబానికి టిడిపి అండగా ఉండి వారికి ఆ డబ్బు తిరిగి వచ్చేదాకా టిడిపి మైనార్టీ సెల్ తరపున పోరాటం చేస్తామని తెలిపారు. పార్టీ నాయకులు అబ్దుల్ గని, లాల్ వజీర్, హాఫీజ్, అబ్దుల్, జమీర్, సలీం, ఫరూక్, ఖాసీంవలి, ఉస్మాన్, ఖలీల్ తదితరులున్నారు.

# 9మంది సామాన్య బిసిలను రాజ్యసభకు పంపిన చరిత్ర టిడిపిది

సీట్లు అమ్ముకున్న సంస్కృతి వైఎస్సార్సీదే, అబద్ధాలతో ఎంతోకాలం రాజకీయం చేయలేరు

మంత్రి కారుమూరి విమర్శపై టిడిపి నేత కిమిడి కళావెంకట్రావు ప్రతిస్పందన



**అమరావతి, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రచరిత్రలో 9 మంది సామాన్య బీసీలను రాజ్యసభకు పంపిన ఘనత టిడిపికే దక్కిందని మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నేత కిమిడి కళా వెంకట్రావు పేర్కొన్నారు. తాజాగా ఆయన మంత్రి 'కారుమూరి' విమర్శపై స్పందించారు. టిడిపి ఒక్క బిసికి కూడా రాజ్యసభ సీటు ఇవ్వలేదని మంత్రి కారుమూరి మాట్లాడటం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. ఈమేరకు కళావెంకట్రావు ఆదివారం సాయంత్రం ప్రకటన విడుదల చేశారు. టిడిపి హయాంలో రుమాళ్ల రామ చంద్రయ్య, గుండు సుధారాణి, అల్లాడి రాజ్‌కుమార్, దేవేందర్‌గౌడ్, పొ,లక్ష్మన్న, జయప్రద, టి. రామచంద్రయ్య, కెంటూరి రామ్మోహనరావు, కళా వెంకట్రావు, వంటి 9 మంది సామాన్య బిసిలకు రాజ్యసభ సీట్లు ఇచ్చిందని గుర్తుచేశారు. అబద్ధాలతో ఎంతోకాలం రాజకీయాలు చేయలేరని, టిడిపి సామాన్య బీసీలను రాజ్యసభకు పంపితే, వైకాపా వందల కోట్లు తీసుకుని కార్పొరేట్లకు, పక్కరాష్ట్రాల వారికి అమ్ముకున్నారని ఆరోపించారు. గుజరాత్, ఇతర రాష్ట్రాల వారికి రాజ్యసభ సీట్లు అమ్ముకుంది వైకాపా కాదా? అని ప్రశ్నించారు.. తండ్రిని హత్య చేశారని అప్పట్లో చెప్పి రిలయెన్స్ వారికే రాజ్యసభ సీటు అమ్ముకున్న చరిత్ర వైకాపా అధినేత జగన్‌ది అని అన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో ధనుర్మాస సేవలు

## పురవీధుల్లో గౌరమ్మ దర్శనం



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెల నెలా ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ధనుర్మాసం నెల రోజుల పాటు గొబ్బెమ్మను గ్రామోత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఆదివారం ధనుర్మాసం సందర్భంగా అమ్మవారు గొబ్బెమ్మగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. గొబ్బెమ్మ పట్టణంలో గ్రామోత్సవం రావటంతో ఇంటింటా నాలుగుమాడా వీధుల్లో అమ్మవారికి హారతులందించి మొక్కులు తీర్చుకున్నారు. అలంంకార మండపంలో అమ్మవారిని అలంకార గురుకుల్స్ రాజేష్, సూరిలు ముస్తాబు చేయగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఆలయ ఇఓ కె.యస్ రామారావులు హారతులిచ్చి ఉత్సవానికి సమాయత్తం చేసారు.ఆలయ ఆవరణలో వారిద్దరు అమ్మవారి అంబారిని మోసారు. ఉత్సవంతోపాటు ఆలయానికి చెందిన ఇన్స్‌పెక్టర్లు హాజరయ్యారు.

**ముక్కంటీశుని దర్శన వేళలివే :**శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా దర్శన వేళలు మార్పు చేసినట్లు ఇఓ కె.యస్ రామారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 నుంచి వచ్చే నెల 15 వరకు దర్శన వేళలను ఉత్సవాల వివరాల్ని ఆయన ప్రకటించారు. వేకువ జాము 3గంటలకు పురవీదుల్లో జేగంట పంపుట. 4గంటలకు మంగళవాయిద్యాలు, 4.15 గంటలకు తిరుమంజనం 4.30గంటలకు గోపూజ, పళ్ళియార, తేవారం ఉంది. 5గంటలకు ప్రథమ కాలభికేం, (సేవలుండవు) 6గంటలకు ద్వితీయకాలాభికేం, (సేవల్లేదు), 7గంటలకు పరివార దేవతలకు నైవేద్యం, 7.30గంటలకు గొబ్బి ఉత్సవం, 10.30గంటలకు ఉచ్చికాల అభికేం, సాయంత్రం 5గంటలకు ప్రదో కాలాభికేం,రాత్రి మంగళవారం, బుధవారం, గురువారం రాత్రి 8.30గంటలకు పళ్ళియార, శుక్ర,శని,ఆది,సోమవారం రాత్రి 9గంటలకు పళ్ళియార కార్యక్రమాలని వివరించారు.

# రైతుల త్యాగం వృధా కాదు

3నెలల్లో తప్పులన్నీ సరిచేస్తా: చంద్రబాబు ట్వీట్



**అమరావతి, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను రాజధానిలేని రాష్ట్రంగా మార్చేందుకు భవిష్యత్ నగరమైన అమరావతిని వదిలిపెట్టి 4సంవత్సరాలు అయ్యిందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం ఆయన ట్వీట్ చేశారు. అసూయతో, నిండిన వ్యక్తి జగన్ తీసుకున్న విధ్వంసకర నిర్ణయాల వల్ల భూములు వదులుకున్న వేలాది మంది రైతులు ఇపుడు రోడ్లమీదకు వస్తున్నారు. 3నెలల్లో తప్పులన్నీ సరిచేస్తామని, రైతుల త్యాగం వృధా కాదని చంద్రబాబు పోస్ట్‌చేశారు. చంద్రబాబు పోస్ట్‌చేసిన ఈ ట్వీట్ ఇపుడు వైరల్ అవుతోంది.

# మత్స్యకారులకు అడుగడుగునా అన్యాయం



వారికిచ్చే అరకొరసాయానికి సవాలక్ష కొర్రీలు

అమ్మఒడి తీసుకుంటే మత్స్యకార భృతికి అనర్హత వేటు

రేపల్లె టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ధ్వజం

**అమరావతి, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** మత్స్యకారులకు జగన్‌రెడ్డి అడుగడుగునా అన్యాయం చేస్తున్నారని, వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత 8 ఫిషింగ్ హార్బర్లు, 4 జెట్టీలు కడతామన్నారని, కానీ ఇప్పటివరకు ఒక్కటి కూడా ఎందుకు నిర్మించలేదని రేపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ నిలదీశారు. వందలబోట్లు, వేలాది మంది మత్స్యకారులు ఉన్న జిల్లాలో మినీ హార్బర్ నిర్మాణం జరపటం లేదని ఆయన విమర్శించారు. కానీ రుషికొండలో రూ.500 కోట్లతో విలాసవంతమైన భవనాన్ని కట్టుకుంటున్నారని అనగాని దుయ్యబట్టారు.. జగన్‌రెడ్డి తన సలహాదారుల కోసం చేసే ఖర్చులో సగం కూడ మత్స్యకారుల కోసం ఖర్చుచేయటం లేదని అన్నారు.. రాష్ట్రంలోమత్స్యకారులు ఉన్నారని విషయం కూడ జగన్ మర్చిపోయారన్నారు. మత్స్యకార భరోసా (రూ10వేలు) నగదు తీసుకునేవారు వృద్ధాప్యం పింఛన్‌కు అర్హులు కారని చెప్పి వారి పింఛన్‌ను రద్దుచేస్తున్నారని విమర్శించారు. మత్స్యకారులకు ఇచ్చే అరకొర సాయానికి కూడ జగన్‌ప్రభుత్వం సవాలక్ష కొర్రీలు పెడుతోందన్నారు. ఆమ్మఒడి తీసుకుంటే మత్స్యకార భృతి ఇవ్వబోమని, ఇతర పథకాలు పొందితే అర్హులు కారని, చెబుతూ కడలిపుత్రుల కడుపు కొడుతోందన్నారు. ఒక కటుంబంలో నలుగురు చేపల వేటకు వెళితే, వారిలో ఒకరికే మత్స్యకార భృతి ఇవ్వటం అన్యాయమన్నారు. ఇదీకాక, మైదాన ప్రాంత మత్స్యకారుల పొట్టకొడుతున్న జీఓఆర్‌సి నెంబర్ 217ను ప్రభుత్వం తీసుకొచ్చి మత్స్యకారులను వృత్తినుంచి దూరం చేసే కుట్ర చేస్తోందని ఆరోపించారు. మినీహార్బర్ నిర్మాణం జగన్ హయాంలో కాగితాలకే పరిమితమైందని, ప్రాణాలకు తెగించి, సముద్రంపై చేపలవేట సాగించేవారికి జెట్టీ చేపల వేట ఆధారంగా జీవిస్తున్న మత్స్యకారులను సముద్రానికి దూరం చేస్తారా? అని అన్నారు. ఉవ్వెత్తున ఎగిసిపడే అలల్ని సునాయాసంగా ఎదుర్కొనే మత్స్యకారులు.. వైకాపా ప్రభుత్వ అకృత్యాలకు బలవుతున్నారని పేర్కొన్నారు. 'ఫిష్ ఆంధ్ర' అవుట్‌లెట్ షాపులు తెచ్చి మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతీశారన్నారు. మత్స్యకారులకు జగన్‌రెడ్డి చేసిన మోసానికి తగిన గుణపాఠం చెప్పేందుకు వారంతా సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే అనగాని పేర్కొన్నారు.

# కృష్ణాజిల్లా తాళ్ళపాలెం బీచ్‌లో విషాదం: త్రిబుల్‌ఐటి విద్యార్థి మృతి



తాళ్ళపాలెం బీచ్,ఇన్‌సెట్ మృతుడు అఖిల్

**విజయవాడ,డిసెంబర్17, ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా మచిలీపట్టణం శివారు తాళ్ళపాలెం బీచ్లో ఆదివారం విషాద ఛాయలు అలుముకున్నాయి. సముద్రపు అలల్లో కొట్టుకుని పోయి నూజివీడు త్రిపుల్ ఐటీ చదువుతున్న ఒక విద్యార్ధి మృతి చెందాడు.అతనితో పాటు అలల్లో చిక్కుకున్న మరో నలుగురు విద్యార్థులను మెరైన్ పోలీసు సిబ్బంది సురక్షితంగా ఒడ్డుకు తీసుకుని వచ్చారు.శెలవు రోజు కావడంతో నూజివీడు త్రిపుల్ ఐటీలో చదువుతున్న ఐదుగురు విద్యార్ధులు ఉదయాన్నే సరదాగా మచిలీ పట్టణం వెళ్ళారు.తాళ్ళపాలెం బీచ్ దగ్గర సముద్రంలో స్నానం చెయ్యటానికి వెళ్ళారు. సముద్రంలో నవ్వుతూ దిగిన విద్యార్ధులను అలలు పెద్ద ఎత్తున ఎగిసిపడటంతో వాటిలో చిక్కుకు పోయారు.ఈత కొట్టే అవకాశం లేకుండానే అలల తాకిడికి గురయ్యారు.వారు అలల్లో కొట్టుకుని పోతుండటంతో పోలీసు సిబ్బంది అప్రమత్తమయ్యారు.ఇద్దరు విద్యార్ధులను రక్షించారు.మరో ఇద్దరు విద్యార్ధులు చాకచక్యంగా బయటపడ్డారు. వారికి మెరన్ పోలీసులు సహకారం అందించారు. అయితే అయిదుగురిలో అఃల్ అనే విద్యార్ధి లోతుకు కొట్టుకుని పోయాడు.అతన్ని రక్షించేందుకు మెరైన్ పోలీసులు విఫలయత్నం చేసారు.తీవ్ర గాలింపు అనంతరం అఖిల్ మృతదేహన్ని వారు గుర్తించి. వెలికి తీసుకుని వచ్చారు.ఈ ఘటన విషయం తెలుసుకుని అక్కడి చేరుకున్న అఖిల్ తల్లి,కుటుంబ సభ్యులు తీవ్రమైన శోకానికి గురయ్యారు.

# రాష్ట్రంలో నేటి నుంచి సింహాద్రి సహా పలు రైళ్ల రద్దు: మరికొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే భద్రత పనుల కారణంగా సింహాద్రి ఉదయ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులతోపాటు మరి కొన్ని రైళ్లను కూడా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. అలాగే మరికొన్ని రైళ్లను దారి మళ్లించినడుపుతున్నట్లు రైల్వే వర్గాల సమాచారం.

**రద్దు చేసిన రైళ్లు:** మచిలీపట్నం నుంచి విశాఖపట్నం వెళ్లే నె ంబర్ 17219 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 18 నుంచి డిసెంబర్ 31 వరకు అలాగే విశాఖపట్నం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17220 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 19 నుంచి జనవరి1 వరకు రద్దుచేశారు. విశాఖపట్నం-విశాఖపట్నం-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 22702/01 ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌రైలు సర్వీసులను ఈ నెల 18, 19, 20, 22, 23, 25, 26, 27, 29, 30 తేదీల్లో ఇరువైపులా రద్దు చేశారు. గుంటూరు నుంచి విశాఖపట్నం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17239 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 18 నుంచి 31 వరకు, విశాఖపట్నం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17240 సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 19 నుంచి జనవరి 21 వరకు రద్దు చేశారు.

**దారిమళ్లించిన రైళ్లు :** ఈ నెల 18, 25 తేదీల్లో ఎర్నాకులం ను ంచి పాట్నాకు బయల్దేరే నెంబర్ 22643 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 20, 22, 27,29 తేదీల్లో బెంగుళూరు నుంచి గౌహతికు బయల్దేరే నెంబర్ 12509 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 18, 20, 22, 23, 25, 27, 29, 30 తేదీల్లో ముంబై నుంచి భువనేశ్వర్‌కు బయల్దేరే నెంబర్ 11019 కొణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, నిడదవోలు మీదుగా మళ్లించారు. ఈ నెల 18 నుంచి 31 వరకు ధాన్ బాద్ నుంచి అల్లిప్పీకు బయల్దేరే నెంబర్ 13351 బొకారోస్టీల్ సిటీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 21, 28 తేదీల్లో టాటానగర్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 18111 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 20, 27 తేదీల్లో జసిధి నుంచి తాంబరంకు బయల్దేరే నెంబర్ 12376 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 18, 25 తేదీల్లో హాతియ నుంచి ఎర్నాకులంకు బయల్దేరే నెంబర్ 22837 ఎసి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 23, 30 తేదీల్లో హాతియ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 18637 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 19, 24, 26, 31 తేదీల్లో హాతియ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 12835 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 22, 29 తేదీల్లో టాటానగర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 12889 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నిడదవోలు, భీమవరం టౌన్,గుడివాడ, విజయవాడలో మీదుగా మళ్లించారు. ఆగ్నేయ రైల్వే, చక్రధర్ పూర్ డివిజన్ పరిధిలోని జరోలీ-జైనగర్‌ల మధ్య పూర్తి అయిన డబ్లింగ్ రైలు మార్గాన్ని రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానం చేసే ప్రీ-ఎన్ఐ, నాన్ ఇంటర్లాకింగ్ పనులు జరుగుతున్నందున, ఈ నెల 18, 25 తేదీల్లో టాటా నగర్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 20815 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 24న విశాఖపట్నం నుంచి టాటా నగర్‌కు బయల్దేరే నెంబర్ 20816 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను కటక్, డెన్కనాల్, అంగూల్, సాంభల్‌పూర్ సిటీ, జర్సుగూడల మీదుగా మళ్లించామన్నారు.

# తిరుమల సమాచారం



## తిరుప్పావై ప్రవచనంతో గోవిందుని మేల్కొలుపు

ధనుర్మాసంలో తిరుప్పావై పారాయణం ఆరంభం

**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు, ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి తెల్లవారుజామున నిర్వహించే సుప్రభాతసేవ స్థానంలో గోదాదేవి తిరుప్పావై ప్రవచనాల పారాయణం మొదలైంది. ధనుర్మాసంలో నెలరోజులపాటు తిరుప్పావై పారాయణంతో వెంకన్నను ఆలయ అర్చకులు మేల్కొలుపుతారు. ఆదివారం తెల్లవారుజామున 12.34గంటలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభమయ్యాయి. 12మంది ఆళ్వారులలో అండాళ్(గోదాదేవి)రచించిన 30పాశురాలను కలిపి ఆళ్వార్ దివ్యప్రబంధంలో తిరుప్పావైగా పారాయణం చేస్తారు. రోజుకు ఒకటి లెక్కన అర్చకులు 30రోజులు నివేదిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలోని సన్నిధిలో భోగశ్రీనివాస మూర్తికి బదులు శ్రీకృష్ణస్వామికి ఏకాంతసేవ నిర్వహిస్తారు. ఈ తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది.

**పెద్దజీయర్‌మఠం,ఆస్థానమండపంలో పారాయణం:** ధనుర్మాసం సందర్భంగా తిరుమలలో ప్రతిరోజు ఉదయం ఆలయానికి ఎదురుగా ఉన్న పెద్దజీయర్‌మఠంలో, ఆస్థానమండపంలో తిరుప్పావై పారాయణాలు చేస్తారు. ఉదయం 7గంటల నుండి 8గంటల వరకు తిరుప్పావై పారాయణం ప్రారంభమైంది. పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి పాల్గొని గోదాదేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల ఆలయ పరిచారక కెఇ లక్ష్మీనరసింహన్ తిరుప్పావై ప్రవచనం చేశారు. తొలిరోజు రెండు పాశురాలను పారాయణం చేశారు. జనవరి 14వతేదీ వరకు తిరుప్పావై పాశురాలు పారాయణంచేస్తారు. తిరుమల ఆస్థానమండపంలో హైదరాబాద్‌కు చెం దిన వేదాంత విద్వాంసుడు డాక్టర్ గోవర్ధనం స్వామినాథాచార్యులు ఉదయం 8గంటల నుండి 9గంటల వరకు తిరుప్పావై పారాయణం చేశారు.

## నేడు తిరుమలకు రాష్ట్రగవర్నర్ జస్టిస్ నజీర్

రేపు ఉదయం గోవిందుని దర్శనం



**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో జరిగే వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్య క్రమంలో పాల్గొనేందుకు సోమవారం ఉదయం రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తిరుపతికి విచ్చే స్తున్నారు. సాయంత్రం తిరుమలకు చేరుకుని రాత్రికి ఇక్కడే బసచేస్తారు. మంగళవారం ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకోనున్నారు. అనంతరం తిరుపతికి చేరుకుని రైల్లో విజయవాడకు తిరుగుప్రయాణమవుతారు. రెండురోజుల గవర్నర్ పర్యటన విజయవంతంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, తిరుమల ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## విద్యార్థులకు భగవద్గీత కంఠస్థం పోటీలు



**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో గీతా జయంతి పురస్కరించుకుని తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో ఆదివారం భగవద్గీత కంఠస్థం పోటీలు జరిగాయి. 700శ్లోకాలు కంఠస్థం వచ్చిన తిరుపతి జిల్లాకు చెందినవారిలో 18 సంవత్సరాల పైబడిన కేటగిరిలో 10 మంది, 18 సంవత్సరాల లోపుకేటగిరి లో 10మంది, 6,7తరగతుల విద్యార్థులు 89 మంది, 8,9 చదువుతున్న విద్యార్థులు 47మంది పాల్గొ న్నారు. పోటీల నిర్వహణలో 12మంది న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. హిందూ ధర్మప్రచార పరిషత్ కార్యదర్శి సోమయాజులు పర్యవేక్షణలో నిర్వహించగా, విజేతలకు 23వతేదీ గీతాజయంతిన బహుమతి ప్రదానం చేయనున్నారు.

## 23న భగవద్గీత,విష్ణుసహస్రనామ అఖండపారాయణం



**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసం వైకుంఠ ఏకాదశి పర్వదినం,గీతాజయంతి పురస్కరించుకుని 23వతేదీ శనివారం తిరుమలలోని నాదనీరాజనం వేదికపై సంపూర్ణ భగవద్గీత అఖండ పారాయణం, విష్ణుసహస్రనామ పారాయణం నిర్వహించనున్నారు. ఆ రోజు మధ్యాహ్నం 12గంటల నుండి భగవద్గీతలోని 18 అధ్యాయాల్లో 700 శ్లోకాలు నిరంతరాయంగా పారాయణం చేస్తారు. సాయంత్రం 6గంటల నుండి విష్ణుసహస్రనామ పారాయణం నిర్వహిస్తారు. అఖండపారాయణంలో ధర్మగిరి వేద పాఠశాల, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఉన్నత వేద అధ్యాయన సంస్థ వేదపారాయణదారులు, పండితులు పాల్గొంటారు.

## జీతాల కోసం రగడ!

అఖిలాండం వద్ద బైఠాయించిన కాంట్రాక్టు కార్మికులు, గుత్తేదారు తీరుపై నిరసన



**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలను స్వచ్ఛ-పరిశుభ్ర తిరుమలగా ఉంచడంలో అలుపెరగకుండా విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కాంట్రాక్టు కార్మికులు జీతాల కోసం రగడ చేశారు. ఏకంగా ఆదివారం ఉదయం శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న అఃలాండం వద్ద బైఠాయించి తమ నిరసన తెలిపారు. ఒక్కసారిగా యాభైమందిపైగా కాంట్రాక్టు పారిశుధ్యకార్మికులు ఆందోళన చేయడంతో టిటిడి విజిలెన్స్,ఆరోగ్యవిభాగం అధికారులు పరుగులు తీసి అక్కడకు చేరుకున్నారు. తిరుమలను పరిశుభ్రంగా ఉంచడంలో కాంట్రాక్టు పారిశుధ్యకార్మికులు కీలకపాత్ర పోషిస్తున్నారు. గతంలో సులభ్ ఏజెన్సీ ద్వారా ఈ కార్మికులు కాంట్రాక్టు విధానంలో పనిచేసేవారు. ఆ సంస్థ కాంట్రాక్టును టిటిడి రద్దుచేయడంతో కాంట్రాక్టును ముగ్గురు గుత్తేదారులకు తిరుమల తిరుపతి దేవస్థానం అప్పగించింది.ఈ ఏజెన్సీల్లో ఒకటైన గురూజీ కాంట్రాక్టు ఏజెన్సీ క్రింద పనిచేస్తున్న కార్మికులు తిరుమలకొండపై అనేక ప్రాంతాల్లో రోడ్లను ఊడ్చడం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం,చెత్తను తొలగించడం వంటి పనులు చేస్తున్నారు. ఈ ఏజెన్సీ క్రింద పనిచేస్తున్న వందలాదిమంది కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులకు గత నాలుగునెలలుగా వేతనాలు ఇవ్వకుండా సంబంధిత గుత్తేదారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీంతో కుటుంబం పోషించుకోలేకుండా అప్పులు చేసి కష్టాలు పడుతున్నామని కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. తమకు జీతాలు ఇప్పించాలని ఆదివారం ఉదయం రగడ చేశారు. ఈ సంఘటనతో అక్కడే ఉన్న భక్తులు కూడా ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. సమాచారం అందుకున్న టిటిడి ఆరోగ్యవిభాగం అధికారిణి డాక్టర్ శ్రీదేవి, టిటిడి విఎస్ఒ నందకిశోర్, ఏవిఎస్ఓ సాయిగిరిధర్ అక్కడకు చేరుకుని కాంట్రాక్టు కార్మికులతో చర్చలు జరిపారు. కాంట్రాక్టర్‌ను పిలిపించి జీతాలు చెల్లించేలా చూస్తామని, విధులకు హాజరుకావాలని సూచించారు. ఆరోగ్యఅధికారిణి హామీతో కాంట్రాక్టు కార్మికులు విధుల్లోకి వెళ్ళారు.

# 21న టిడిపి జాతీయ కార్యాలయంలో సెమీక్రిస్మస్ వేడుకలు

**అమరావతి, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో ఈనెల21న సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్టు టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు ఆదివారం తెలిపారు. అదేరోజు ఉదయం గుణదల మేరీమాత చర్చిలో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రార్థనల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. సాయంత్రం 5 గంటలకు పార్టీ జాతీయ కార్యాలయంలో సెమీక్రిస్మస్ వేడుకల్లో చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని, పాస్టర్లు, బిషప్‌లు, క్రైస్తవ సోదరులు పాల్గొంటారని వెల్లడించారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
సోమవారం, 18 డిసెంబర్, 2023


## ఐఎన్‌టియూసి సభ్యులతో ఆడారి సమావేశం



8లో

## కులమతాలకు అతీతంగా పనిచేస్తా : ఆడారి

విశాఖపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త



కులమతాలకు అతీతంగా పనిచేస్తాను అని ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపిస్తానని పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం సింహాచలం ప్రాంతంలో నిర్వహించిన కాపు సంఘ పిక్నిక్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా పనిచేయడం జరుగుతుందని వివరించారు. డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, కంచరపాలెం కాపు సంఘం అధ్యక్షులు మేరపురెడ్డి కొండబాబు తోట రాజీవ్ ప్రధాన కార్యదర్శి ఇజ్జు మహేంద్ర ట్రెజరర్ ఊడి రాము, కాపు సంఘం నేతలు, వైసిపి నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

- పేదలకు కూడు, గూడు, గుడ్డ కల్పించాలనే టీడీపీని స్థాపించారు - మహిళలు దాచుకున్న రూ. 2500 కోట్లను దోచుకున్న గజదొంగ జగన్ - కాపులకు అండగా ఉంటాం
- యువత భవిష్యత్ అగమ్యగోచరం - పంచగ్రామాల ప్రజలు పడుతున్న బాధలు తెలుసు
- యువగళం పాదయాత్రలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్











8లో

## ఎంపి పాదయాత్రకు అనూహ్య స్పందన

-3వ రోజు పాదయాత్రకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు - హాజరైన తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి





8లో

## ఎల్జీ పాలిమర్స్ బాధితులకు లోకేష్ అండ



8లో

## ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

సింహాచలం, డిసెంబర్ 17, ప్రభాతవార్త :



శ్రీవరహాలక్ష్మీనృసింహస్వామివారి దేవాలయంలో ధనుర్మాస ఉత్స వాలు సంప్రదాయంగా ఆదివారం ప్రారంభమయ్యాయి. కాత్యాయని వ్రతంగా కీర్తికెక్కిన ఈ వ్రతంలో భాగంగా శ్రీరంగనాథుని కీర్తిస్తూ 30 పాశురాలను రచించి రోజుకో పాశురం చొప్పున 30 రోజుల పాటు వ్రతమాచరించిన గోదాదేవి చరితం లోకవిధితమే గోదాదేవి శ్రీ రంగనాథుల ప్రణయ ,పరిణయ గాథ ఆధారంగా వైష్ణవాలయాలలో ఈ వేడుకలు నిర్వహిం చడం ఆచారం. ఈ నేపథ్యంలో సింహాచలం క్షేత్రంలో ఆరంభమైన ఉత్స వాలలో భాగస్వాములు కావాలని ఘంటానాదపూర్వకంగా లోకానికి తెలియజేశారు. ఆలయ పరివారం గాలిగోపురంలో ఘంటను మోగించారు. ధనుర్మాస విశేషంగా స్వామివారి సుప్రభాత సేవ తెల్లవారు జామున మూడు గంటలకే జరిపించారు. పాంచరాత్ర ఆగమశాస్త్రాన్ని, అనుసరించి ప్రాతరారాధనలో భాగంగా వేద,దివ్య ప్రబంధ,ఉపనిషత్‌పారాయణలు, తిరుప్పావై సేవాకాలం నిర్వహిం చారు. నిత్య హోమం ,బలిహరణం ,శాత్తుమొరగోష్టి, తీర్థవినియోగం చేశారు. ఆండాల్ అమ్మవారు బేడా ప్రదక్షిణ పూర్వకంగా సన్నిధికి తోడ్కొని వచ్చారు. అక్కడ తిరుపావై తొలిపాశురం విన్నపం ,విశేష ఆరాధనం ,శాత్తుమొర గోష్టి, మంగళశాసనం ,అరగింపు జరిపించారు. ఈ సమయంలోనే ధనుర్మాసం ప్రారంభ సూచికగా ఘంటానాథం చేశారు. దీనినే నెలఘంట పెట్టడంగా వ్యవహరిస్తారు. ఈరోజు నుంచి సంక్రాంతి పండుగ పనులను ప్రారంభించుకోవడం పూర్వం నుంచి వస్తున్న సంప్రదాయం.

## అంగన్వాడీలకు టిడిపి న్యాయం చేస్తుంది

- దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గండి బాబ్జీ

విశాఖపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త



టిడిపి అంగన్వాడీ కార్యకర్తలకు న్యాయం చేస్తుం దని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గండి బాబ్జీ అన్నారు. జివిఎంసి గాంధీ విగ్రహం దగ్గర నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీ కార్యకర్తల దీక్షా శిబిరానికి ఆదివారం ఉదయం గండి బాబ్జి చేరుకుని మద్దతు తెలిపారు. ఈసందర్భంగా టిడిపి అధికారంలోకి వస్తే వెంటనే మీకు ఉద్యోగ గ్యారెంటీ ఇస్తాం అని అన్నారు. జీతాలు సుమారు 18,000 పెంచడానికి సిద్ధంగా ఉన్నాం ఇంతకాలం కష్టపడ్డారు. ఇంకొక్క మూడు నెలలు ఆగండి అని చెప్పారు. ఉద్యోగస్తులు బాదపడుతున్నారు. రైతులు బాదపడుతున్నారు. విద్యార్థులు బాదపడుతున్నారు. విద్యార్థులు బాధపడుతున్నారు ఏ వర్గం కూడా సంతృప్తిగా లేరని అన్నారరు. 98శాతం మందికి పథకాలు నెరవేర్చామని అబద్దాలు చెపుతున్నారు. ఎవరి కోసం నాకు ఓట్లు వేయరనే గర్వంతో వున్నారని అన్నారు. జగన్‌కు సరైన బుద్ద చెప్పి కావాల్సి నవన్నీ సాదించుకుందాం అనిఅన్నారు. కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు కేదారి లక్ష్మి, పుక్కళ్ళ రాజేశ్వరి సిఎం రమణ , తదితరలు పాల్గొన్నారు.

## పేదోడిపై ప్రతాపం .. పెద్దోడికి గులాం గిరీ

-జోన్ 1 టౌన్‌ప్లానింగ్‌పై సర్వత్రా విమర్శలు-కమిషనర్‌కు నేరుగా ఫిర్యాదు చేసేందుకు సన్నద్ధం

పేదోళ్ల పూరి గుడిసెలు, కట్టడాలపై విరుచుకుపడతారు... పగబట్టిన మాదిరిగా ప్రతాపం చూపిస్తారు... అదే పెద్దోడయితే గులాంగిరీ చేస్తారు... దొడ్డిదారిన అండదండలందిస్తూ స్వామి భక్తిని చాటుకుంటారు... అనుమతులు లేకపోయినా 'భుక్తి' తిన్న విశ్వాసాన్ని చూపుతూ సహకరిస్తారు... ఇదీ జివిఎంసి జోన్ 1 టౌన్‌ప్లానింగ్ విభాగంపై వెల్లువెత్తుతున్న నిరసన ...

8లో



## తునిలో సిఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం







8లో

## రాజకీయ వ్యభిచారి... కార్పొరేటర్ లేళ్ల

- నిన్నటి వరకు వైకాపాతో దోస్తీ.....నేడు తేదేపాలో ఉనికి కోసం తహతహ
- కోటేశ్వరరావు తీరుపై తేదేపా శ్రేణుల ఆగ్రహం

గాజువాక, డిసెంబర్17, ప్రభాతవార్త



అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి జై కోడుతూ,అవినీతి ...అక్రమ ...ఆర్థికనేర సామ్రాజ్యాన్ని కాపాడుకోవడంకోసం... 'గోడమీద పిల్లి' లా వ్యవహరిస్తున్న 86వ వార్డు కార్పోరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు తీరుపై స్థానికులు, పార్టీ శ్రేణులు మండిపడుతున్నారు. తెదేపా టికెట్టు పై 86వ వార్డు కార్పోరేటర్ గా గెలిచిన రాజకీయ వ్యభిచారి లేళ్ళ తన చీకటి సామ్రాజ్యాన్ని కాపాడుకోవడం కోసం తేదపాకు గుడ్‌బై చెప్పి.....వైకాపాతో అంటకాగుతూ నేటి వరకు దోస్తి కొనసాగించాడు. తల్లి లాంటి తెలుగు దేశం పార్టీని, అధ్యక్షులు నారా చంద్ర బాబునాయుడును, నారా లోకేష్‌పై విరుచుకుపడి, స్థానిక నాయకులపై నోటికొచ్చిన తిట్లుపురాణంతో తన రాజకీయ పబ్బం గడుపున్నాడు. పదవికోసం కన్న కొడుకును సైతం వైకాపాకు తాకట్టు పెట్టి కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోస్టు నొక్కేసాడు. స్థానిక తెదేపా కేడర్ ను నీరు గార్చి ..పరోక్షంగా వైకాపాకు కొమ్ముకాస్తూ.. స్థానిక ఎమ్మెల్యే పేరును వాడుకొని వార్డులో అక్రమాలకు, ఆక్రమణలకు, అవినీతికి తెర తీస్తూ అందినకాడికి నొక్కేసాడు. లేళ్ళ తీరుతో తీరని నష్టం కల్గుతుందని గ్రహించిన వైకాపా ఉత్తరాంధ్ర మిగతా 8లో

# ఎల్జీ పాలిమర్స్ బాధితులకు లోకేష్ అండ

గోపాలపట్నం, డిసెంబరు 17, ప్రభాతవార్తః

స్థానిక ఆర్ఆర్ వెంకటాపురం దరి ఎల్జీ పాలిమర్సు సంస్థ ద్వారా గతంలో లీకయిన విషవాయువు వల్ల బాధితులుగా మారిన గ్రామస్థులకు తెలుగుదేశం పార్టి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అండగా వుంటానని హామీ ఇచ్చారు. ఆదివారం యువగళం పాదయాత్రలో పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు పి.గణబాబు ఆధ్వర్యంలో పలువురు వెంకటాపురం గ్రామస్థులు లోకేష్ని కలిసారు. విషవాయువు వల్ల తామంతా వ్యాధిగ్రస్థులమయ్యామని, వైకాపా ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన లోకేష మాట్లాడుతూ రానున్నది చంద్రబాబు ప్రభుత్వమని, అందరూ ధైర్యంగా వుండాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వెంకటాపురం గ్రామంలో వైద్యపరంగా అన్ని సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పిస్తామన్నారు. అలాగే ఉద్యోగ భద్రతను కల్పించే భాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పేదోడిపై ప్రతాపం - పెద్దోడికి గులాం గిరి

గోపాలపట్నం, డిసెంబరు 17, ప్రభాతవార్త:

జివిఎంసి పరిధిలో ఇటీవల చేరిన భీమిలి, తదితర ప్రాంతాలకు చెందిన జోన్ -1 టౌన్ప్లానింగ్ అధికా రులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పేద, మధ్య తరగతి వర్గాలపై ప్రతాపం చూపెడుతున్న అధికా రులు పెద్దోళ్ళకు మాత్రం ఎటువంటి అనుమతులు లేకపోయినా అండదండలందిస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ముఖ్యంగా బీచ్రోడ్డును ఆనుకుని కుప్పలు తెప్పలుగా వెలుస్తున్న వాణిజ్య సముదా యాలు, రిసార్టుల వ్యవహారంలో దండిగా దండుకుని చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**తిమ్మాపురంలో..**

ఇక్కడి తిమ్మాపురం బీచ్రోడ్డును ఆనుకుని పవన్ ఆక్వా ఎదురుగా ఎటువంటి అనుమతులు తీసుకోకుండా సిఆర్జెడ్ నిబంధనలను సైతం తుంగలోకి తొక్కుతూ స్విమ్మింగ్పూల్తో రిసార్టును నిర్మిస్తున్నారు. జివిఎంసి నుంచి ఎటువంటి అనుమతులు బీచ్రోడ్డు నిర్మాణాలకు లభించవన్న సంగతి తెలుసుకున్న నిర్మాణదారులు దొడ్డిదారిన అధికారులను ప్రసన్నం చేసుకుని తమ పని కానిచ్చేస్తున్నారు. గదులతో పాటు స్విమ్మింగ్పూల్ను నిర్మిస్తున్న వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. 200 అడుగుల వెడల్పుకు విస్తరణకు గాను బీచ్రోడ్డును అభివృద్ధి చేయనున్న నేపథ్యంలో రహదారిని ఆనుకుని ఎటువంటి కట్టడాలకు అనుమతి లేదు. అటువంటిది యధేచ్ఛగా పక్కా కట్టడాలను నిర్మిస్తున్నా జివిఎంసి జోన్ 1 టౌన్ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండడం వెనుక ముడుపుల వ్యవహారం దాగివుందన్న వాదనలు వినవస్తున్నాయి.

**రహదారుల అభివృద్ధిపై ద్వంద్వ వైఖరి**

భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రహదారుల విస్తరణ తప్పనిసరి. అయితే జోన్-1 టౌన్ప్లానింగ్ అధికారులు ఇదే నిబంధనను తమకనుకూలంగా మలుచుకుని ఆదాయ వనరుగా వినియోగించుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బోయపాలెం, నగరపాలెం తదితర ప్రాంతాలలో పేద మధ్య తరగతి వర్గాల గృహాలను యంత్రాల సాయంతో కూల్చేస్తున్న అధికారులు బీచ్రోడ్డును ఆనుకుని నూతనంగా నిర్మిస్తున్న భవనాల విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**కమిషనరుకు నేరుగా ఫిర్యాదు!**

ఈ వ్యవహారంపై జివిఎంసి కమీషనరు సాయికాంత్వర్మకు ఫిర్యాదు చేసేందుకు స్థానికులు సమాయత్తమవుతున్నట్టు తెలుస్తుంది. సోమవారం నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో సదరు అనుమతులు లేని కట్టడాలపై ఫిర్యాదు చేయనున్నారని వినికిడి

**ఎసిపి వివరణ**

తిమ్మాపురం బీచ్ రోడ్డును ఆనుకుని నిర్మిస్తున్న రిసార్టు విషయం తమకు తెలియదని, నూతనంగా కట్టడాలను ఎట్టి పరిస్థితులలోను అనుమతించబోమని జోన్ -1 టౌన్ప్లానింగ్ అసిస్టెంట్ కమీషనరు శ్రీనివాసరావు తెలిపారు. వెంటనే సిబ్బందిని పంపి అవసరమైన చర్యలు చేపడతామన్నారు.

# ఐఎన్టియూసి సభ్యులతో ఆడారి సమావేశం

విశాఖపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త



ఐఎన్టియూసి సభ్యులతో సమావేశం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్కుమార్ ఏర్పాటు చేశారు. ఆదివారం క్లస్టర్-1ఇన్చార్జి ఐఎణటియూసి ఇంచార్జి బోగవల్లి నాగభూషణం ఆధ్వ ర్యంలో హెచ్చ్పిసీఎల్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ జనరల్ బాడీ సభ్యులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని యువకులు అందరికీ ఉద్యోగులు ఇప్పించే విధంగా కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరు సమస్యను పరిష్కారం చేయడం జరుగుతుందని ఈసందర్భంగా ఆయన సభ్యులకు హామీ ఇచ్చారు. ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేయడం జరుగు తుందని ఆయన తెలిపారు. ఉద్యోగ కల్పన లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఉద్యోగ కల్పనతో పాటు వ్యక్తి గత భద్రత కల్పించడం జరుగుతుందన్నారు. యువతకు ఉద్యోగ కల్పన లక్ష్యంగా జాబ్మేళా నిర్వహిం చడం జరిగిందని త్వరలో గోపాలపట్నం ప్రాంతంలో కూడా జాబ్మేళా నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఐఎన్టీయూసి జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ , జనరల్ కార్యదర్శి నర్సింగ్ యాదవ్ కోశాధికారి తాతబాబు ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్ ఐఎన్టియుసి సభ్యులు వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపి పాదయాత్రకు అనూహ్య స్పందన

విశాఖపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గంలో పార్లమెంట్ సభ్యుడు, వైసీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ చేపట్టిన పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పలుకుతున్నారు. 3వ రోజు విశాఖ ఆరిలోవ దుర్గాబజార్ నుంచి కొనసాగిన ఈ యాత్ర విష్ణుపూరి కాలనీ, వేర్ని దుర్గానగర్ ప్రాంతాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విశాఖ స్థానిక జీవీఎంసీ 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణతో కలిసి ఆదివారం 3వ రోజు 9కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగింది. ఈసందర్బంగా ఎంపీ ఎంవివి సత్యనారాయణ తూర్పు నియోజకవర్గంలో మూడు రోజుల నుంచి చేస్తున్న పాదయాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం 7 గంటలకు మొదలుకొని సాయంత్రం వరకు నిర్వహించిన 3వ రోజు పాదయాత్రలో భాగంగా ప్రజలు దారి పొడుగునా నీరాజనాలు పలుకుతున్నారన్నారు. ఈక్రమంలో ఆయా ప్రాంతాలల్లో ఉన్న మసీదులను చర్చలను దేవాలయాలను కూడా సందర్శించి వారి సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. అయితే ఇప్పటికి గడపగడపకు స్థానిక సమస్యలను అడగగా కొద్దిపాటి చిన్న చిన్న సమస్యలు తమ దృష్టికి వచ్చాయని ముఖ్యంగా కొన్ని ప్రాంతాలలో విద్యుత్ దీపాలు వెలగడం లేదని అదేవిధంగా మంచినీటి కళాయిల సమయం మార్పులు చేయడం వంటి చిన్న చిన్న సమస్యలు తమ దృష్టికి రాగా వెనువెంటనే సంబంధిత అధికారులకు తెలిపమన్నారు. రానున్న కాలంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్రెడ్డి గెలిపించుకొని అటు ఆంధ్రరాష్ట్రంలోనూ ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్రెడ్డి మనం గెలిపించుకునే విధంగా తూర్పు నియోజకవర్గంలోని అభివృద్ధికి నిత్యం అహర్నిశలు పాటు పడతానని 2024 ఎన్నికలలో తమను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్చంద్ర తూర్పు ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, నగర సిసిఎల్ అధ్యక్షుడు బోని శివరామకృష్ణ, చొక్కర శేఖర్రావు బొండా శ్రీనివాసరావు నగర మహిళా అధ్యక్షురాలు కృపాజ్యోతి పలు కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాలనేతలు, పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

# తునిలో సిఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

విశాఖపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాలలోనే అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సి ఎం ఆర్ షాపింగ్ మాల్ను వీర్రాజు థియేటర్ ప్రక్కన జి ఎన్ టి రోడ్డు తునిలో డిసెంబర్ 17న ప్రముఖ సినీతారలు పాయల్ రాజ్పుత్, నేహాశెట్టి చే అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవం జరిగింది. ముఖ్య అతిథిలుగా శాసనమండలి ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు ప్రముఖ ల్యాండ్ లార్డ్ రాష్ట్ర టిడిపి వర్కింగ్ సెక్రటరీ యనమల కృష్ణుడు తదితరులు పాల్గొనానరు. మొదటి కొనుగోలు ప్రముఖ వ్యాపార వేత్త చక్కా సూర్యనారాయణ చేశారు. సిఎంఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి వస్త్ర సౌరభం తునిలో లభిస్తుందని ప్రజలు తమకు కావాలిసన అన్నిరకాల వేడుకలకు సిఎంఆర్ తగు విధంగా అన్ని మోడల్స్లో కుటుంబమంతటికి వచ్చే విధంగా వస్త్రాలు అన్ని వర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలకే అందించడం సిఎంఆర్ ప్రత్యేకత అన్నారు. తాను సొంతంగా మగ్గాలపై నేయించిన వస్త్రాలను మార్కెట్లో మరెవ్వరు ఇవ్వని ధరలకు సిఎంఆర్ అందిస్తుందన్నారు. సిఎంఆర్ మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ మాట్లాడుతూ తన 29వ షోరూమును తునిలో ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. సిఎంఆర్ అంటే ది వన్ స్టాప్ షాప్ అంటే ఫ్యామిలీ అందరికీ నచ్చే విధంగా అన్ని రకా స్టైల్స్ డిజైన్స్ లభిస్తాయన్నారు. తమ వద్ద అన్ని వర్గాలకు అందుబాటు ధరలలో లభించే విధంగా లక్షలలో డిజైన్లు వేలల్లో వెరైటీలు లభిస్తాయన్నారు. సినీతారలు పాయిల్ రాజ్పుత్ నేహాశెట్టి సందడిచేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జ్యోతిప్రజ్వలన చేసి అన్ని సెక్షన్లు తిరుగుతూషోరూములో ఉన్న అన్నిరకాల డిజైన్లు పరిశీలించార. సిఎంఆర్ గత 40సంవత్సరాలుగా వస్త్ర వ్యాపార రంగంలో క్వాలిటీకి డిజైన్స్కి డిజైన్స్కు ప్రత్యేకత నిస్తూ తెలుగు రాష్ట్రాలలో అగ్రగామిగా నిలిచిందని కొనియాడారు. అభిమానులతో సెల్ఫీలు తీసుకుని డాన్సులు వేస్తూ తుని ప్రజలను ఉర్రూతలూగించారు. సిఎంఆర్ అంటే కుటుంబమంతటికీ మెచ్చే కంప్లీట్ ఫ్యామిలి షాపింగ్ మాల్ అని కొనియాడారు.

# తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్





విశాఖపట్నం,డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి

తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక స్వర్గీయ ఎన్టీ ఆర్ అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆదివారం పెందుర్తి, గాజువాక నియోజకవర్గాల్లో లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతంగా సాగింది. పెందుర్తి నియోజకవర్గం పరవాడ మార్కెట్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ పాదాల చెంత తెలుగువారి ఆత్మగౌరవం బందీగా మారిన సమయంలో ప్రపంచానికి తెలుగువారమని కాలర్ ఎగురేసుకొని తిరిగేలా చేసిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్ని కొనియాడారు. పేదవాడికి కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ కల్పించాలన్న లక్ష్యంతో రెండు రూపాయలకు కిలోబియ్యం, జనతా వస్త్రాల పంపిణీ , పక్కాగృహాల నిర్మాణం వంటి కార్యక్రమాలకు ప్రారంభించి, విజయవంతంగా అమలు చేశారన్నారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు. అనంతరం పెందుర్తి నియోజకవర్గం పరవాడలో జరిగిన యువగళం పాదయాత్ర సందర్భంగా డ్వాక్రా మహిళలు లోకేష్ను కలిసి వినతి పత్రం అందజేశారు. మా గ్రామంలో డ్వాక్రా మహిళలకు ఆసరా డబ్బులు గ్రూపులకు జమకాలేదని, ఈ ప్రభుత్వంలో మహిళలకు చేసిందేమీ లేదని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయంపై యువనేత లోకేష్ స్పందిస్తూ ,జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడానికి మహిళలకు అనేక హామీలు ఇచ్చి మోసగించారని దుయ్యబట్టారు. మహిళలు దాచుకున్న 2500 కోట్ల అభయహస్తం డబ్బును గజదొంగ జగన్ దోచుకున్నారని ఆయన ఆరోపించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే ఉద్దేశ్యంతో డ్వాక్రా సంఘాలను చంద్రబాబు బలోపేతం చేశారన్నారు. టీడీపీ అధికారంలో రాగానే డ్వాక్రా సంఘాలకు గత వైభవం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అభయహస్తం పథకాన్ని పునరుద్ధరిస్తామన్నారు. ఆ తర్వాత పరవాడ ఐఓసీ పెంట్రోల్ బంకు వద్ద కాపు సామాజిక వర్గాల ప్రతినిధులు కలిసి వినతి పత్రం అందజేశారు. టీడీపీపాలనలో పరవాడ కాలనీలో కాపు సామాజిక వర్గం భవనానికి 50 లక్షల రూపాయలు మంజూరు కాగా, ఇప్పటివరకు భవన నిర్మాణానికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని కాపు ప్రతినిధులు లోకేష్తో చెప్పారు. సీఎం జగన్ కాపుల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యంచేశారని, మూడువేల కోట్ల బడ్జెట్ ఇస్తామని మోసం చేశారని లోకేష్ అన్నారు. టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరవాడతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా అసంపూర్తిగా నిలిచిపోయిన కాపు సంక్షేమ భవనాలను పూర్తిచేశామని హామీ ఇచ్చారు. కాపు రిజర్వేషన్ల విషయంలో గతంలో అసెంబ్లీలో చేసిన తీర్మానానికి కట్టుబడి ఉన్నామన్నారు. గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామని చెప్పారు. ఈ ప్రభుత్వంలో యువత భవిష్యత్తు ఆగమ్యగోచరంగా మారిందని నారా లోకేష్ ఆవేదన వ్యక్తంచేశారు. పెందుర్తి నియోజకవర్గానికి చెందిన గొర్లవానిపాలెం, బోనంగి, లెమర్తి, తాడి, తానం గ్రామాల నిరుద్యోగ యువత లోకేష్ను కలిసి వినతి పత్రం అందించారు. ఫార్మాసిటీలో మా ప్రాంతానికి చెందిన నిర్వాసితులకు ఎలాంటి ఉద్యోగాలు కల్పించడం లేదని నిరుద్యోగులు ఇవ్వడం లేదని వాపోయారు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. చంద్రబాబు నేతృత్వంలో రాబోయే ప్రభుత్వం కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. ఫార్మాసిటీ కారణంగా భూగర్భజలాలు కలుషితం కాకుండా ట్రీట్మెంట్ ప్లాంట్ ఏరాప్టు చేస్తామన్నారు. పరిసర గ్రామాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు. పంచ గ్రామాల ప్రజలు పడుతున్న బాధలు తెలుసునని నారా లోకేష్ అన్నారు. ఈ సమస్యపై పూర్తిగా అవగాహన ఉందన్నారు. పరవాడ సంతబయలు వద్ద పంచగ్రామాల ప్రజలతో ఆయన ముఖాముఖి అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 వేల ఎకరాలు, 18వేల ఇళ్లకు సంబంధించి సమస్యని అన్నారు. సుమారు లక్షమంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వారి పిల్లలు వివాహాలు, చదువులు , వైద్యం , ఇతర అవసరాలకు కోసం ఆస్థులు అమ్ముకునే హక్కు లేకుండా పోయిందన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం భూములు రెగ్యులరైజ్ చేయడం కోసం చంద్రబాబు 578 జీఓను తీసుకువచ్చారన్నారు. జగన్ పాదయాత్రలో అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లో ఈ సమస్య పరిష్కరిస్తానన్నారు. బిల్డప్ బాబాయ్ ఆదీప్ రాజ్ ఎమ్మెల్యే అయిన వెంటనే సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. నాలుగున్నరేళ్లుగా కమిటీ పేరుతో కాలక్షేపం చేశారని, ఒక్క అడుగు ముందుకు వేయలేదన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్య పరిష్కారం చేస్తామన్నారు. పంచగ్రామాల ప్రజలు అంతా ఒకే మాటకు కట్టుబడి ఉంటే సమస్య పరిష్కారమవుతుందన్నారు. పాదయాత్రలో మాజీమంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనువాసరావు, మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తి, ఎమ్మెల్యే గణబాబు, జనసేన రూరల్ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద, భీమిలి నియోజకవర్గ ఇన్ఛార్జి కోరాడ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.





# రాజకీయ వ్యభిచారి... కార్పొరేటర్ లేళ్ల

7వ పేజీ తరువాయి..

కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి లేళ్ళ కపట నాటకానికి తెరవెసారు. అధికార పార్టీకి లేళ్ల కోటేశ్వర రావుకు ఎటువంటి సంబంధం లేదని వైకాపా అధిస్థానం ప్రకటించింది. దీంతో ఏమి చేయ్యాలో పాలుపోని రాజకీయ వ్యభిచారి లేళ్ళ మళ్ళీ తెదేపాతో దోస్తికి తెరలేపాడు. తెదేపాలో తన ఉనికిని కాపాడుకోవడం కోసం, పూర్వ వైభవంకోసం కమ్మ రాజకీయాన్ని ప్రయోగిస్తున్నాడు. తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడును, నారా లోకేష్ను ప్రసన్నం కోసం తహ..తహ..లాడుతూ...విశాఖకు చేరుకున్న నారా లోకేష్ యువగళం పాదయాత్రలో చోటుకోసం పావులు కదుపుతున్నాడు. దీనిని పసిగట్టిన తేదేపా శ్రేణులు లేళ్ల తీరును ఎండగడుతున్నారు. ఇలాంటి ఛీడ పురుగులను పార్టీలో కొనసాగిస్తే పార్టీ ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కష్ట కాలంలో ఉన్న తేదేపాను వదిలి.. డబ్బే ప్రధానంగా నీఛమైన రాజకీయాలను చేస్తూ రాజకీయ వ్యభిచారులుగా కొనసాగాలనుకుంటున్న ఈ లాంటి పార్టీ ద్రోహులను తరిమి తరిమి కొట్టాలని, తేదేపా అదిస్థానం దీనిపై దృష్టిపెట్టాలని, శాశ్వతంగా తేదేపాకు కార్పోరేటర్ లేళ్ల కోటేశ్వరరావును దూరం పెట్టాలని పార్టీ శ్రేణులు కోరుతున్నారు.

# మాతృశ్రీ కుసుమ కుమారిదేవి జయంతి

జగదాంబ,డిసెంబర్ 17,ప్రభాతవార్త



మహానగర విశాఖ శ్రీకుసుమహరనాథ ఆశ్రమంలో ఆశ్రమ కమిటీ వారి మాతృశ్రీ కుసుకుమారిదేవి 153వ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీకుసుమ హర నాథ దివ్య మంగళ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రతే ్యక పూజలు, కుంకుమార్చనలు, ఉయ్యాల ఉత్సవం నిర్వహించారు. షోడషాక్షరి నామాన్ని వివిధ రాగాలతో భక్తులందరూ సామూ హికంగా మధురంగా గానంచేసారు. విచ్చేసిన భక్తులందరికి తీర్థప్రసాదాలు అన్నప్రసాదం వితరణ చేసారు. ఆ శ్రమ అధ్యక్షులు బివి బాబాజీ కార్యదర్శి ఆర్వీ ఎస్ రమేష్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, కోశాధికారి ఎస్.అన్నాజీరావు, సంయుక్త కార్యదర్శి కె.మంగరాజు స్థానికులు, పరిసర ప్రాంతవాసులు, భక్తులు పాల్గొన్నారు.

# 'లోకేష్' పాదయాత్రకు మండల 'టిడిపి'..!

## - 'ఎంవివి' నేతృత్వంలో ఏకతాటిపైకి తెలుగు తమ్ముళ్లు



కొయ్యూరు, డిసెంబర్17, ప్రభాతవార్త

యువగళం' పేరుతో టిడిపి యువనేత నారా లోకేష్ నిర్వహస్తున్న పాదయాత్రలో భాగంగా ఈనెల20న భోగాపురంలో నిర్వహించనున్న బహిరంగసభలో టిడిపిఅధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్కళ్యాణ్ ఒకేవేదిక పంచుకోనుండటంతో ఆ సభలో పాల్గొనడానికి మండలటిడిపి నేతలు సమాయత్తమవుతున్నారు. ఈమేరకు మండలంలోని తెలుగుతమ్ముళ్లంతా ఒకేతాటిపైకి వచ్చి మండలంనుండి చేపట్టాల్సిన జనసమీకరణ గూర్చి చర్చించారు. జిసిసి మాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ నేతృ త్వంలో మండలానికి చెందిన తెలుగుతమ్ముళ్లు, దుచ్చరి చిట్టిబాబు, అనిశెట్టి చిరంజీవి, లోతాభీమరాజు, గాడిశ్రీరామ్మూర్తి, ఉండానాగేశ్వర్రావు, బి.శివరామరాజు, మేడిబోయిన చక్రరావు, కాకూరు చంద్రరావు, పాంగిరాజుబాబు, సర్పంచులు మాకాడబాలరాజు, పీటాసింహాచలం, జలుమూరి వెంకటలక్ష్మి తదితరులు ప్రత్యేకంగా సమావేశమై, మండలంనుండి యువగళానికి పెద్దఎత్తున బయలుదేరి తద్వారా విజయవంతం చేయాలని నిశ్చయించారు.

**ఎంవివి ప్రసాద్కే టికెట్ కేటాయించాలి**

కాగా యువగళం పాదయాత్రలో మండలంనుండి అధికసంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొనడం ద్వారా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు నియోజకవర్గం నుండి జిసిసిమాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్కే టికెట్ కేటాయించాలన్న డిమాండ్ను నేతలు చేయకనే చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ యువగళంలో అధికసంఖ్యలో ప్రసాద్ మద్దతుదారులైన టిడిపిశ్రేణులు పాల్గొంటే, పరోక్షకంగా ఎంవివిప్రసాద్కు అనుకూలంగా బలప్రదర్శన చేసినట్టవుతుందని మండలటిడిపినేతలు భావిస్తున్నట్టు తెలుస్తోంది.

# 'ఈశ్వరి'కే పాడేరు..టిడిపి నేతల హర్షం!



కొయ్యూరు, డిసెంబర్17, ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు అసెంబ్లీనియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరే ఉంటారంటూ టిడిపి అగ్రనేత, మాజీమంత్రివర్యులు నక్కా ఆనంద్బాబు ఆదివారం పాడేరులో జరిగిన ఒక టిడిపి కార్యక్రమంలో ప్రకటించడంపై ఈశ్వరి మద్ధతుదారులైన మండల టిడిపి నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈమేరకు ఆదివారం స్థానిక విలేకరులతో మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు విలేకరులతో మాట్లాడుతూ ముందుగా ఊహించుకున్నట్టే మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిని పాడేరు టిడిపి అభ్యర్థిగా ప్రకటించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో పాడేరు బరిలో వైసిపి అభ్యర్థి ఎంతటివారైనా ఎదుర్కొనే శక్తి ఒక్క గిడ్డి ఈశ్వరికే ఉందన్నారు. అయితే పార్టీ ఎవరికి టికెట్ కేటాయించినా తాము పార్టీ నిబంధనకు కట్టుబడి పనిచేస్తామని, అయితే గిడ్డి ఈశ్వరి అభ్యర్థిగా ఉంటే మాత్రం పాడేరులో టిడిపి గెలుపు సునాయాసమవులతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పార్టీలకతీతంగా అందరూ అభిమానించే నేత ఈశ్వరి మాత్రమేనని తోటదొరబాబు అభివర్ణించారు.

# 12వ వార్డులో బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ

ఆరిలోవ, డిసెంబర్ 17, ప్రభాతవార్త:



మాజీ సిఎం చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం 12వ వార్డు పరిధిలోని ఆరిలోవ దుర్గానగర్, నెహ్రూనగర్లో ఆదివారం నిర్వహించారు. వార్డులో ఇంటింటికి వెళ్ళి సూపర్ - 6, మేనిఫెస్టో కరపత్రాలు, హామీ పత్రాలను పంచిపెట్టి క్లుప్తంగా వాటి గురించి వివరించారు. రానున్న ఎన్నికలలో చంద్రబాబు నాయుడున్ని అత్యంత మెజారిటీతో గెలిపించే బాధ్యత మనందరిపై ఉందని, రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో వార్డు ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు, పార్లమెంట్ కమిటీ కార్యదర్శి, యూనిట్ ఇంచార్జ ఏడువాక సన్యాసిరావు, బూత్ ఇంచార్జి రాగుల తిమోతి, ఒమ్మి పోలారావు, ఫణేంద్ర నాయుడు, గొట్టివాక జయరాం, తదితరులు పాల్గొన్నారు.

# కనకమహాలక్ష్మికి చక్రనవర్నార్చన, లక్ష్మిహోమం



విశాఖపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

మార్గశిరమాసోత్సవములు సందర్భంగా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో శ్రీ చక్రనవ ర్నార్చన, లక్ష్మిహోమం వేదపారయణ సప్తశతీ పారాయణ, మహావిద్యాపారాయణ నిర్వహించట జరుగింది. ఆదివారం అమ్మవారికి పంచామృతాభిషేకం సేవలో 14మంది ఉభయదాతలు పాల్గొన్నారు. ఈపూజ ఆసక్తి గల భక్తులు మార్గశిర గురువారం లో రూ. 7500/-, గురువారం మినహా మిగతా రోజులలో రూ. 2500/- చెల్లించి పూజలో పాల్గొనవచ్చును ఈ పూజలో ఆలయ కార్యనిర్వహ ణాధికారిణి కె శిరీష, ధర్మకర్తల మండలి బి.సత్యరూపవాణి ఎం.ధనలత, బి. వెంకటరత్నం, వి. మారుతిప్రసాద్ ఎన్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, ఎస్ సురేష్, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికా కె తిరుమలేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు. భక్తులకు ఉచిత అన్నదాన సౌకర్యం శ్రీ అమ్మవారిని దర్శించుకొను భక్తులు రద్దీ దుష్ట్యా ఈనెల 13నుంచి 11జనవరి వరకు భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమం కొత్తరోడ్డు వద్ద గల శ్రీ జగన్నాథస్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయుటకు నిర్ణయించడమైనది. అందులో భాగంగా భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం శ్రీ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వివిధ రకములైన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# కృష్ణ కళాశాలలో వార్షిక ఫెస్ట్ 2023

విశాఖపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త



పాఠ్యాంశాలు క్రీడలు ఎన్ఎస్ఎస్ ఎన్సీసీ, ఇంటర్న్షిప్, తదితర విభాగాల్లో ప్రతిభ కనబరిచిన ప్రిన్సిపల్ విద్యార్థులను, అధ్యాపకులను సన్మానించడానికి ఆంధ్రప్రదేశ్ కళాశాల విద్యా కమిషనరేట్ ప్రజ్ఞ పేరుతో వార్షిక ఫెస్ట్ 2023 ను నిర్వహించింది. అనంతపురంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మద్దిలపాలెం లోని డాక్టర్ విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఎ) అధ్యాపకులు విద్యార్థులు పలు విభాగాల్లో ప్రతిభ కనబరిచి కళాశాలకు అవార్డులు సాధించారు. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో డాక్టర్ విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అత్యుత్తమ పేటెంట్ విభాగంలో ఆవార్డు పొందింది. డాక్టర్ వి ఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాలశాల ప్రిని స్పాల్ డాక్టర్ ఐ.విజయబాబు ఇంటర్న్షిప్కోఆర్డినేటర్ డాక్టర ఎన్ శంకరరావు కళాశాల స్థాయిలో ఉత్తమ ఇంటర్న్షిప్ విభాగంలో అవార్డులు అందుకున్నారు.

# 250 మందికి కంటి పరీక్షలు



జగదాంబ, డిసెంబర్ 17, ప్రభాతవార్త

రౌండ్టేబుల్ సంస్థ లేడీస్క్లబ్ సహకారంతో వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిచే ఉచిత కంటి వైద్య శిబిరం వన్టౌన్ వివేకానంద సంస్థలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 250 మంది కంటి పరీక్షలు చేసుకున్నారు. 28 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని డాక్టర్లు నిర్ధారిం చారు. వారికి ఆపరేషన్నిమిత్తం కంటి ఆసుపత్రికి శంకర్ ఫౌండేషన్లో ఉచితంగా ఆపరేషన్ చేస్తారని తెలిపారు. వారికి అవసరమైన వారికి కళ్ళద్దాలు రాసి ఇచ్చారు. ఉచిత మందులు కూడా అందచేసారు. కార్యక్రమంలో రైండ్టేబుల్సంస్థ సభ్యులు మక్సూద్ అహ్మద్ రౌండ్టేబుల్ ఇండియా , లేడీస్ సర్కిల్ సిటిజోస్ అభిజ్ఞ,శంకర్ఫౌండేషన్ డాక్టర్లు జాక్సన్, తేజప్రతినిధులు పైడ్రాజు, అశ్విన్కుమార్,స్వీటీ జోషి, మౌనిక ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.

# జగన్ మామయ్య ..అంగన్వాడీల జీతాలు పెంచండి

విశాఖసిటీ, డిసెంబర్ 17, ప్రభాతవార్త



అంగన్వాడీల సమ్మె ఆరో రోజుకు చేరుకుంది. చిన్నారులు ఆదివారం సమ్మె టెంట్ దగ్గరకి వచ్చి జగన్ మామయ్యకు విన్నపం చేశారు. ఆయమ్మ, టీచరు వేతనాలు పెంచాలని, సెంటరు తెరిపించమని కోరారు. అంగన్వాడీ యూనియన్‌ను జిల్లాలో ప్రారంభించిన కామ్రేడ్ డి.శారద 19వ వర్ధంతి సందర్భంగా ధర్నా శిబిరం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శారద ఈ జిల్లాలో శ్రామిక మహిళా సమస్యలపై నిరంతరం పోరాడరని జిల్లాలో అనేక శ్రామిక మహిళా ఉద్యమాలు నిర్వహించారని ఆమె స్ఫూర్తితో అంగన్వాడీ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాడుతామన్నారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షురాలు పి.మణి అధ్యక్షులు వై.తులసి లు మాట్లాడుతూ కనీస వేతనాలు, గ్రాట్యుటీ అమలు వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. సమ్మెకు అన్ని తరగతుల ప్రజల నుండి పూర్తి మద్దతు వస్తుందన్నారు. జగన్ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా అంగన్వాడీ కేంద్రాలు యొక్కతాళాలు బద్దలు కొట్టడం అన్యాయమన్నారు. తమ డిమాండ్స్ పరిష్కరించే వరకు పోరాడు తామన్నారు. సమ్మెశిబిరానికి తెలుగుదేశం జిల్లా నాయకులు గండి బాజ్జి ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి కొండయ్య ,ఏఐటియుసి స్టీల్ ప్లాంట్ నాయకులు రామకృష్ణ, సీఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్, చంద్రమౌ, సుబ్బారావు, వెంకట రావు, పోలేశ్వరరావు, వచ్చి మద్దతు పలికారు. కార్యక్రమానికి అంగన్వాడీ యూనియన్ నాయకులు వై.తులసి, ఆర్.శోభారాణి, శ్యామల, రామలక్ష్మి, పాపవేణి, వెంకటలక్ష్మి,నాయకత్వం వహించారు.

# శోభన్‌బాబు కాంస్య విగ్రహ ఆవిష్కరణ

విశాఖపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త



విశాఖ నగరం నడిబొడ్డున డాబాగార్డెన్స్ కూడలి లో ప్రముఖ సినీ నటుడు శోభన్‌బాబు క్యాంస విగ్రహాన్ని ఆవిష్కరించారు తెలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన పలువురు శోభన్‌బాబు అభిమానుల నడుమ ఈకా ర్యక్రమాన్ని ఆదివారం అట్టహసంగా నిర్వహించారు. విగ్రహ నిర్మాణ కమిటీ విశాఖ శోభన్‌బాబు ఫ్యాన్స్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విగ్రహ స్థల దాత ఎ సతీష్‌కుమార్, విగ్రహ దాత జె.రామాంజనేయులతో పాటు పలువురు వక్తలు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న నటుడుగా శోభన్‌బాబు ఎంతో గుర్తింపు పొందారన్నారు. ఆరు అడుగుల అందగాడుగా కుంటుంభ చిత్రాల కధానాయకుడిగా ఎన్నో సినిమాల్లో ఆయన తెలుగు ప్రేక్షకులను మెప్పించగలిగారన్నారు. నాటి తరంతోపాటు నేటి తరం హీరోలకు శోభన్‌బాబు ఆదర్శనీయంగా నిలిచారన్నారు. భౌతికంగా ఆయన లేక పొయినప్పటికి తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పుడు ఆయన చిరస్మరణీయుడిగా మిగిలిపోయారన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న అభిమాన సంఘాలు ఆయన పేరిట ఎన్నొ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈసందర్భంగా దాతలను విగ్రహ నిర్మాణ కమిటీ ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో విగ్రహ నిర్మాణ, నిర్వహణ కమిటీ ప్రతినిధులు కోడూరు కనకరాజు, గువ్వల రమణ, త్రినాధ్, శోభన్‌బాబు ఈశ్వరరావు ముద్వలపోలారావు, దసపల్లా ప్రసాద్‌తో పాటు పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాలకు చెందిన శోభన్‌బాబు అభిమానులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన స్వర్ణోత్సవ సంబరాలు

రాజవొమ్మంగి, డిసెంబరు 17, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రంలో గల అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులు స్వర్ణోత్సవ సంబరాలు అంబరాన్ని తాకాయి,.1966 సం. నుండి నేటివరకూ ఈపాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు అందరూ కలుసుకుని ఆప్యాయతగా పలుకరించుకోవడానికి స్వర్ణోత్సవ సంబరాలు వేదిక అయ్యాయి, 55 బ్యాచ్‌లకు చెందిన 3వేల మందికి పైగా కలుసుకుని అప్పటి జ్ఞాపకాలను పంచుకున్నారు. శనివారం మొదటిరోజు కార్యక్రమంలో హెచ్‌ఎం.గోపాలకృష్ణ జాతీయ జెండాను ఎగురవేసారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 8 అడుగులు కాంస్యం అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని , పైలాన్‌ను ఆవిష్కరించారు. ఆదివారం బ్యాచ్‌లు వారీగా కలిసి మెమొటోలను ఇచ్చుకున్నారు. విద్యాబోధన చేసిన గురువులకు సన్మానించారు. కోలాటం, భరతనాట్యం, ఏకపాత్రాభినయ ద్రపర్శనలు, నాటికలు, పాటలు,నృత్యాలు,వివిధ సాంస్కృతిక ప్రధర్శనలతో కన్నుల విందుగా స్వర్ణోత్స వాలు జరిగాయి. రెండు రోజులు పాటు రాజవొమ్మంగి పాఠశాల ఆవరణ ప్రాంతమంతా పండుగ వాతావరణంలా ఉంది. కార్యక్రమంలో స్వర్ణోత్సవ కమిటీ సభ్యులు దంతులూరి శివరామచంద్రరాజు, చీడిపల్లి అప్పారావు,వాడ్రేవు సుందరరావు, కృష్ణవర్మ, విఘ్నేశ్వరుడు, లక్ష్మణ్, పి.ప్రసాద్, ఇమ్మానియేలు, టి.వీర్రాజు, నాగేంద్రకుమార్, బుంగా రాజ్, లూథర్‌బాబు, శ్రీనివాస్ జీవన్, బద్రిబాస్కర్, బషీరా, సావిత్రి, లక్ష్మి, నీలవేణి ప్రసాద్‌లు పాల్గొని రెండు రోజులు ఏర్పాట్లు చేసారు. విద్యాకమిటీ చైర్మన్ చింతలపూడి వీరబాబు, జమ్మలమడక నాగమణి (ఏపి రాష్ట్ర సివిల్ సప్లయిస్, కార్పొరేషన్ డైరక్టర్, ఉభయ గోదావరి జిల్లాల మహిళా విభాగాల జోనల్ ఇన్‌చార్జి కూడా పాల్గొన్నారు.

# అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్త జనం




పాడేరు,డిసెంబర్17,ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకోవడానికి వివిద ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో అమ్మవారి ఆలయం భక్తులతో కిటకిటలాడింవి.అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలోభక్తులు బారుల తీరారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడుపర్యవేక్షణలో కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు ఏర్పాట్లు చేసారు.అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఉచితంగా ప్రసాదాన్ని ప్రసాదకమిటీ సభ్యులు ఉప్పలవెంకటరత్నం,కొట్టగుల్లి రామారావు,శివరాత్రి శ్రీనివాస్‌కుమార్, ముకుందరావు, కారందేముడు, సిద్దినాతి కొండలరావు,తదితరులు పంపిణీ చేసారు.

# అమ్మవారి భక్తులకు అన్నప్రసాదం

పాడేరు,డిసెంబర్17,ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకోవడానికివచ్చిన భక్తులకు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ మరియు శ్రీ మోద కిరణ్ మణికంఠ అన్నదాన ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేసారు.అమ్మవారి దర్శించుకున్న ప్రతీ భక్తులకు ఉచితంగా అన్న ప్రసాదాన్ని అందజేస్తూ సేవా కార్యక్రమాన్ని ప్రతీ వారం నిర్వమిస్తూ వస్తున్నారు.ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన వస్తూ ఉంది.ఆదివారం అన్నదాన కార్యక్రమంలో అన్నదాన ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి శ్రీనివాస్‌కుమార్,సభ్యులు కొట్టగుల్లి రామారావు,ఉప్పల వెంకటరత్నం,ముకుందరావు,సిద్దినాతి కొండలరావు,కారం దేముడు, తదితరులు పాల్గొన్నారు.



# 35వ ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభ




విశాఖసిటీ, డిసెంబర్ 17, ప్రభాతవార్త

మహాసభ ఆదివారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర వ్యహించారు. మహాసభ జిల్లాలోపాలు కాలేజీ హాస్టల్ నుండి విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపైన మహాసభ చర్చించి నూతన కమిటీని ఎన్నకుంది. ప్రారంభ సూచికంగా స్వాతంత్రం , ప్రజాస్వామ్యం ,సోషలిజం లక్షలతో ఉన్న జండా ఆవిష కహరణ జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడూత భవిష్యత్ అంతా పోరాటాల కాలమని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో తీసుకుంటున్న విధానాలు విద్యార్థులకు అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. కేంద్ర ప్రభుత ం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యావిధానం విద్యను కార్పొరేటీకరణ , వ్యాపారికరణ దిశగా ఉందని ఈ విద్యావిధానాలన్ని ఎస్ఎఫ్ఐ వ్యతిరేకిస్తూ మార్పులు కోరుతుందని తెలియజేసారు. ఈ విద్యావిధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వాగతించడం అన్యాయం అన్నారు. ప్రభుత్వాలు కార్పొరేట్ విద్యాసంస్థల మీద ఫీజ్‌ల నియంత్రణ లేకపోవడంతో ఇష్టారాజ్యాంగ విద్యార్థులను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. నేటికి స్కూల్ కళాశాల టీచర్‌లెక్చరల్ పోస్టులు భర్తీ చేయకపోవడం అన్యాయమన్నారు. ఈ సమస్యలపై జిల్లాలో ఉన్న ఉన్న విద్యార్థులను ఎస్ఎఫ్ఐ కదిలించాలని ఈ మహాసభ లో 23 మందితో నూతన కమిటీ ఎన్నుకుంది, అధ్యక్ష కార్యదర్శులుగా రాము, ఎల్.జె.నాయుడు ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకుంది.

# ప్రధాని మోడీ సంకల్పం వికసిత్ భారత్ : జీవీఎల్

విశాఖపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త



ఫిషింగ్ హార్బర్ దరి ఆదివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు ప్రసంగిస్తూ ప్రధాని మోడీ పేద ప్రజల అభ్యున్నతికి 168కి పైగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిరని అర్హులైన లబ్ధిదారులకు ఫలాలు అందేలాగా అంధికారులందరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా స్వనిధి, ఉజ్వల ముద్ర లబ్దిదారుల తోటి వారి అనుభవాన్ని పంచుకున్నారు. హామీలేని రుణాలు పొందటం వలన వ్యాపారం అభివృద్ధి చెంది కుటుంబాలలో ఆనందోత్సాహాలు వెల్లి విరిసాయని అన్నారు. ఈకార్యక్రమంలో జోనల్ కమిషనర్ కందాల శివప్రసాద్ నగర బిజెపి అధ్యక్షుడు ఏం రవీంద్రరెడ్డి బిజెపి నేతలు రూపాకుల రవికుమార్ సూరాడ రాజు, వాసుపల్లిరామారావు, జీవీఎంసీ అధికారులు పుణ్యవతి వినయరామ ప్రసాద్ అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వికసిత భారత్ కార్డులను లబ్దిదారులకు జివిఎల్ నరసింహారావు పంపిణీ చేశారు.

# జీర్ణించుకోలేక విషప్రచారం : ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



రాజవొమ్మంగి, డిసెంబరు 17, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి నిరుపేదలు,ఎస్సీ, ఎస్టీ, బిసిలు విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలనే లక్ష్యంతో ఆంగ్ల విద్యతో బాటు ట్యాబ్‌లు ఇచ్చి బైజూస్ కంటెంట్‌తో జరుగుతున్న విధానాలను చూసి జీర్ణించుకోలేని టిడిపి ప్రభుత్వం తమ అనుకూల పత్రికల ద్వారా విషప్రచారం చేయిస్తోందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్‌బాస్కర్, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆరోపించారు. 16 తేదీన రాజవొమ్మంగి మండలంలో వైకాపా వాహన యాత్ర కార్యక్రమం జరిగింది. చికిలింతలో పాత్రికేయులు సమావేశంలో అనంత సత్య ఉదయ్‌బాస్కర్ మాట్లాడుతూ పెత్తందారులు పిల్లలు ట్యాబ్‌లు వాడితే విజ్ఞానం అంటున్నవారు పేదవారు వాడితే పోర్న వీడియోల కోసమనడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బడుగు బలహీన వర్గాల మీద మీకు కడుపు మంట ఎంత ఉందో వక్రరాతలులో కుల అహంకారం తెలుస్తుందని ఎమ్మెల్యే ధనలక్ష్మి వెల్లడించారు. 5.50 లక్షలు మంది విద్యార్థినీ, విద్యార్థులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల వారికి ఇచ్చారని, విజ్ఞానానికి కాకుండా దేనికి వినియోగిస్తున్నారో తెలుపాలన్నారు. పెత్తందారులకు అన్ని వర్గాల వారు అందరూ కలిసి బుద్ధి చెప్పేరోజులు దగ్గరలో ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైకాపా అన్ని స్థానాల్లో గెలుపొంది అధికారం చేపట్టడం ఖాయమని ఎమ్మెల్యే వెల్లడించారు. అనిఈకార్యక్రమంలో అనంత సత్య ఉదయ్‌బాస్కర్, నాగులపల్లి ధనలక్ష్మి, మండల వైసిపి కన్వీనరు శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, దాట్ల వెంకటేష్‌రాజు, వైస్ యంపిపిలు జుర్రా రాజేశ్వరి, చప్పా సత్య చంద్రరాణి, మండల కోఆప్సన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, తొంటా ఆదిరాజు, కూంట్రు కాంతం, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, కించు వెంకటలక్ష్మి, సవిరాల చంద్రుడు, దాసరి నాగేశ్వరరావు, బూసరి సత్యనారాయణ, మిరియాల గణిలక్ష్మి, చీడి శివ, ఆగూరి సుబ్బలక్ష్మి, యంపిటిసిలు కానెం అచ్చియ్యమ్మ, కనిగిరి గంగదుర్గ, కోసూరి చిన్నాలమ్మ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రలో లోకేష్‌ను కలిసిన ఏజెన్సీ టిడిపి మహిళా ప్రతినిధులు



పాడేరు,డిసెంబర్17,ప్రభాతవార్త:

యువగళం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్రలో భాగంగా అనకాపల్లి వచ్చిన టిడిపి జాతీయ కార్యదర్శి నారాలోకేష్‌ను టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి,మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ మర్యాధపూర్వకంగా కలిసి గిరిజన సంప్రదాయ అడ్డాకులతో తయారు చేసిన టోపిని,బాణంతో అంద్దదజేసి పూలబొకె తోఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,లగిశపల్లి సర్పంచ్‌లకే పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కొప్పల వెలమ కులాన్ని బిసి-ఏ చేర్చాలి

విశాఖసిటీ డిసెంబర్ 17, ప్రభాతవార్త

కొప్పలవెలమ కులాన్ని బిసి-డి నుంచి బిసి-ఏ లో మార్చాలని ఈర్లే శ్రీరామమూర్తి కోరారు. గతంలో తమ కుల పెద్దలు అనేక మార్లు కమిషన్లకు వినతి పత్రాలు అందించామని తెలిపారు. ఇటీవల చోడవరం వెలమల ఆత్మీయ సమావేశంలో చేసిన తీర్మానం ప్రకారం ఈ నెల 16న కేంద్ర సంబంధిత మంత్రి నారాయణ స్వామి దృష్టికి మెమోరాండం ద్వారా తెలియజేశారు.

# ప్రభుత్వ కుట్రను తిప్పి కొట్టండి

## - గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు

రాజవొమ్మంగి, డిసెంబరు 17, ప్రభాతవార్త



అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెను విచ్ఛిన్నం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేయాలని చూస్తున్నదని ప్రజలందరూ భాగస్వాములు అయ్యి దానిని తిప్పి కొట్టి సహకరించాలని గిరిజన సంఘం రాష్ట్ర అద్యక్షులు, లోతా రామారావు అన్నారు. ఆదివారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలొదొడ్డి పంచాయతీ లోదొడ్డి, పూదేడు, పాకవెల్తి,కేశవరం గ్రామాల్లో సమావేశాలను ప్రజలు, లబ్ధిదారులుతో ఏర్పాటు చేసి అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు వారి సమస్యలను పరిష్కరించడంపై రాష్ట్రముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదని గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు, లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు కోరారు. ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. రిటైర్మెంట్ సౌకర్యాలను కల్పించాలని, గ్రాడ్యూయిటీని అమలు చేయాలని పలు సమస్యలను పరిష్కరించ పోవడంపై సమ్మె బాట పట్టారన్నారు. సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తోందన్నారు. సచివాలయ ఉద్యోగులతో అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను బద్ధలుకొట్టి తెరిపిస్తున్నారని,సంబందిత గ్రామస్థులు అందరూ ఈకార్యక్రమాలను అడ్డుకుని అండగా నిలబడాలని అన్నారు. కార్యక్రమంలో లోతా రామారావు, వార్డుమెంబర్ జర్తా రాజుబాబు, వి.సత్యనారాయణ, మురళి, శ్రీను, స్థానికులు పాల్గొన్నారు.

# నేడు అంగన్‌వాడీల నిరసనలు



రాజవొమ్మంగి, డిసెంబరు 17, ప్రభాతవార్త

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా అల్లూరి జిల్లా రంపచోడవరం సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం కార్యక్రమాలు చేస్తున్నట్లు రాజవొమ్మంగి మండల యూనియన్ కార్యదర్శి కలింకోట వెంకటలక్ష్మి తెలిపారు. ఆదివారం రాజవొమ్మంగి మండలంలో గల అన్ని గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు వద్ద లబ్ధిదారులు, ప్రజలుతో కలిసి మద్ధత్తుతో కూడిన నిరసనల చేపట్టడం జరిగిందని వెంకటలక్ష్మి, అద్యక్షురాలు చిన్నికుమారి తెలిపారు. జెడ్డంగి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం వద్ధ ప్రజామద్ధత్తుతో నిరసనలు చేసినట్లు చిన్నమ్ములు అన్నారు.

# రెండో రోజూ భక్తజన సందోహంలో దుర్గాదేవి రథయాత్ర



రాజవొమ్మంగి, డిసెంబరు 17, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి ప్రచార రధయాత్ర రెండో రోజూ భక్తజన సందోహంలోజరిగింది. ఆదివారం ఉదయం జెడ్డంగి గ్రామంలో చైతన్యనగర్, వాల్మీకి నగర్, రైసుమిల్లు ఏరియా మీదుగా యాత్ర అమీనాబాద్, అమీనాబాద్‌కాలనీ, కొమరాపురం, వాతంగి, ఓగిపాలెం, బట్టావారివీధి, లోదొడ్డి, పూదేడు, పాకవెల్తి గ్రామంలో యాత్ర ముగిసింది. జెడ్డంగిలో ఎస్ఐ టి.రఘునాధరావు, మండల వైసిపి కన్వీనరు శింగిరెడ్డి రామకృష్ణ, మండల సర్పంచుల సమైఖ్య అద్యక్షులు కొంగర మురళీకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘ నేత వూర వీర్రాజు దంపతులు దుర్గామల్లేశ్వరస్వామిని దర్శించుకున్నారు. పండితులు ఆశీర్వదించి సాంప్రదాయ సత్కారాన్ని చేసారు. జెడ్డంగిలో విజయదుర్గ భజన మండలి కొప్పిలి లక్ష్మి ఆద్వర్యంలో చిన్నారులు దుర్గాదేవి అలంకారంలో కోలాట కార్యక్రమాలతో రధయాత్ర జరిగింది.గ్రామగ్రామాన రధానికి ముందు జలదారను వారధిగా వేసి రధానికి హారతులు ఇచ్చి పూజలను చేసి ఆహ్వానించారు.రధయాత్ర వైదిక కమిటీ అర్చకులు మురళీదరశాస్త్రి జెడ్డంగి గురుభవాని తోట సూరిబాబు ఆద్వర్యంలో రెండో రోజులు యాత్ర ఘనంగా సాగింది. కార్యక్రమంలో గురుభవారి తోట సూరిబాబు, కాళ్ళకూరి రాంబాబు, ఆలయ వైదిక కమిటీ అర్చకులు మురళీదర శాస్త్రి, మార్తియగ్జనారాయణశాస్త్రి, సూరిబాబుశర్మ, రవితేజ, హరికృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# లగిశపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ టిడిపిలో చేరిక



పాడేరు,డిసెంబర్17,ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారాలోకేష్ యువగళం పాదయాత్ర భాగంగా అనకాపల్లి వచ్చిన సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,మాజీ జిల్లా పరిషత్‌చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ,టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి బొర్రా విజయరాణి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.టిడిపి కండువా కప్పి పార్టీలోకి సర్పంచ్ పార్వతమ్మను నారా లోకేష్ ఆహ్వానించారు.లగిశపల్లి సర్పంచ్‌గా స్వతంత్ర అభ్యర్ధిగా పోటీ చేసి గెలుపొందిన సర్పంచ్ లకే పార్వతమ్మ వైసిపి చేరి చురుగ్గా పాల్గొంటున్నారు. కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాకూరు బాలరాజు,పూజారి మాలయ్యదొర తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి యువ నేత లోకేష్ చెయ్యికి గాయం



విశాఖసిటీ డిసెంబర్ 17, ప్రభాతవార్త

యువగళం పాదయాత్రలో టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేతికి గాయం అయ్యింది. పాదయత్ర నిర్వహిస్తున్న సమయంలో ఈ గాయం జరగడంతో టీడీపీ నాయకులు కొంత ఆందోళన చెందారు .అయితే తనకు ఫరవాలేదని లోకేష్ చెప్పి యాత్రలో హుషారుగా ముందుకు సాగారు. ఈయనతో పాటు పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు ఉన్నారు.

# 6వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

## స్పందించని రాష్ట్ర ప్రభుత్వం -వెంటనే స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బోండా సన్నీబాబు డిమాండ్



పెదబయలు, డిసెంబర్ 17, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండల కేంద్రంలో అంగన్వాడి వర్కర్ల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత 6 రోజులుగా సమ్మె జరుగుతుంది. ఈ సందర్భంగా సిఐటియు అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు బొండా సన్నిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయకుండా గ్రామాల్లో ఉన్నటువంటి అంగన్వాడి సెంటర్లను సచివాలయం సిబ్బంది, వాలంటార్లు, స్థానిక ఎంపీడీవో, సిడిపివోలు అంగన్వాడి సెంటర్ల తాళాలు బద్దలు కొట్టి నిర్బంధం ప్రయోగించాలని ఒక ప్రయత్నం కొనసాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే రాబోయే కాలంలో జరిగే ఎన్నికల్లో ఘోర పరజయానికి సరిచూడాల్సిన పరిస్థితి వస్తుందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ కన్నా అదనంగా వేతనం ఇస్తానని ఆనాడు ప్రకటించి ఈరోజు సమస్యలు పరిష్కారం చేయకుండా అంగన్వాడి వర్కర్లు సమస్యలు పరిష్కారం చేయాలని ఆందోళన చేస్తున్న అంగన్వాడీలను నిర్బంధాలకు గురిచేసి సమస్యలు పరిష్కారం చేరకుండా మొండిగా వ్యవహరిస్తుందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడి యొక్క న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయకపోతే పోరాటం ఉధృతం చేస్తామని, ఈ సందర్భంగా ప్రభుత్వం నికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మానపడాల్ సిఐటియు పూర్వ మండల కార్యదర్శి, బొండా గంగాధరం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు టి రాజమ్మ ఎస్ సుశీల, మంగమ్మ, శాంతి, కొండమ్మ, కుర్ర దేవి పార్వతి వరహాలమ్మ అధిక సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

# గ్రామాలను తనిఖీ చేసిన డిఏం అండ్ హెచ్ఓ విశ్వేశ్వర్ రావు



పెదబయలు, డిసెంబర్ 17, ప్రభాతవార్త

మండలంలో ఇటీవల జరిగిన పసిపిల్లల మరణాలపై జిల్లా అధికారులు గ్రామాలను డిఏం అండ్ హెచ్ఓ విశ్వేశ్వర్ రావు తనిఖీ చేశారు. ఇక్కడ స్థానికంగా అన్ని ప్రసవాలు ఆసుపత్రిలో జరిగినప్పటికి, వైద్యం నిమిత్తం పిల్లలకు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, ఆడ్మిట్ అయిన కొన్ని గంటల వ్యవధి లోనే మరణించటం బాధాకరం అంటూ ఈ ఏప్రిల్ నేలనుండి ఒక్క లక్ష్మిపేట పంచాయతీలోనే 10 మరణాలు సంభవించాయని కాగా ఈ 4 నెలల్లో 5 గ్రామాల్లో 5 మరణాలు ఉంటే ఒక్క కిలుముల గ్రామం లోనే 4 మరణాలు సంభవించాయని దీనిపై ఉన్నత అధికారులు ఆదేశాల మేరకే ఇన్వెస్టిగేషన్ చేపడతామని జిల్లా అధికారులుడా: టి.విశ్వేశ్వర నాయుడు తెలియజేశారు. స్వయంగా మరణాలు సంభవించిన కుటుంబాలతో అల్లూరి జిల్లా డిఎంహెచ్ఓ జమాల్ భాష సందర్శించి ఆరోగ్య సేవలు, స్థానిక ఆసుపత్రి వైద్య సిబ్బంది అందించిన సేవలగుర్చి గ్రామస్తులతో అడిగి తెలుసుకున్నారు. మరణాలు అన్నికూడ అతి తక్కువ సమయాలలో రోజులు వ్యవధిలో జరిగిందని అధికారులు ఇన్వెస్టిగేషన్ చేశారు. వైద్యం పైన పూర్తి అవగాహన కల్పిస్తూ దీనిపై పూర్తి స్థాయి నివేదికను అత్యున్నత ఇన్వెస్టిగేషన్ జరిగినా తరువాతనే కారణాలు చెప్పగలమని అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు వైద్య బృందం పాల్గొన్నారు.

# మహిళ మృతదేహం లభ్యం



హుకుంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

మండల కేంద్రమైన హుకుంపేటలోగల రాళ్ల గెడ్డ వద్ద ఆదివారం మహిళ మృతదేహం లభ్యమయింది. పాడేరుకు చెందిన ఎం.రవి(జీప్ మెకానిక్) భార్య అయినటువంటి దేవిగా గుర్తించడం జరిగిందని, హుకుంపేట సబ్ ఇన్‌స్పెక్టర్ బి.సతీష్ అందించిన వివరాల ప్రకారం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పూర్తిగా ఆరోగ్యం క్షీణించడంతో ఆమె మతిస్థిమితం సరిగ్గా లేకపోవడం వలన ఏడో తేదీ నుండి ఇంటి నుండి బయటకు వెళ్లిపోయిందని అప్పటినుంచి ఆమె భర్త తమ బంధువులు ఇళ్లకు వెతకడం ప్రారంభించారని ఎంతకీ కనిపించకపోవడంతో పాడేరు పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. ఆమె కనిపించకపోయినా పదకొండు రోజుల తర్వాత హుకుంపేట రాళ్లగెడ్డ వద్ద శవమై కనిపించడంతో బహిర్భూమికి వెళ్ళిన కొంతమంది విద్యార్థులు చూసి సమాచారం అందించారని, గెడ్డలో ఉన్న మృతదేహాన్ని బయటకు తీసి పంచనామ నిర్వహించి బంధువులకు అప్పగించామని తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# సుజాతనగర్ తదితర ప్రాంతాల్లో 18న విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

18న సోమవారం ఉదయం 10గం.ల నుండి మధ్యాహ్నం 5గం.ల వరకు 11కెవి పాపయ్య రాజుపాలెం ఫీడర్, 11కెవి సుజాత నగర్ ఫీడర్ నిర్వహణ, చెట్ల నరికివేత పనిని చేపట్టాలని ప్రతిపాదించబడిందని కావున సుజాత నగర్, మెయిన్ రోడ్. శారదానగర్, అంబేద్కర్ నగర్, శాంతి నగర్, ఇందారని ఫంక్షన్, హాల్, చాణిక్య నగర్, సూర్యనగర్, శివగాయత్రి నగర్, ఏరియా చినముషిడివాడ, మెయిన్ రోడ్, ఏరియా మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్ జోన్-3, విశాఖపట్నం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18న సోమవారం 33/11కెవి సాంఖ్యా లైన్ మెయింటెనెన్స్ కొరకు ఉదయం 8గం.ల నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు గండిగుండం, రామవరం, జి.ఎస్.అగ్రహారం, మామిడిలోవ తదితర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం కలుగును తెలిపారు.

# కళాజాతర కార్యక్రమం



పీఎం పాలెం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసరావు జోన్-3 ఈఈ, సర్పంచ్ జంగళ పాలెం విలేజ్, ఎస్.అప్పన్నబాబు, డిఈఈ పెందుర్తి, బి.రవి ఏఈఈ పెందుర్తి, పెందుర్తి సిబ్బంది ఆధ్వర్యంలో విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో భాగంగా కళాజాతర కార్యక్రమం జంగళపాలెం విలేజ్ పెందుర్తి మండలంలో నిర్వహించారు.

# ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులుగా ఏడిది కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్. అప్పల రాజులు...



నక్కపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపిటిఎఫ్) నక్కపల్లి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఏడిది కృష్ణ, సిహెచ్ అప్పలరాజు లను జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కౌన్సిల్ సమావేశం నక్కపల్లి టీవిస్సార్ కళ్యాణమండపంలో అధ్యక్షులు డి.కొండల రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సమస్యలు ఎదుర్కొంటున్న సమస్యలపైన చర్చించారు. అనంతరం మండల కమిటీని ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా ఎస్.ఫాల్గుణ రావు ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా రాష్ట్ర కౌన్సిలర్ పి.వి.గణేష్, పరిశీలకులుగా రాష్ట్ర కౌన్సిలర్ వై.శ్రీనివాసరావు, ఏపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.వెంకటపతి రాజు(దేబు) ఎస్.రాయవరం బాధ్యులు కెబిఎల్ఎన్.ధర్మారావు, వొమ్మవరం హెచ్ఎం డి.రమేష్, జెడ్పీహెచ్ఎస్ (గర్ల్స్) హెచ్ఎం బి.సుందరరావు ఏపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ బి.జోగినాయుడు, సీనియర్ నాయకులు బి.సింహాచలం, బి.లక్ష్మణరావు, ఈ.గోవిందరావు, వ్యవహరించి కమిటీని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ క్రియాశీలక నాయకులు హాజరైనారు. ఈ సందర్భంగా నక్కపల్లి మండల శాఖ కౌన్సిలర్ ఎన్నికైన నూతన బాధ్యతలు చేపట్టిన బాధ్యులు ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం చేసి ఉపాధ్యాయులకు మేలు చేకూరుస్తామని తెలిపారు. అనంతరం ఎన్నికైన నూతన కమిటీని రాష్ట్ర నాయకులు వెంకటపతి రాజు సత్కరించారు. ఈ సందర్భంగా మండల కమిటీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఉపాధ్యక్షులు దేవర సరసింహమూర్తి, అమల కోట యేసు దేవుడు, ఆకుల సుజాత, కార్యదర్శులు కవలరాజేష్, దవరసింగి నాగేశ్వరావు, బిక్కిన రవి, గొర్ల అమ్మాజీ, జిల్లా కౌన్సిలర్లు దాడిశెట్టి కొండలరావు, కిల్లాడ శ్రీనివాసరావు, ఎం.వి.కళ్యాణ్ కుమార్, కాకినాడ నాగేశ్వరావు, బి.సురేష్, పి.విశాలాక్షి, జి.అప్పారావు, ఆడిట్ కమిటీ పి.వెంకట్రావు (కన్వీనర్), ఎవివి రమణ, ఎ.మోహనరావు, ఎం.సత్తిబాబు, సిహెచ్.సతీష్, మండల అకడమిక్ సెల్ కోస విజయకుమార్, (కన్వీనర్) కె.సూర్యారావు, గొంప సురేష్, సుర్ల ప్రసాద్, మండల సమాచార, సాంకేతిక విభాగం వై.గణేష్ (కన్వీనర్), పి.సురేష్ కుమార్, కె.జగదీష్, ఎం.కిరణ్ కుమార్, జీటల కమిటీ కె.వి.రమేష్ (కన్వీనర్), ఎస్.మురళి కృష్ణ, ఎ.జబ్బర్, ఎస్.శ్రీను, మండల అర్గనైజింగ్ సెక్రటరీ కూరాకుల రంగబాబు, మండల మహిళా కార్యదర్శి ఎ.సత్యవతిలను ఎన్నుకున్నారు. వీరితో పాటు కార్యవర్గ సభ్యులుగా కొంతమందిని ఎంపిక చేశారు.

# యేసుక్రీస్తు ప్రపంచ శాంతి దూత: బీజేపీ రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యదర్శి రవికుమార్ పెనుమాక



పాడేరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త

యేసుక్రీస్తు ప్రపంచ శాంతి దూత అని క్రీస్తు జన్మదిన వేడుకలు ప్రతి ఒక్కరూ ప్రతి గ్రామంలో ఘనంగా చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యదర్శి పెనుమాక రవికుమార్ అన్నారు. అరకు నియోజకవర్గ పరిధిలోని ముంచింగ్‌పుట్ మండలం కిలగాడ గ్రామం లో పాస్టర్ వైఏ రత్నం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రవికుమార్ పెనుమాక హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రపంచ శాంతి దూత అని ఆయన నడచిన శాంతి మార్గంలో ప్రజలు నడవాలని ఆయన శిలువలో చిందించిన రక్తం ద్వారా పాపులకు రక్షణ అని ప్రజలు ఆయనను విశ్వసించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేకు కటింగ్ చేసి అనంతరం చర్చ్ మెంబర్లకు 20 దర్గల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు నిబంధన ప్రార్థన మందిరం దైవజనులు వై వై రత్నం, వేడుక నిర్వాహకులు సమూయేలు, హేమలత, జయ, రాణి, బ్యాల, జగన్నాధం మాస్టారు బీలివర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పింఛనుదారులు డి.ఎస్.నకరాకు రుణపడాలి

## పింఛను పితామహుడు డి.ఎస్.నకరా, సంఘ అధ్యక్షులు వి.జగన్నాథరావు



అనకాపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం పింఛను పొందుతూ గౌరవ మర్యాదలతో జీవించడానికి కారణం స్వర్గీయ డి.ఎస్.నకరా అని పించనుదారుల సంఘం అధ్యక్షులు వి.జగన్నాధరావు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ ఆయనకి ఎంతో రుణపడి ఉండాలన్నారు. 1882లో ఇదే తేదీన పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు (పెన్షనర్ల) గౌరవం మర్యాదలకు హామీ ఇస్తూ సుప్రీంకోర్టు కీలకమైన పింఛను తీర్పును వెలువరించిందన్నారు. ఆయన గుర్తుగా మన దేశంలో పెన్షనర్స్ డే జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పింఛను పొందడం వారి హక్కుని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనకాపల్లి జిల్లా ట్రెజరీ అధికారి వి.ఎల్.సుభాషిణి మాట్లాడుతూ ప్రస్తుత సుప్రీంకోర్టు చీఫ్ జడ్జి తండ్రిగారైన వై వి చంద్ర చూడ్ ఆధ్వర్యంలో ఉన్న బెంచ్ ఈ తీర్పును వెలువరించారని తెలిపారు. ఇంకా పింఛను దారులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను గుర్చి వివరించారు. పెన్షనర్లు అందరూ జనవరి 1వ తేదీ నుండి ఫిబ్రవరి 29 తేదీలోగా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని చెప్పారు. అనారోగ్యంతో ఎవరైనా బాధపడుతూ ఉంటే వారి వద్దకు తమ సిబ్బందిని పంపించి వారి ఇంటి వద్దే లైఫ్ సర్టిఫికెట్స్ సమర్పించవచ్చని చెప్పారు. సంఘ కార్యదర్శి బిఎల్ఎన్ శర్మ నకారి సాగించిన పోరాటం గుర్చి వివరించారు. తర్వాత 80 సం.లు నిండిన ఐదుగురు పింఛనుదార్లను, డిటిఓ వి.ఎల్.సుభాషిణి ఎస్. టి.ఓ సయ్యద్ హలీమ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కే.సుబ్రహ్మణ్యం జిల్లాలోని పెన్షనర్లు పాల్గొన్నారు.

# వెంకన్న ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం



నక్కపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస అధ్యయన ఉత్సవాలు శనివారం అర్ధరాత్రి ధనుర్ లగ్న ప్రవేశం నుండి ప్రారంభం అయ్యాయి. శనివారం అర్ధరాత్రి తెల్లవారితే ఆదివారం అనగా ఒంటిగంట మూడు నిమిషములకు ధనుర్ లగ్న ప్రారంభం సందర్భంగా కొండపై గల మూలవిరాట్‌కు ముందుగా దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకములు విశేష ప్రసాద నివేదనలు నిర్వహించారు. అనంతరం ధనుర్లగ ప్రవేశం సందర్భంగా సరిగ్గా ఒంటిగంట మూడు నిమిషములకు గంటానాదం చేయడంతో స్వామివారి ధనుర్మాస ఉత్సవములు లాంఛనంగా ప్రారంభం అయ్యాయి. అనంతరం స్వామివారి వద్ద తిరుప్పళ్ళియెళైచ్చి, తిరుప్పావై సేవా కాలము నిర్వహించిన తర్వాత నీరాజనం మంత్రపుష్పములు తరువాత గోదాదేవి అమ్మవారి వ్రత దీక్షలో భాగంగా తిరుప్పావైలోని మార్గ త్తింగల్ మదినిరైయింద నన్నాళాల్ మొదటి పాశురంతో ప్రత్యేక నీరాజనాలు స్వామివారికి సమర్పించారు. తర్వాత తీర్ధ గోష్టి ప్రసాద వినియోగం జరిగింది. అనంతరం కొండ దిగువన గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి సన్నిధిలోను గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధిలోను ఉప్పాలయాలలోనూ ప్రత్యేక ప్రసాదు నివేదనలు పూర్తి చేసిన తర్వాత స్వామివారి ఉత్సవ మూర్తులు మరియు గోదాదేవి అమ్మవారి సన్నిధిలోను సేవా కాలంలో నిర్వహించి మొదటి పాశుర విన్నపముతో ప్రత్యేక నీరాజనాలు నిర్వహించారు. అనంతరం భక్తులందరూ తీర్ధ గోష్టి ప్రసాద్ వినియోగం నిర్వహించారు. గోదాదేవి అమ్మవారి వ్రత దీక్షలో భాగంగా ఆదివారం ఉదయం రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా తిరుప్పావై లోని వైయ్యత్తు వాళ్ వీర్ గాళ్ రెండవ పాశురంతో ప్రత్యేక నీరాజనాలు సమర్పించి తర్వాత తీర్థ గోష్టి భక్తులందరికీ ప్రసాదం వినియోగం నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవంలో భాగంగా ఆల్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే ధనుర్మాసం 30 రోజులు తిరుప్పావై పాశుర విశిష్టతల మీద ఉపమాక గ్రామానికి చెందిన రిటైర్డ్ హెచ్ఎం తెలుగు పండిట్ శ్రీమతి గొట్టుముక్కల గాయత్రీ దేవిచే ప్రవచన కార్యక్రములను ప్రతిరోజు ఉదయం 9 నుండి 10:30 వరకు ఏర్పాటు చేసినట్లు దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు చెప్పారు. అలాగే గీతా జయంతి ఉత్సవాలలో భాగంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో కొరుప్రోలు గ్రామానికి చెందిన వింజమూరి సోమ సుందర శర్మచే భగవద్గీతలోని రోజుకొక అధ్యాయము పారాయణ, విశిష్టతలను ఉదయం పదిన్నర గంటల నుండి 11:30 వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సంఘర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు పీసపాటి వెంకట శేషాచార్యులు భాగవతం సాయిగోపాలచార్యులు నందూరి వెంకట రాజగోపాలాచార్యులు నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఫ్లెక్సీలు ఏర్పాటు...



నక్కపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న గ్రామాలలో వైస్సార్సీపీ నాయకులు తాలూకు షాపులకు ఇళ్లలకు కార్యాలయాలకు లైటింగ్ బోర్డులు ఉచితం అందించే కార్యక్రమం భాగంగా వైఎస్సార్ పేరు మీద జగనన్న ఫోటోతో కూడిన బోర్డులను ఏర్పాటు చేశారు. పాయకరావుపేట ప్రాంతానికి చెందిన వైఎస్ఆర్ అభిమాని శ్రీనివాస్ నక్కపల్లిలో ఉచితంగా అందించిన ఈ డిజిటల్ బోర్డులను రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వైఎస్ఆర్ పార్టీ నాయకులు వీసం రాజు, ఎల్లేటి సత్యనారాయణ, అల్లాడ కొండబాబు, తూము అప్పారావులు ఉన్నారు.

# ఏఐఎస్ఎఫ్ నూతన మండల ఎన్నిక



పాడేరు, డిసెంబర్17, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో ఆదివారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ మండల నూతన కమిటి ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమం ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ అధ్యక్షతన, ఉమ్మడి విశాఖపట్టణం జిల్లా కార్యదర్శి కె.రాధాకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన అధ్యక్ష కార్యదర్శులుగా లోచలి లాలిబాబు నాయుడు, మర్రి చిన్నాబాబులను విద్యార్థుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా మండల సమితి వారికి అభినందనలు తెలియజేస్తూ విద్యార్థుల సమస్యలు ఎదుర్కొంటున్నారన్నరు. హాస్టల్లో మౌలిక సదుపాయాలు సక్రమంగా లేదని గుర్తు చేశారు. చాలా హాస్టల్లో మెను ప్రకారంగా సక్రమంగా అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఎంతో మంది గిరిజన విద్యార్థిని, విద్యార్దులు చనిపోతున్నా ఐటిడిఏ అధికారులకు, ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. ప్రతి హాస్టల్ హెల్త్ వాలంటీర్‌లను నియమించేల డిమాండ్ చేయాలని విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యల పరిష్కారం కోస నిరంతరం పోరాటం చేయాలని తెలియజేస్తూ విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు పి.రాజు, వి.క్రిష్ణ కమిటి సభ్యులు పి.నాగరాజు, మర్రి ఈశ్వర్, కె.నవదీప్ జి.అనిల్, ఎం.ఆమోష్, కె.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులు, చట్టాలపైన అవగాహన అవసరం



పాడేరు, డిసెంబర్17,ప్రభాతవార్త

అల్లూరిసితారామరాజు జిల్లా పాడేరు గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం డిసెంబర్ 24 పురస్కరించుకుని వినియోగదారుల వారోత్సవాలలో భాగంగా వినియోగదారుల హక్కులు, చట్టాలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి వినియోగదారుల సంఘాల సమైక్య జిల్లా అధ్యక్షులు లకే నాని పాత్రుడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వినియోగదారుల రక్షణ చట్టం 2019 మరియు హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ఈ కామ్ సర్వీసులలో జరుగుతున్న మోసాల పైన ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వస్తువులనుకొన్నప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని తద్వారా ప్రభుత్వానికి చేరవలసిన పన్ను చేరుతుందని మరియు వినియోగదారుడు మోసపోకుండా ఉండుటకు ఆస్కారం ఉంటుందని ఏదైనా మొసానికి గురైతే ఫిర్యాదు చేయుటకు వీలుంటుందని అన్నారు. కార్యక్రమం అనంతరం కళాశాలలో విద్యార్థుల చేత కన్స్యూమర్ క్లబ్బులను ఏర్పాటు చేయడం జరిగింది. కళాశాల కన్స్యూమర్ క్లబ్ చైర్మన్‌గా తాంగుల సింహాచలం నాయుడు, కార్యదర్శిగా సెర్రేకి పంతులు బాబు, మిగతా కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది, కార్యక్రమానికి జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు పాంగి వెంకటరమణ, వినియోగదారుల సంఘాల సభ్యులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



టీడీపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రలో 51వ వార్డు సీనియర్ నాయకుడు సనపల కీర్తి పాల్గొన్నారు. టీడీపి విజయం కోసం కృషి చేయాలని లోకేష్ కీర్తికి తెలిపారు. (మాధవధార -ప్రభాతవార్త)

# ఏజెన్సీ భూములు అన్యాక్రాంతం : ఆదివాసీ సంక్షేమ పరిషత్



పాడేరు, డిసెంబర్17, ప్రభాతవార్త

ఆదివాసీ సంక్షేమ పరిషత్ అల్లూరి జిల్లా పాడేరు జోన్ సమీక్షా సమావేశం ఆదివారం పాడేరు కేంద్రంలోలోని ఆదివాసీ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమంకి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ ఆదివాసీ లకు రాజ్యాంగం కల్పించిన 5వ షెడ్యూల్డ్ ఏజెన్సీ భూభాగం వలస గిరిజనయేతరులతో ఆక్రమాలకి గురై 1/70 చట్టానికి విరుద్ధంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారని అయన ఆరోపించారు. భూముల రీ సర్వేపై గౌరవ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న 1/70 చట్టం అమలుకు నోచుకోక పొగ కొత్తగా ప్రభుత్వము తీసుకొచ్చిన ఏపీ ల్యాండ్ టైట్లిన్ చట్టం (జీవో 512) తో ఏజెన్సీ భూములకు మరింత ప్రమాదం ఉందనీ, ల్యాండ్ సమస్యలు పరిస్కారంలో జ్యూడిషల్ కోర్టుకి చర్యలు తీసుకునే ఎటువంటి అవకాశం లేకుండా సివిల్ అధికారులకు మాత్రమే అప్పగించడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరావు, జిల్లా ఉపాధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్సు, మానిటరింగ్ కమిటీ సభ్యులు చండా లోహిదాసులు, కూడా కృష్ణ బాబు, జానికిరావు, తాంగుల జైరాం, గంపరై కోటి బాబు, పెలామల చిరంజీవి. గుళ్లేలా అప్పలనాయుడు. లువపు రాజన్న దొర, రాంబాబు, వంతల రాజు బందు, కిల్లో సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# సత్య కళాశాలలో ధీర ఫౌండేషన్ శిక్షణ ముగించిన విద్యార్థులకు సర్టిఫికేట్స్ పంపిణీ



మాధవధార, డిసెంబర్ 17, ప్రభాతవార్త

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు నెలల పాటు నిర్వహించిన కుట్టు పని పై శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికేట్స్‌ను ధీర ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ బొత్స సందీప్, ఆయన సతీమణి పూజిత, మాజీ పార్లమెంట్ సభ్యురాలు అయిన డా.బొత్స ఝాన్సీలక్ష్మి చేతులు మీదుగా 60 మందికి పంపిణీ చేశారు. బొత్స సందీప్ పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందని అలాగే బొత్స సందీప్ పుట్టిన రోజును కూడా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ ధీర ఫౌండేషన్ గత మూడు సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్నదని అందులో భాగంగానే ఈ కుట్టు పనిని నేర్పించి వారికి స్వయం ఉపాధికి తోడ్పడిందని పేర్కొన్నారు. సందీప్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ తమ వంతు సహకారం అందించడానికి ధీర ఫౌండేషన్ ముందు వుంటుందని పేర్కొన్నారు. పూజిత మాట్లాడుతూ మహిళలకు ఎక్కువ కష్టం లేకుండా జీవించేందుకు కావలసిన అవకాశాలను భవిష్యత్తులో కల్పించడానికి ధీర ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. సత్య కళాశాల సంచాలకులు డా.ఎం.శశి భూషణ రావు మాట్లాడుతూ ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టు పనిపై శిక్షణ పొందిన అభ్యర్థులకు సూచనలు ఇచ్చి దీనిని ఇంకా ప్రాక్టీస్ చేసి ఇంకా నైపుణ్యం సంపాదించాలని కోరారు. చక్రధర్ పిరమిడ్ ధ్యాన ప్రక్రియను ఫాలో అవుతున్న పత్రిజీ శిష్యులు ప్రకాష్, రామకృష్ణ, చిట్టిబాబు, రుక్మిణీ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయి దేవ మణి, కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం సత్య వేణి, కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బీ.సూరపు నాయుడు, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# అంగన్వాడీలతో... అధికారుల చర్చలు విఫలం

## ప్రధాన డిమాండ్లు నెరవేరేవరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేసిన అంగన్వాడీలు



గొలుగొండ, డిసెంబర్ 17, ప్రభాతవార్త

అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలపై రెవెన్యూ అధికారి జి ఆనంద్, సిడిపిఓ శ్రీగౌరీ వివరించడం జరిగింది. గొలుగొండ సిడిపిఓ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద అంగన్వాడీలతో జరిగిన చర్చ సమావేశంలో అధికారులు అంగన్వాడీ యూనియన్ నాయకులతో మాట్లాడారు. అంగన్వాడీలు చేస్తున్న నిరసన ధర్నాను విరమించాలని ప్రభుత్వం కొన్ని డిమాండ్లను నెరవేరుస్తుందని తెలియజేశారు. అయితే తమ డిమాండ్లలో తక్షణం అమలు జరిగే జీతం పెంపు, గ్రాడ్యుటిపై ఎటువంటి హామీ లేకపోవడంతో సమ్మె విరమించేది లేదని సంఘం సభ్యులు స్పష్టం చేశారు. ప్రభుత్వం అంగన్వాడీలకు రిటైర్మెంట్ 60 నుండి 62కు పెంచుతున్నట్లు, రిటైర్మెంట్ సమయంలో ఇచ్చే 50,000ను లక్షకు పెంచుతున్నట్లు, ఆయాలకు 20 వేల నుండి 40 వేలకు పెంచుతున్నట్లు, మినీ అంగన్వాడీలను ఆయా పరిస్థితులకు అనుగుణంగా ఇలా మార్చేందుకు, సిడిపిఓ కార్యాలయానికి వచ్చే ప్రతిసారి టీఏడీఏలు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించినట్లు వీరు వివరించారు. తక్షణం సమ్మె విరమించి విధుల్లోకి చేరాలని, అంగన్వాడీ కార్యాలయాలు తెరిచి పిల్లలకు ఎప్పటిలాగే అని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ సూచనలను అంగన్వాడీ యూనియన్ సభ్యులు తిరస్కరించారు. మేము సూచించిన ప్రధాన డిమాండ్‌లో ఒక్కటి కూడా తక్షణం అమలు జరిగే హామీలు లేవని వీరు అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తమ డిమాండ్లను తక్షణం అమల్లోకి తీసుకువచ్చిన్నాడే సమ్మెకు స్వస్తి పలుకుతామని మీరు అధికారులు ఎదుట తెలిపారు.

# తప్పుడు వార్తలు ప్రచురించే ఓ పత్రికకి ప్రజలే గుణపాఠం చెబుతారు



మునగపాక డిసెంబర్ 17 ప్రభాతవార్త

లోకేష్ యువగళం పాదయాత్ర ఆదరణ చూసి ఓర్వలేక వైసిపి తమ కరపత్రంగా వాడుతున్న ఓ పత్రికకి తప్పుడు రాతలు ప్రచురించి ప్రజలను మభ్యపెట్టెందుకు వైసిపి నాయకులు కుట్రలు సాగిస్తున్నారని, 2024 ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుతో తగిన గుణపాఠం చెపుతారని మండల టిడిపి అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు హెచ్చరించారు. స్థానిక విలేకరులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిమ్మరాజుపేటలో వాస్తవంగా ఉన్న రోడ్డు పరిస్థితిని వక్రీకరించి ఈ విధంగా తప్పుడు రాతలు రాయడం సిగ్గుచేటు అన్నారు. వైసిపి పాలనను అంతమందించేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. లోకేష్ పాదయాత్రకు సంఘీభావం తెలుపుతున్న వేలాది ప్రజలను చూసి తమ పతనం తప్పదనే నిరాశలో ఇటువంటి మోసపూరిత ప్రకటనలు చేయడం సిగ్గుచేటు అన్నారు. దమ్ముంటే ప్రజలకు మంచి చేసి తమ పత్రికలలో ప్రచురించుకోవాల్సింది పోయి తప్పుడు రాతలు రాసి ప్రజలను మభ్య పెట్టడం తగదు అన్నారు. వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని ఆకాక్షించేది అయితే గత 5సం.ల కాలంలోనే నిర్వాసితులకు నష్టపరిహారం ప్రకటించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టి ఉండేదని అన్నారు.పరిహారం సొమ్మును సైతం పప్పు, బెల్లంలా పంచిపెట్టి అభివృద్ధిని కుంటుపరిచింది ఈ వైసీపీ ప్రభుత్వం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఈ వైసీపీ ప్రభుత్వానికి దమ్ముంటే వచ్చే ఎన్నికల్లోపు రోడ్డు విస్తరణ పనులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని సవాలు విసిరారు. రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్రీ సాయికృష్ణ, అనకాపల్లి పార్లమెంటరీ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, యలమంచిలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్, మాజీ వైస్ ఎంపీపీ ఉల్లింగుల గోవిందు,తెదేపా నాయకులు దొడ్డి రమేష్, దాడి అప్పలనాయుడు, జెకె బ్రదర్స్, పూసర్ల సత్యనారాయణ, మొల్లి అప్పలనాయుడు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చింతపల్లి పర్యటనను విజయవంతం చేయాలి

## జీకేవీధి జడ్పీటిసి కిముడు శివరత్నం



గూడెంకొత్తవీధి, డిసెంబర్ 17 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ నెల 21వ తారీఖున అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో పర్యటనను విజయవంతం చేయాలని జీకేవీధి జడ్పీటిసి కిముడు శివరత్నం అన్నారు. పార్టీ శ్రేణులంతా చింతపల్లిలో జరగబోవు కార్యక్రమానికి విచ్చేసి జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలికాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొని విజయవంతం కార్యక్రమాన్ని పూర్తి చేయాలని చేయాలని నాయకులు వైసిపి అభిమానులను, ప్రజలను సమీకరించే విధంగా కృషి చేయాలని తెలిపారు.

# జీకేవీధిలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పెన్ డౌన్ కార్యక్రమం

## ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్

గూడెంకొత్తవీధి, డిసెంబర్ 17 ప్రభాతవార్త



సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న తమకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి పూర్తిస్థాయి ఉద్యోగులుగా నియమించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు కోరారు. శనివారం జీకేవీది కేంద్రంగా రాష్ట్ర సమగ్ర శిక్ష జేఏసీ పిలుపు మేరకు 16 నుండి 19 వ తారీకు వరకు పెన్ డౌన్ కార్యక్రమం చేపట్ట ఉన్నట్లు వెల్లడించారు. ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న తమపై ప్రభుత్వం అన్యాయపు తీరు సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో జీతభత్యాలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నామని తమ గోడును ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. తమకు న్యాయపరమైన హక్కులు కల్పిస్తూ సమాన పనికి సమాన వేతనం వేతనాలతో కూడిన మెడికల్ లీవులు మంజూరు చేసి ప్రతి నెల ఒకటవ తారీఖున వేతనాలు చెల్లించాలని డిఎ,హెచ్ఆర్ఎలు అమలు చేసి పూర్తిస్థాయి ఉద్యోగులుగా నియమించాలని కోరారు. తమ డిమాండ్లను పరిష్కరించని పక్షాన 20న రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడుతామని హెచ్చరించారు.

## దసపల్లా రహదారి పేరిట వెయ్యికోట్ల టీడీఆర్ కుట్ర

**- జనసేన కార్పొరేటర్ పీతలమూర్తి యాదవ్ ఆరోపణ**



**విశాఖసిటీ, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర ఇన్చార్జిగా వచ్చిన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి మూడు వేల కోట్ల విలువైన నగరం నడిబొడ్డులోని దసపల్లా హిల్స్ భూములను నిబంధనకు విరుద్ధంగా కొట్టేశారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఆరోపించారు. దానిని ఆపుతానంటూ తెరపైకి వచ్చిన తాజా ఇన్చార్జ్ వైవి సుబ్బారెడ్డి చివరకు ఆయనతో కుమ్మక్కై 2 వేల కోట్ల రూపాయల టీడీఆర్ స్కామ్ కు తెరలేపారని ఆయన తెలిపారు. విశాఖ నగర ప్రజలు ఎవరు అడగకుండానే దస్పల్లాహిల్స్ లో ప్రస్తుతం ఉన్న 40 అడుగుల రోడ్డును 100 అడుగుల రోడ్డుగా విస్తరించి ఆందుకోసం వెయ్యి కోట్ల రూపాయల పరిహారం టీడీఆర్ రూపంలో ఇవ్వటానికి పురపాలక పట్టణాభివృద్ధి శాఖ అధికారులు సిద్ధమయ్యారని ఆయన తెలిపారు. అభివృద్ధి కంటే కుంభకోణాలకే ప్రాధాన్యాలు ఇచ్చే సిఎం పేషీ ప్రత్యేక అధికారి దనుంజయరెడ్డి అవినీతి ఆరోపణలతో జైలుకెళ్లి వచ్చిన మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వై శ్రీలక్ష్మి ఈ స్కాం కోసం విశాఖ అధికారులతో పదేపదే సమీక్షలు జరుపుతున్నారని చెప్పారు. వారు చెప్పిందే తడువుగా నిబంధనలకు విరుద్ధంగా యువ ఐఏఎస్ అధికారి అయిన జీవిఎంసీ కమీషనర్ సాయికాంత్ వర్మ ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేశారు. ప్రధాన రహదారుల విస్తరణకు పీసరంత ప్రయత్నం కూడా చేయని జీవీఎంసీ విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి ల ఒత్తిడితో ధనుంజయరెడ్డి శ్రీలక్ష్మిల ప్రోద్భలంతో అసలు రద్దీలేని దసల్లాహిల్స్ రోడ్ విస్తరణకు నోటిఫికేషన్ జారీ చేసిందని జీవిఎంసీ తో ప్రత్యేక కౌన్సిల్ సమావేశం ఏర్పాటుచేసి ఆ రహదారి నిర్మాణానికి ఐదుకోట్ల రూపాయల నిధులను ముంజురు చేయించారని తెలిపారు. దస్పల్లా హిల్స్ లో ప్రస్తుతం ఉన్న రహదారి అలాగే ఉంటే అక్కడ ఐదు అంతస్తులకు మించి భవన నిర్మాణానికి అవకాశం లేదని దీనిని దృష్టిలో ఉంచుకోని అధికార దుర్వినియోగానికి పాల్పడి జీవిఎంసీ తో 100 అడగుల రహదారిక విస్తరణకు నోటిఫికేషన్ ఇప్పించారు. 100 అడుగుల రహదారి కారణంగా లబ్దిదారుగా మారే విజయ్సాయిరెడ్డి బృందం లబ్బిపొందే ఎన్యూర్ఎస్టేట్స్ తో ఆ విస్తరణకు సంబంధించిన భూమిని గిఫ్ట్ గా ఇపించవచ్చునని అన్నారు. అందుకు విరుద్ధంగా ప్రస్తుతం అక్కడ గజం విలువు 98 వేలు రూపాయలు ఉంటే దానిని రెండు లక్షల రూపాయలకు పెంచి టీడీఆర్ని కొట్టేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారలని ఆయన ఆరోపించారు. గతంలో జిల్లా కలెక్టర్ మల్లికార్జున్ సబ్ డివిజన్ చేసిన టౌన్ సర్వే రికార్డులను ప్రాతిపదికగా తీసుకోవాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా పాత సర్వే నెంబర్లుతో జీవిఎంసీ తో నోటిఫికేషన్ ఇప్పించారని ఆయన దుయ్యబట్టారు. అంటే ఇందులో దశాబ్దల నాటి సర్క్యూట్హౌస్ , పార్క్ స్థలాలు, జీవిఎంసీ వాటర్ ట్యాంకులను ఇతర ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు ఆస్తులు గా చూపించి టీడీఆర్ కు అర్హత సంపాదించడమే ఈ ప్రయతన్నం అని విశాఖ నగరానికి తీరని నష్టం చేసేందని తెలిసినా సీఎం షేషిఓఎస్డి ధనుంజయరెడ్డి మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీలక్ష్మి పదేపదే విశాఖ వచ్చి ఉన్నతాధికారులతో సమీక్ష లు పనులు చేయిస్తున్నారని తెలియజేశారు. ప్రస్తుతం 40 అడుగుల రోడ్డును మార్చడానికి జీవిఎంసీ ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చిందని అభ్యంతరాలు తెలియజేయడానికి చివరి తేదీ ఈనెల 19 వరకు ఉందని 100 అడుగుల రోడ్డు వస్తే సర్క్యూట్ హౌస్ జీవిఎంసీ వాటర్ ట్యాంక్ లను ప్రైవేటు ఆస్తులుగా గుర్తిస్తే టీడీఆర్ రూపంలో విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి బృందానికి రెండు వేల కోట్ల రూపాయల వరకు లబ్ది చేకూరుతుందని ఆయన ఆరోపించారు. ఆ రెండు వేల కోట్ల రూపాయలతో చేతికి మట్టి అంటకుండా ఎస్యూర్ఎస్టేట్స్ భవనాలను నిర్మించుకోవచ్చు అని ప్రభుత్వ భూమిని కొట్టేసి ప్రభుత్వ డబ్బుతోనే బవనాల నిర్మించి వేల కోట్ల వ్యాపారం చేయాలన్నది విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి బృందం క్రిమినల్మైండ్, దానికి ధనుంజయరెడ్డి శ్రీలక్ష్మి,సాయికాంత్ వర్మల భజన బృందంగా మారి వంతపాడుతున్నారని తెలిపారు. విజ్ఞులైన విశాఖ ప్రజలు ఇప్పటికైనా ఈ ఇద్దరు రెడ్లు కుట్రలను గమనించి విశాఖను వారి కబ్జా కంబంద హస్తాల నుంచి బయట పడేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. సర్క్యూట్ హౌస్ కొండపై ట్రాఫిక్ కూడా పెద్దగా కుట్రలకు గమనించి విశాఖను వారి కబ్జా కబంద హస్తాల నుంచి బయటపడేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు. అబిడ్ హుస్సేన్ వంటి ఎంతో మంది నిజాయితీ పరులు పనిచేసిన విశాఖలో సాయికాంత్ వర్మ లాంటి అవినీతి అవినీతి అధికారుల అడ్డుగోలుగా వ్యవహరించడం విస్మయం కలిగిస్తుందని ఎంపీ ఎంవివి సత్యనారాయణ ప్రయోజనాల కోసం ఇప్పటికే సాయికాంత్ వర్మ టైకూన్ కూడలి వద్ద దగ్గర రహదారిని మూసి ఏకపక్ష వైఖరిని వెల్లడించారని చెప్పారు. ముఠికి వాడలతోపాటు నగర శివారులోని పలు ప్రాంతాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకుల లబ్ధికోసం వందల కోట్ల టీడీఆర్ లను ఆగమేషాల మీద మంజురు చేయంచారని విజయసాయిరెడ్డి బృందంతో చేతులు కలిపి శ్రీలక్ష్మి వంటి వారు జైలుకు వెళ్లి వచ్చినప్పటికి కొందరు అధికారులకు చలనం లేదని ఆయన తెలియజేశారు. విజయసాయిరెడ్డి బినామీగా మారి వందల కోట్లు సంపాదించిన ఎస్ఆర్ షాపింగ్ మాల్ అధినేత గోపీనాథ్ రెడ్డి దస్పల్లా విషయంలో అధికారులను బెదిరిస్తున్నారని గతంలో వున్న ఉమేష్ని తప్పించి గోపీనాథ్రెడ్డి ద్వారానే వ్యవహారాలు చేస్తుండడం గమనార్హం దస్పల్లా భూములు విషయం లో ఇంతకాలం గోడవపడిన యూఎల్సీ సుబ్బరాజు, ముదపాక రామరాజల మధ్య విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి సయోధ్య కుదిర్చడంతో భారీ కుంభకోణానికి తెర లేచిందని తెలిపారు. ఈ భూములు కోర్టు వివాదాల్లో ఉండగా టౌన్సర్వే రికార్డుల్లో రాణిషాహిబా వాద్వాన్ పేరు ఉండగా ఎన్యూర్ ఎస్టేట్స్ పేరిట ప్లాన్ ఇచ్చేందుకు జీవిఎంసీ త్యుత్సాహం చూపడం ఆశ్చర్యాం వ్యక్తం చేసారు.

## జీసస్ ప్రేయర్ ఫెలోషిప్ కాలనీ క్రిస్టమస్ వేడుక




**విశాఖపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

జీసస్ ప్రేయర్ ఫెలోషిప్ లోకల్ క్రిస్టియన్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో కాలనీ క్రిస్టమస్ వేడుకలు ఆదివారం కేఆర్ఎం కాలనీలో ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పాల్గొ న్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మరొక వారం రోజుల్లో రాబేయే క్రిస్టమస్ వేడుకలలో భాగంగా ముందుగా నిర్వహిస్తున్న కాలనీ క్రిస్టమస్ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషం వుందన్నారు ప్రజలకు ఆ యేసు క్రీస్తు ఆశీస్సులు ఎల్లవేళాల ఉండాలని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేగుకల్లో వ్యాఖ్యప్రసంగీకులుగా తాడేపల్లి గూడెంకు చెందిన వెవ్ గాబ్రియేల్ సాల్మన్ వ్యవహరించగా జార్జ్ ముల్లోర్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. వేడుకల్లో సండే స్కూల్ పిల్లలు ప్రదర్శించిన నృత్యప్రదర్శనలు ఆకర్షణగా నిలిచాయి. జీసస్ ప్రేయర్ ఫెలోషిప్ చర్చ్ నిర్వాహకులు మాదే శ్యామల విజయ కుమార్, మదే కృపా పెనుయాల్, సరోజ ప్రవీణ్, ఏపిఐఐసీ డైరెక్టర్ మొల్లి అప్పారావు, వైఎస్సార్సీపీ నాయకులు కందిమల్ల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.





## ఆడారి కిషోర్కుమార్ కుటుంబ సభ్యులతో లోకేష్ ఆత్మీయ సమావేశం

**విశాఖసిటీ డిసెంబర్ 17, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ యువనేత ఆడారి కిషోర్ కుమార్ కు కుటుంబ సభ్యుల తో టిడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆత్మీయ సమావేశం అయ్యారు. యువగళం పాదయాత్ర నాగులా పల్లి దాటి హరిపాలెం రాత్రి బస వద్ద కలిశారు. ఈసందర్భంగా ఆడారి కిషోర్కుమార్ చేస్తున్న ఉద్యమాలకు కుటుంబ సభ్యుల సహకారం అందించడం అభినందనీయం అన్నారు. త్వరలోనే మంచి శుభ వార్త వింటారని తెలిపారు. అత్యంత ప్రతిష్ఠాత్మికంగా చేపట్టిన యువగళం పాదయాత్రకు అనకాపల్లి రోడ్డులో ఆడారి బృందం ఘన స్వాగతం పలికారు.

## పేదోళ్ల భూముల కోట్టేయడానికే జగనన్న భూరక్ష



**విశాఖసిటీ ,డిసెంబర్ 17, ప్రభాతవార్త**

ఇవి యలమంచిలి నియోజకవర్గం తోటాడ వద్ద జగనన్న భూరక్ష పేరుతో సిద్ధంగా ఉన్నహద్దురాళ్ళు, పరిపాలనకంటే స్కిక్కర్లు బొమ్మలకే పెద్దపీట వేసి జగన్రెడ్డి సర్వేరాళ్లను సైతం వదలకుండా వాటిపై తమ పేరు వేసుకున్నాడని నారా లోకేష్ అన్నారు. ఈ మేరకు ఆయన సెల్ఫీ తీసుకొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాస్తవానికి ఆ పథకానికి జగనన్న భూభక్ష అని పేరు పెడితే కరెక్టుగా సరిపోయేదని రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ,బీసిలకు చెందిన పేదలు, ప్రభుత్వ భూములు,ఆలయాల భూములు గుర్తించి వాటిని కొట్టేయడానికి వేసిన మాస్టర్ ప్లాన్ ముందు సర్వే అంటారు అని ఆయన ఎద్దేవాచేశారు.

## గాజువాకలోకి ప్రవేశించిన లోకేష్ 'యువగళం'

**-పల్లా నేతృత్వంలో ఘన స్వాగతం-సేవ్ వైజాగ్ స్టీల్ బ్యానర్లతో సంఘీభావం తెలిపిన ఉక్కు కార్మికులు**

**- భారీ గజమాలలు..బాణసంచా మోతలతో దద్దరిల్లిన స్టీల్ప్లాంట్ పరిసరాలు**

**-యువనేతతో ఫోటో దిగేందుకు పోటీ పడిన మహిళలు, యువకులు,స్థానికులు - జనసందోహం నడుమ పాదయాత్ర**



**గాజువాక , డిసెంబర్17,ప్రభాతవార్త**

400రోజులు....4000 కిమీ.. కుప్పం నుంచి ఇచ్చాపురం వరకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి,యువనేత నారా లోకేష్ చేపట్టిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర పెందుర్తి నియోజకవర్గం దేశపాత్రునిపాలెం మీదుగా స్టీల్ప్లాంట్ గేటు వద్ద గాజువాక అసెంబ్లీ నియోజకవర్గంలోకి ఆదివారం సాయంత్రం ప్రవేశించింది. గాజువాక తెదేపా ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నేతృత్వంలో యువనేతకు అపూర్వ స్వాగతం లభించింది. స్టీల్ప్లాంట్ పరిసరాలు జనంసంద్రంగా మారాయి. సేవ్ వైజాగ్ స్టీల్ప్లాంట్ బ్యానర్లుతో యువనేతకు స్టీల్ ప్లాంట్ కార్మికులు సంఘీభావం తెలిపారు. భారీ గజమాలలు, బాణాసంచా మోతలు, డప్పులు శబ్దాలతో స్టీల్ ప్లాంట్ పరిసరాలు దద్దరిల్లాయి. యువనేతతో పోటోలు దిగేందుకు యువకులు, మహిళలు పోటీపడ్డారు. అనంతరం సెక్టార్ -10బస్టాప్, సెక్టార్-5 కాంప్లెక్స్ మీదుగా సిడబ్లుసి-1 వద్ద విడిది కేంద్ర వద్దకు చేరుకుంది. 225రోజు యువనేత లోకేష్ 17.6కి.మీ.ల పాయాత్ర చేశారు. ఇప్పటివరకు పాదయాత్ర 3119కి.మీ.ల పూర్తియింది. సోమవారం ఉదయం విశాఖ సిడబ్యాసి-1 క్యాంప్ సైట్ వద్ద నుంచి తిరిగి పాదయాత్ర ప్రారంభం కాగా నెహ్రుపార్కు, తెలుగుతల్లి విగ్రహం, దుర్గానగర్, వైజంక్షన్, లయన్స్, హనుమాన్ టెంపుల్, జగ్గుజంక్షన్,కెనరాబ్యాంక్,చినగంట్యాడ, ఎస్ఎఫ్ఎస్ స్కూల్,హనుమాన్ కమ్యూనిటీ, వంటిల్లు, ఓల్డ్గాజువాక, సి.యం.ఆర్.ఆర్కె హాస్పిటల్, పోలీస్ స్టేషన్, టియస్ఆర్అండ్టిబికే, శ్రీనగర్, వడ్లపూడి,కూర్మన్నపాలెం మీదుగా కొనసాగుతూ మద్యలో ప్రజలతో మమేకమవుతూ,ఉక్కునిర్వాసితులతో, పద్మశాలి సామాజిక వర్గంతో, గంగవరం పోర్టు డి.పి ఉద్యోగులతో, ద్విచక్రవాహనదారులతో, శ్రామికులతో, ఆర్మి ఉద్యోగులతో,రైతులతో,స్వర్ణకారులతో, తలసేమియా రోగులతో, లాయర్లతో, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో సమావేశంమై, స్టీల్ప్లాంట్ పరిరక్షణ ప్రతినిధులతో భేటీ, స్థానికులతో మాటామంతీ కలుపుతూ వడ్లపూడి వద్ద భోజన విరామం అనంతరం, గ్రేటర్ విశాఖ శివాజీనగర్ యువగళం పాదయాత్ర ముగింపు, పైలాన్ ఆవిష్కరణ ఉంటుందని మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు.ప్రజలు, తెదేపా అభిమానులు, పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు.



## జగన్ పాలనలో అప్పుల ఆంధ్రప్రదేశ్గా తయారైంది

**- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**



**మునగపాక, డిసెంబర్ 17,ప్రభాతవార్త**

గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సారథ్యంలో రాజధాని ఏర్పాటుతో పాటు ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్గా ప్రయాణించిందని ప్రస్తుత వైసిపి రాక్షసపాలనలో ఆంధ్రప్రదేశ్ అధోగతిపాలయ్యిందని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ దుయ్యబట్టారు. ఆదివారం 225వ రోజు పాదయాత్ర సందర్బంగా మునగపాక మండలంలో గవర్ల అనకాపల్లి, తోటాడ, సిరసపల్లి గ్రామాల మీదుగా అశేష జనవాహిని మధ్య లోకేష్ పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా గవర్ల అనకాపల్లి తోటాడ గ్రామాస్తులు లోకేష్ యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలిపి అనకాపల్లి వెళ్లేందుకు ఎన్హెచ్-5 బైపాస్రోడ్డులో నూకాంబిక ఆర్చ్ వద్ద గత కొన్ని ఏళ్లుగా వాహనదారులు రాకపోకలు సాగించే సమయంలో ప్రమాదాలకు గురయ్యారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం దృష్టికి అధికారులకు పలుమార్లు ఈ సమస్యపై వినతిపత్రం అందచేసి బ్రిడ్జి నిర్మించాలని కోరినప్పటికి ఎటువంటి స్పందనా రాలేదని ఆవేదన వ్యక్తం చేసారు. దేశంప్రభుత్వం అధికారంలోకి వస్తేబ్రిడ్జి నిర్మాణంతోపాటు అనేక భారీ వాహనాలు పరవాడ ఫార్మాకంపెనీల రాకపోకలు సాగిస్తు ఉండడం ల్ల రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని లోకేష్కు వివరించి వినతిపత్రం అందచేసారు.పాదయాత్రలో పలు గ్రామాల రైతులు ఇటీవల సంభవించిన తుఫానుకు పంటలు నష్టపోయాయని అధికారుల తమ బాధలను పెడచెవిని పెట్టినష్టపరిహారం ఇచ్చేందుకు కుంటిశాకులు చెప్తున్నారన్నారు. అధేవిధంగా పలువురు పట్టభద్రులు లోకేష్ను కలిసి తమ ఉద్యోగ ఇబ్బందులను గుర్తించి మీరు అధికారంలోకి వస్తే సకాలంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనికోరారు. ఈ సందర్భంగా లోకేష్ స్పందిస్తు నిరుద్యోగులకు తాము అండగా ఉంటామని తాము అధికారంలోకి వస్తే అంగన్వాడీ, రైతులు, ఉద్యోగాల అభివృద్ధి చేయగా పాలనసాగుతుందన్నారు. ఎవరు అధైర్యంపడవద్దని మూడు నెలల కాల వ్యవధిలోనే తెలుగుదేశంపార్టీ, జనసేనపార్టీల ఉమ్మడి ప్రభుత్వం వస్తుందని తదనంతరం తాము ఇచ్చిన అన్ని హామీలను తు.చ.తప్పకుండా నెరవేరుస్తామని హామి ఇచ్చారు. సైకోజగన్పాలనుప్రతి ఒక్కరు గుర్తించే విధంగా ప్రచారం సాగించి 2024 ఎన్నికల్లో తమ పార్టీకి అఖండా విజయం చేకూర్చాలని కోరారు. ఆయన వెంట అనకాపల్లి జిల్లాపార్టీ అధ్యక్షుడు బుద్ధనాగజగదీష్ , ఎలమంచిలి నియోజకవ్గ టిడిపి ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి సుందరపువిజయ్కుమార్, మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, మండల జనసేనపార్టీ అధ్యక్షులు,టెక్కటి పరశురాం, రాష్ట్రతెలుగుయువత ప్రధానకార్యదర్శి కర్రిసాయికృష్ణ , ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు పెంటకోట విజయ్ తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు , అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## విశాఖలో మాజీ సైనికుల కోసం జాబ్మేళా

**విశాఖసిటీ డిసెంబర్ 17, ప్రభాతవార్త**



డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ రీసెటిల్మెంట్ , మాజీ సైనికుల సంక్షేమశాఖ , రక్షణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఐఎన్ఎస్ శాతవాహనలోని గల గ్రౌండ్లో ఉపాధి జాబ్మేళాను నిర్వహించారు. రీ ఉద్యోగం కోరుకునే మాజీ సైనికులను ఉపాధి ప్రధాతలను ఒకే వేదికపైకి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ , ఒడిశా , తెలంగాణ తమిళనాడు రాష్ట్రాల నుండి మాజీ సైనికుల నుండి విశేష స్పందన లభించింది. జాబ్మేళాలో 30 కంపెనీలు పాల్గొన్నాయి, సైన్యం ,వైమానికి దళం ,నాకాదళం నుండి దాదాపు 1340 మంది మాజీ సైనికులు ఉపాధి కోసం నమోదు చేసుకున్నారు. ఈ జాబ్ మేళా ను డైరెక్టర్ రీజనల్ సెంటర్ కమోడోర్ వివేక్ హోట్టి, శ్రీనివాసరాజు, కన్వీనర్ సిఐఐఏపీ చాప్టర్ చైర్మన్ ఏపి చాప్టర్ ఎస్ఐడిఎమ్ సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధిగా ఏడీజీ, డీఆర్జెడ్ (సౌత్) బ్రిగ్ రోహిత్ మెహతా పాల్గొన్నారు.




## అలరించిన వినోద వల్లరి

**విశాఖసిటీ , డిసెంబర్ 17, ప్రభాతవార్త**

విశాలాంధ్ర విశాఖ 22వ పుస్తక మహోత్సవ ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం జరిగిన క్రియేటీవ్ క్లబ్ కామెడీ క్లబ్ వారి వినోద వల్లరి అలరించింది. విశాలాంధ్ర పుస్తక మహోత్సవ ముగింపు సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం వినోద వల్లరి అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది. హాస్యరత్న వేముల భాస్కరచారి, కుమారి మల్లిక, తాళాభక్తులు లక్ష్మీప్రసాద్, సరగడ చిన్నరెడ్డి, పద్ద గర్లచే చేసిన కామెడి స్కేట్స్, జోక్స్, పేరడీ సాంగ్స్ జానపద గీతాలు అలరించాయి.

## కామ్రేడ్ శారద 19వ వర్ధంతి సభ




**విశాఖసిటీ, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

కామ్రేడ్ డి.శారద 19వ వర్ధంతి సభ కంచరపాలెం కార్యాలయంలో నిర్వహించారు. శారద చిత్రపటానికి బొట్టా.ఈశ్వరమ్మకె.అనురాధ పూలదండ వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ఐద్వా విశాఖ జిల్లా అధ్యక్షులు బి.పద్మ మాట్లాడుతూ విశాఖ జిల్లాలో మహిళా ఉద్యమాన్ని శ్రామిక మహిళ ఉద్యమాన్ని ఏర్పాటు చేయటంలో శారద కీలకమైన పాత్ర పోషించారని తెలిపారు. శారవిద్యార్థి దశ నుంచే ఉద్యమాల్లో పాల్గొన్నారు. కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టి పెరిఇన ఆమె జీవితాంతం నిరాడంబరంగా ఆదర్శ కమ్యూనిస్టుగా చివరి వరకు ఆచరించారని తెలిపారు. కార్యక్రమంలో న్యాయ సలహా కేంద్రం బాద్యులు కె.అనురాధ, మాజీ కార్పొరేటర్, బొట్టా.ఈశ్వరమ్మ, సీఐటియు అధ్యక్ష, కార్యదర్శులు బి.సింహాచలం, ఓ అప్పారావు, పి.శారద,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జీకేవీధిలో వైసీపీ నాయకులతో ఎమ్మెల్యే నేడు అత్యవసర సమావేశం

### వైసీపీ నేతలందరూ తప్పనిసరిగా హాజరవ్వాలి : అల్లూరి జిల్లా వైసీపీ ఎస్టీసెల్ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్



గూడెంకొత్తవీధి,డిసెంబర్ 17 ప్రభాతవార్త

ఈనెల 21న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చింతపల్లి పర్యటన నేపథ్యంలో వైఎస్సార్సీపి నాయకులతో పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి నేడు అత్యావసర సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ అన్నారు. పార్టీ శ్రేణులంతా తప్పనిసరిగా హాజరవ్వాలని మండల కేంద్రంలో కళ్యాణ మండపం వద్ద సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి జడ్పిటిసి, ఎంపీపీ,వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, సభ్యులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని బొబ్బిలి లక్ష్మణ్ తెలిపారు. అదేవిధంగా 21న ముఖ్యమంత్రి చింతపల్లి పర్యటన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## నాయీ బ్రాహ్మణ సామాజిక వర్గీయుల అభ్యున్నతికి కృషి

### అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ దోమడ సుందర రావు



పాయకరావుపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

నాయీ బ్రాహ్మణ సామాజిక వర్గీయుల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ దోమాడ సుందరరావు భరోసా ఇచ్చారు. విశాఖ జిల్లా శాఖ శ్రీ సద్గురు త్యాగరాజ నాయీ బ్రాహ్మణ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, స్టీల్ డివిజన్ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘాల సంయుక్త నిర్వహణలో ఆదివారం జరిగిన కార్తీక మాస వన సమారాధన మహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆత్మీయ అభిమాని అన్నవరం దేవస్థానం డైరెక్టర్ దోమాడ సుందరరావు, గౌరీ పార్వతి దంపతులను జిల్లా నాయీ బ్రాహ్మణ ఎంప్లాయిస్ అసోసియేషన్, స్టీల్‌ప్లాంట్ డివిజన్ రాష్ట్ర సాంస్కృతిక సంక్షేమ సంఘాల ప్రతినిధులు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ దోమాడ సుందర్రావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయీ బ్రాహ్మణ సామాజిక వర్గీయుల సంక్షేమానికి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల కృషి ప్రశంసనీయమన్నారు. ఇంకా రాష్ట్రంలో అట్టడుగున ఉన్న నాయీ బ్రాహ్మణ సామాజిక వర్గీయుల అభ్యున్నతికి ఆయా జిల్లా శాఖల సంక్షేమ సంఘాలు మార్గదర్శకులుగా వ్యవరిస్తూ వారిని ఉన్నత స్థితికి తీసుకెళ్ళేందుకు కృషి చేయాలని అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ సుందర రావు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ ఎంప్లాయిస్, స్టీల్‌ప్లాంట్ డివిజన్ సాంస్కృతిక ఉమ్మడి సంక్షేమ సంఘాల నాయకులు తుమ్మిడి రాంకుమార్, గుంటుపల్లి ఉమామహేశ్వరరావు, తణుకు సీతారామయ్య, తణుకు దివాకర్, ఉండవల్లి శ్రీనివాసరావు, రాయవరపు రామకృష్ణ, పాతూరి సత్యక్రిష్ణ, రాజాపు అప్పారావు వడ్లపూడి రమణ, శ్రీదేవి కోరుకొల్లు, కాకినాడకు చెందిన లిబర్టీ నాగేశ్వరరావు సహా నాయి బ్రాహ్మణ ఉమ్మడి సంక్షేమ సంఘాల ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## టిడిపిలో అయ్యన్న ఎప్పుడు హీరోనే ... మీకు తెలియకపోతే తెలుసుకోండి...

### మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి



నక్కపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

టిడిపిలో అయ్యన్నపాత్రుడు క్రమశిక్షణ కలిగిన నాయకుడని ఎప్పుడు హీరో అని ఆయన చూసి భయపడి కొంతమంది వైకాపా నాయకులు మతిభ్రమించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక విలేకరులతో వెంకటేష్ మాట్లాడుతూ టిడిపిలో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు జీరో అని మాట్లాడడం సరైనది కాదని, ఆయన రాజకీయ చరిత్ర ఏంటో ఆయన పోరాటాలు ఏంటో ఉత్తరాంధ్రలో ఆయనకు టైగర్ అనే పదం ఎందుకు వచ్చిందో తెలుసుకుని మాట్లాడితే మంచిదని, ఇప్పుడు.. ఎప్పుడు.. ఏనాటికైనా అయ్యన్న హీరో అని అన్నారు. అవినీతిని ఎదిరించడంలో ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై పోరాటంలో ముందుండి నడిపించే నాయకుడని ఆయనకున్న ప్రజాదరణ చూడలేక లేనిపోని మాటలు పలుకుతున్న వైకాపా నాయకులు పూర్తిస్థాయిలో తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. 1983 నుంచి అయ్యన్నపాత్రుడు ఉమ్మడి రాష్ట్రంలో, ప్రస్తుత రాష్ట్రంలో టైగర్‌గానే వెలిగారని అన్నారు. వైకాపా నాయకులు అయ్యన్నపాత్రుని విమర్శించేందుకు సరిపోరని వెంకటేష్ అన్నారు. మూడు నెలలు ఆగండి టిడిపి సత్తా ఏంటో తెలుసుకుంటారని, యువ గళం పాయకరావుపేట నియోజకవర్గంలో అనితమ్మ నాయకత్వంలో విజయవంతం అయిందని ఆ పాదయాత్ర పై కూడా వైకాపా నాయకులు, స్థానిక శాసనసభ్యులు మాట్లాడటం దారుణంగా ఉందన్నారు. లోకేష్ సభకు స్వచ్ఛందంగా వచ్చిన ప్రజలను చూసి ఓర్వలేక మాట్లాడుతున్నారని నిజాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి విజయం సాధిస్తుందని దానికి నిదర్శనం యువ గళం పాదయాత్రకు వచ్చిన ఆదరణ అన్నారు. తాతలు, తండ్రుల నుండి సంపాదించుకున్న భూములకు వారి ఫోటోలు ఉండాలి కానీ ముఖ్యమంత్రి ఫోటో ఉండడం దారుణం అని ఇటువంటి సంస్కృతిని తీసుకొచ్చింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈనాటి వైఎస్ఆర్ ప్రభుత్వాన్ని అన్నారు. చివరికి స్కూల్ పిల్లలకు ఇచ్చిన స్కాక్స్ పై కూడా ముఖ్యమంత్రి ఫోటో ఉండడం దారుణం అన్నారు. ఈ సంస్కృతిని మీరు తీసుకొచ్చి టిడిపి విమర్శించడం ఎంతవరకు న్యాయం అని ప్రశ్నించారు. వైయస్ఆర్ ప్రభుత్వం ఉద్యోగ వర్గాలతో పాటు ఏ వర్గం కూడా సంతోషంగా లేదని సకాలంలో జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు మీసాల ఉమామహేశ్వరరావు, అడ్డూరి లోవ రాజు, అల్లాడ తాతారావు, సీనియర్ టిడిపి నాయకులు అల్లాడ రాము, నాగిరెడ్డి వెంకటరమణ కొప్పిశెట్టి వీరబాబు, అడ్డూరి భూషణం, పచ్చిపులుసు నాగేశ్వరరావు తదితరులున్నారు.

## అనితమ్మ రాబోయే కాలంలో ఉన్నత స్థానంలో చూస్తాం....

### యువగళం విజయవంతంపై అనితకు అభినందనలు... ముగింపు సభను జయప్రదం చేద్దాం... కార్యకర్తలకు పిలుపునిచ్చిన బుద్ధ వెంకన్న..



నక్కపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పాయక రావుపేట మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనితకు భవిష్యత్తులో ఉన్నత స్థానంలో చూడబోతున్నామని అది ఎంతోకాలం లేదని కొద్ది నెలలోనే చూస్తామని టిడిపి జాతీయ పార్టీ అధికార ప్రతినిధి ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న అన్నారు. నక్కపల్లి అనితమ్మ ఇంటి వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన నియోజకవర్గ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వెంకన్న మాట్లాడుతూ లోకేష్ యువ గళం పాదయాత్ర పాయకరావుపేటలో జరిగిన తీరు ఉమ్మడి జిల్లాలోని ఒక చరిత్రగా నిలిచిందని అన్ని చోట్ల నుంచి అటువంటి ఆదరణ వచ్చిందని ఆ జన సమూహం పాయకరావుపేటలో టిడిపి విజయం సాధించడానికి మార్గం కనిపిస్తుందని, ఆ విధంగా కృషి చేసిన ప్రతి కార్యకర్తకు నాయకులకు మహిళలకు ప్రధానంగా అనితమ్మకు రాష్ట్ర పార్టీ తరఫున ప్రత్యేక అభినందనలు అన్నారు. ఇదే స్ఫూర్తి ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 20న విజయవంతంగా యువగళం పాదయాత్ర ముగింపు జరగనున్నదని ఆ సభను జయప్రదం చేయాల్సిన బాధ్యత వేలాదిగా తరలి వెళ్లే కార్యకర్తలు అందరి పైన ఉందని అన్నారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబు లోకేష్ పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజలందరూ కోరుకునే ప్రభుత్వం రానున్నదని రాష్ట్ర వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించాలని ఉందని బుద్ధ వెంకన్న అన్నారు. విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి వద్ద జరిగే సభకు అనితమ్మ నాయకత్వంలో వేలాదిగా కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఈ ముగింపు సభ విజయ వంతం పై నియోజకవర్గ పరిశీలకులు రాష్ట్ర పార్టీ నాయకులు బదేటి చంటితో పాటు బుద్ధ వెంకన్న అనితమ్మ సమక్షంలో గ్రామాల వారీగా చర్చించారు. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, రాష్ట్ర పార్టీ నాయకులు వినోద్ రాజు, నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా మండల పార్టీ నాయకులు కురం దాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు సిహెచ్ఆర్ఎస్ఎన్ రాజు (పెంకుల రాజు), గింజల లక్ష్మణరావు, గుర్రం రామకృష్ణ, పెద్దిరెడ్డి చిట్టిబాబు, పెద్దిరెడ్డి శ్రీను రమాకుమారి గోసల చిన్న తాతారావు, గోసల శ్రీకాంత్, రాగిణి వెంకటరమణ, గొణగాల రామకృష్ణ, కోన అప్పలరాజు, కాశీ విశ్వనాథ్ అయినంపూడి అప్పలరాజు, పళ్ళ రాంబాబు, గింజల శ్రీను, కొండ్ర కాసులు, నాగరాజు, జానకి శ్రీను, అల్లాడ తాతారావు, మీసాల ఉమామహేశ్వరరావు, అల్లు నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.



నక్కపల్లి మండలంలో ఆదివారం టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత నాయకత్వంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఎమ్మెల్సీ పార్టీ రాష్ట్ర నాయకులు బుద్ధ వెంకన్న మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎంపిటిసి యాదవ సంఘం నాయకుడు గొణగాల రామకృష్ణ ఉన్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త

## బుద్ధ వెంకన్న కలిసిన టిడిపి నాయకులు...



నక్కపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

నక్కపల్లిలో జరిగిన టిడిపి కార్యకర్తల నియోజకవర్గ స్థాయి సమావేశానికి వచ్చిన జాతీయ పార్టీ అధికార ప్రతినిధి ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో పలువురు టిడిపి కార్యకర్తలు నాయకులు కలిశారు. ఆయన కలిసిన వారిలో అయినంపూడి అప్పలరాజు, పళ్ళ రాంబాబు, ధారబాల బుజ్జి, నాగరాజు, అల్లాడ తాతారావు సన్యాసిరావు, కొప్పిశెట్టి వీరబాబు, అడ్డూరు లోవ రాజు, నాగిరెడ్డి వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించుకుంటే నిరవధిక సమ్మెకు వెళ్తాం



అరకులోయ, డిసెంబర్ 17, ప్రభాతవార్త

ఐటీడీఏ పరిధిలో ఉన్న పద్మాపురం గార్డెన్, మ్యూజియం, కొత్తవలస హెచ్ఎన్‌టిసి కార్మికులు ఎదుర్కొంటున్న న్యాయమైన డిమాండ్లు ను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఐటీడీఏ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు ఒక్కరోజు పాటు విధులను బహిష్కరించి, మెరుపు సమ్మె ను చేపట్టి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత కొంతకాలంగా సమస్యల పరిష్కరించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిని, జిల్లా కలెక్టర్‌ని విన్నవించినా ఫలితం లేకపోయిందని, అందుకే అధికారులకి ముందస్తు సమాచారం ఇచ్చి, కార్మికులు ఒకరోజు పాటు విదు లను బహిష్కరించి మెరుపు సమ్మెకు దిగినట్లు తెలిపారు. ఐటిడిఏ పద్మాపురం ఉద్యానవన కేంద్రం ద్వారా కోట్లాది రూపాయలు ఆదాయం వస్తున్నా కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని, ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించకపోవడం దుర్మార్గమని తెలిపారు. ఐటిడిఏ లో పనిచేస్తున్న కార్మికులందరికీ కలెక్టర్ గెజిట్ జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పద్మాపురం గార్డెన్ లో 2010, 2011 సంవత్సరంలో పిఎఫ్ పేరుతో కార్మిక వేతనాల్లో 12 శాతం కోత విధించి, పిఎఫ్ ఆఫీస్ కి చెల్లించలేదని ఆ డబ్బులు ఏమయ్యాయో చెప్పడం లేదని తెలిపారు. తక్షణం ఆ డబ్బులు కార్మికులకు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్నారు. తక్షణమే కార్మికుల సమస్యలును పరిష్కరించాలని లేకుంటే నిరవదిక సమ్మెకు వెళ్లడానికి కార్మికులంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాగా కార్మికుల ఉద్యమానికి ప్రజా సంఘాలు తమ మద్దతును తెలియజేశారు. ఐటిడిఏ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, దాడి రాజు, డుంబు, కమిటీ సభ్యులు రాంబాబు, బాబు, చిట్టి బాబు తులసమ్మ పాల్గొన్నారు.

## ఏపీటిఎఫ్ అల్లూరి జిల్లా శాఖ నూతన అధ్యక్షులుగా జగన్ మోహన్



అరకలోయ డిసెంబర్ 17, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అల్లూరి సీతారామరాజు జిల్లా శాఖ నూతన అధ్యక్షులుగా రావుల జగన్ మోహన్ ఎంపికయ్యారు. ఆదివారం అరకలోయలో ఏపిటిఎఫ్ఏఎస్ఆర్ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ అల్లూరి సీతారామరాజు జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఎంపికైంది. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా జగన్‌మోహన్ ఎంపిక కాగా, కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా కొర్రా ధనుర్జయ్, ఉపాధ్యక్షులుగా పి కొండమ్మ, అర్ నాగేశ్వర రావు, ఎ శ్యామ్ సుందర్, డి శశికుమార్ లు ఎంపికయ్యారు. అదే విధంగా జిల్లా కార్యదర్శిలుగా డి సన్యాసి రావు, బి చిన్నారావు, వి రామారావు, జి మురళి కృష్ణ, ఎస్.శాంతకుమారిలు ఎంపికయ్యారు. అలాగే జిల్లా కార్య వర్గ సభ్యులుగా కె సునీత, పి గణపతి, ఆర్ వెంకటేశ్వర్లు, జోనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శిలుగా బి గంగరాజు (చింతపల్లి), జి కామేష్ (పాడేరు) కె.ధర్మ రాయ్ (అరకు) లు ఎన్నుకోబడ్డారు. కాగా ఎన్నికల అధికారిగా ఏ పి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె భానుమూర్తి వ్యవహరించారు. ఈ ఎన్నికలు సీనియర్ ఏపిటిఎఫ్ నాయకులు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్‌బిఎల్ స్వామి, బి అచ్చి బాబు, పూర్వ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు జి సత్యనారాయణ సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్య క్రమం లో రాష్ట్ర ప్రధాకార్యదర్శి భానుమూర్తి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

## ఆర్ఆర్ రిసార్ట్స్ ఆధ్వర్యంలో 2 వేల మంది పేదలకు రగ్గులు పంపిణీ

### స్వర్గీయ రాజశేఖర్ జ్ఞాపకార్థం గిరిజన గ్రామాల్లో రత్నరాజు చేతుల మీదగా అందజేత



అరకులోయ, డిసెంబర్ 17, ప్రభాతవార్త

విశాఖపట్నం పరిసర ప్రాంతాలతో పాటు, అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకులోయ నియోజకవర్గ పరిధిలోనిపలు గిరిజన గ్రామాల్లో గత రెండు రోజులుగా స్థానిక ఆర్ఆర్ రిసార్ట్స్ అధినేత డాక్టర్ రత్నరాజు తమ్ముడు స్వర్గీయ రాజశేఖర్ జ్ఞాపకార్థం సుమారు 2 వేల మంది పేదలకు రగ్గుల పంపిణీ చేశారు. దీనిలో భాగంగా ఆర్.ఆర్ రిసార్ట్స్ అధినేత డాక్టర్ రత్నరాజు పొలమర శెట్టి గిరిజన గ్రామాలు సందర్శించి అక్కడి గిరిజనులకు రగ్గులను పంపిణీ చేశారు. అలాగే ఎటువంటి ఆధారం లేక రోడ్డు పక్కన నివసిస్తున్న పేదవారికి కూడా రత్నరాజు రగ్గులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ రత్నరాజు మాట్లాడుతూ తన తమ్ముడు స్వర్గీయ రాజశేఖర్ జ్ఞాపకార్థం పేదలకు చలికాలం ను దృష్టిలో పెట్టుకొని రగ్గులను పంపిణీ చేసినట్లు తెలిపారు. వచ్చే ఏడాది కూడా ఇటువంటి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అలాగే నిజ జీవితంలో కూడా తాను సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు చేస్తే పేదల ఆకలి తీరుతుందని అన్నారు. వ్యాపారంలో అభివృద్ధి చెందుతున్నప్పుడు సమాజం కోసం ఎల్లప్పుడూ మనం ఏదోకటి చేస్తూ వుంటే అది అందరికి మంచి చేస్తుందని నమ్మి ఇలాంటి కార్యక్రమాలు తరచూ చేయడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కై లిమిట్స్ అధినేత పోలమరశెట్టి సురేష్, కేపీవీ అసోసియేట్స్ అధినేత కేపీ బెహరా, ఐటీసి కమ్యూనిటీ, ఆసరా, ఆర్ టీమ్ ఫ్రీడమ్ ఫ్యామిలీ సభ్యులు పాల్గొన్నారు.

## మలేరియా నివారణకు చర్యలు చేపట్టండి : జడ్పిటిసి శెట్టి రోషిణి



అరకులోయ, డిసెంబర్ 17, ప్రభాతవార్త

అరకులోయ మండలం పెదలబుడు మేజర్ పంచాయతీ పరిధిలోకి వచ్చే శరభ గుడ గ్రామంలో ఇటీవల కాలంలో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రభలుతున్నాయని, తక్షణమే వాటి నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలని మండల జెడ్పిటిసి సభ్యురాలు శెట్టి రోషిణి అన్నారు. ఆదివారం శరభగుడ కాలనీని సందర్శించిన ఆమె అక్కడ నెలకొన్న పరిస్థితులపై ఆరా తీశారు. జడ్పిటిసి మాట్లాడుతూ వ్యాధుల ప్రబలకుండా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని సూచించారు. ముందస్తు చర్యల భాగంగా బ్లీచింగ్ జల్లి, స్ప్రేయింగ్ చేయాలన్నారు. అలాగే వ్యాధులు బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని చెప్పారు.

## టూరిజం కార్మికుల సమస్యలపై స్పందించిన ప్రభుత్వం

### 5గురు సభ్యులతో కమిటీ నియామకం



అరకులోయ, డిసెంబర్ 17, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని టూరిజం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కారానికి చర్యలు మొదలుపెట్టింది. దీనిలో భాగంగా ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. టూరిజం కార్మికులు తమ సమస్యల పరిష్కారం కొరకు గత నెలలో సమ్మె చేపట్టిన సంగతి విధితమే. జిసిసి చైర్మన్ శోభ స్వాతిరాణి ఆధ్వర్యంలో టూరిజం యూనియన్ నాయకులు గంగరాజు, ఆర్ ఆర్ వి నరసింహ, రాము, సోమేశ్వరరావు తదితరుల బృందం పర్యాటక శాఖ మంత్రి రోజా, ప్రత్యేక చీఫ్ సెక్రటరీ రజిత్ భార్గవ్‌లను కలుసుకొని తమ సమస్యలను వివరించారు. దీనికి మంత్రి రోజా, ప్రత్యేక చీఫ్ సెక్రటరీ రజిత భార్గవ్‌లు సానికూలంగా స్పందించి పరిష్కారం దిశగా చర్యలు ప్రారంభించారని ఆదివారం టూజన్ సంఘం నాయకులు విలేకరులకు తెలిపారు. దీనిలో భాగంగా ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసారని, కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి నివేదికను అందజేయాలని ఆదేశించినట్లు వారు తెలియజేశారు. కార్మికుల సమస్యల పరిస్కారంకు మంత్రి రోజా, స్పెషల్ సెక్రెటరీ ప్రత్యేక చొరవ చూపినందుకు, అలాగే సమస్యల పరిష్కారానికి ముందుకొచ్చిన జిసిసి చైర్మన్ శోభ స్వాతిరాణికి ఈ సందర్భంగా సంఘం నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మారకపోతే..అరదండాలే..!

### రౌడీ షీటర్లకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ కౌన్సిలింగ్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నింతరం దృష్టి సారించా నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ ఆదేశాల మేరకు పోలీసులు అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ నేపథ్యంలో రౌడీ షీటర్లు, వైట్ కాలర్, సస్పెక్టెడ్ నేరస్థుల కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకొంటున్నారు. ప్రతీ వారం పోలీస్ స్టేషన్లకు రౌడీ షీటర్లను రప్పించి క్లాస్ పీకుతున్నారు. అందులో భాగంగా ఆదివారం నగర పరిధిలోని రౌడీషీటర్లకు సంభందిత పోలీస్ స్టేషన్లలో కౌన్సిలింగ్ నిర్వహించారు. తాజాగా సీపీ రవిశంకర్ ,ఎస్బీ ఏడిసిపి నాగేంద్రుడు ఆదేశాల మేరకు సిటీ టాస్క్ ఫోర్స్ ఏసీపీ త్రినాధరావు రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సిటీ పరిధిలో జోన్-1 పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న రౌడీ పీటర్లకు, జోన్-2 పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న యాక్టివ్ రౌడీ పీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలింగ్‌లో ఏసీపీ త్రినాథ్ రావు రౌడీ పీటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మంచి నడవడిక కలిగి వుండాలని, ఎవరు ఎటువంటి సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడ రాదు అని, ఎవరైనా రౌడీ పీటర్ల కౌన్సిలింగ్ లకు హాజరు కాకుండా నేరాలకు పాల్పడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.

## ఐటీడీఏ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి

### ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్



అరకులోయ, డిసెంబర్ 17, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటీడీఏ పరిధిలో ఉన్న పద్మాపురం గార్డెన్, గిరిజన మ్యూజియం, కొత్తవలస హెచ్ఎన్‌టిసి, చింతపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రంలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న న్యాయమైన డిమాండ్లును తక్షణమే పరిష్కారం చెయ్యాలని ఐటీడీఏ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆదివారం గిరిజన మ్యూజియం, పద్మాపురం గార్డెన్ ఎదుట కార్మికులు విధులు బహిష్కరించి ఒక్కరోజు మెరుపు సమ్మె నిర్వహించారు. ఈ మెరుపు సమ్మె చేస్తున్న కార్మికులకు ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేసింది. దీనిలో భాగంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్ మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలో పనిచేస్తున్న ఆదివాసి కార్మికుల సమస్యల పరిష్కరం చేయాలని జిల్లా కలెక్టర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని అనేకమార్లు విన్నవించినా ఆదివాసి కార్మికుల సమస్యలు పరిష్కారం చేయలేదనీ, ఐటిడిఏ పద్మాపురం గార్డెన్, గిరిజన మ్యూజియంలో కోట్లాది రూపాయలు ఆదాయం వస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని, ఈఎస్ఐ పిఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించకపోవడం దుర్మార్గమని, ఐటిడిలో పరిదిలో పనిచేస్తున్న కార్మికులందరికీ కలెక్టర్ గెజిట్ జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. పద్మపురం గార్డెన్ లో 2010, 2011 సంవత్సరంలో పిఎఫ్ పేరుతో కార్మిక వేతనాల్లో 12 శాతం కోత విధించి పిఎఫ్ ఆఫీస్‌కి చెల్లించలేదని ఆ డబ్బులు ఏమయ్యాయో చెప్పడం లేదని తెలిపారు తక్షణం ఆ డబ్బులు కార్మికులకు ఖాతాల్లో వేయాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కరించాలని ఐటీడీఏ కార్మికుల చేస్తున్న పోరాటానికి ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి సీతా రామరాజు జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని వారి పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొంటుందని తెలిపారు. ఐటిడిఏ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, దాడి రాజు, డొంబు, నాయకులు రాంబాబు, బాబు, చిట్టి బాబు తులసమ్మ, బురుంద, మాలతీ, శ్రీరామ్,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గౌరీ పరమేశ్వరుల అనుపు మహోత్సవం



గాజువాక, డిసెంబర్ 17, ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 60 వ వార్డు పరిధి ఇందిరా కాలనీ అశోక్ నగర్‌లో కొలువై ఉన్న శ్రీ గౌరీ పరమేశ్వరుల అనుపు కార్యక్రమం శనివారం వైభవంగా నిర్వహించారు. గౌరీ పరమేశ్వరుల సంఘ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అధ్యక్షులు సరగడం పత్నిరావు పాల్గొని వివిధ కార్యక్రమాలను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పశ్చిమ నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జరగడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. గౌరవఅతిధి మల్కాపురం లా అండ్ ఆర్డర్ సిఐ జీడి బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు సజావుగా సాగేందుకు యువత సహకరించాలని కోరారు. అనంతరం ఆలయ గౌరవ అధ్యక్షులు పత్ని రావు మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గత నెల రోజుల నుంచి జరుగుతున్న ఈ మహోత్సవాలు విజయవంతంగా ముగుస్తున్నాయని ఈ మహోత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దీనికి స్థానిక మల్కాపురం సిఐ జిడి బాబుతో పాటు సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



గాజువాక, డిసెంబర్ 17,ప్రభాతవార్త

గాజువాక పాతకర్నవానిపాలెం రామాలయం దరి సామాజిక భవనంలో కేఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో ఆదివారం 200 మంది పేదలకు ఉచితంగా మెగా వైద్య శిబిరం నిర్వహించారు. మెడికవర్ హాస్పటల్ నుండి వచ్చిన డాక్టర్ సాయి ఆధ్వర్యంలో ఇసిజి,బిపి, సుగర్,కేన్సర్ టెస్టు,కంటి,దంత, వినికిడి పరీక్షలు చేసి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేసామని నరసింగరావు అన్నారు. 22 మందికి కంటి ఆపరేషన్ అవసరమవుతుందని అన్నారు. అదికూడా ఉచితంగా చేసి మందులు ఇస్తామని అన్నారు. స్ఫూర్తి హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సంస్థ వ్యవస్థాపకులు బివిఎన్ సాగర్, కంటి వైద్యపరీక్షలు చేసిన జే.రవికుమార్,జే.సుదా, ఆడియోలజిస్ట్ రమేష్ రెడ్డి, అంకిల్ల, పి.సత్యసునీల్, మెడికవర్ హాస్పటల్ టిఎల్ కే.శివకుమార్,నర్సులు రమ్య,రాధ,పావని,ధంత పరీక్షలు చేసిన కుమార్ రాజాలను అభినందించారు. మెడికవర్ హాస్పటల్ యాజమాన్యానికి స్ఫూర్తి హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సంస్థ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోని ఇరవై వార్డుల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ ప్రవేశ పెట్టిన ఆయుస్మాన్ భారత్ ఐదు లక్షల రూపాయల ఉచిత వైద్య సదుపాయం కార్డులు పంపిణీ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కోకన్వీనర్ సోంబాబు,బాటా శ్రీను,రోహిణి,శశిధరన్ పిళ్లై,సిరసపల్లి అప్పారావు ,సురేష్,రంజిత్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌ను కలిసిన గీతం అధినేత శ్రీభరత్, మజ్జి మాలినాయుడు



గాజువాక, డిసెంబర్ 17,ప్రభాతవార్త

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విశాఖస్టీల్ప్లాంట్‌కు చేరుకున్న నేపథ్యంలో నారాలోకేష్ ను గీతం విద్యాసంస్థల అధినేత శ్రీభరత్, విశాఖ పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 62వార్డ్ అధ్యక్షులు మజ్జి మాలినాయుడు కలిసి సంఘీభావం తెలిపారు. పలు ప్రజా సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే తెదేపా జనసేన కూటమి ప్రభుత్వం రాబోతున్నదని, ప్రతీ సమస్య పరిష్కరానికి కృషి చేస్తామని లోకేష్ హామీ ఇచ్చినట్లు మాలి నాయుడు తెలిపారు.

## ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు .. తిరు వీధులలో దేవదేవుడు



మాడుగుల, డిసెంబరు 17, ప్రభాతవార్త

మాడుగులలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శనివారం అర్ధరాత్రి 12 గంటల 34 నిమిషాలకు దేవాలయాలలో జై గంటల మోగించి నెల గంట అనబడే ధనుర్మాసానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాడుగులలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి పార్థసారథి స్వామి సీతారామస్వామి వేణుగోపాలస్వామి జగన్నాథ స్వామి రామాలయం తదితర ఆలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభించారు. అనేకమంది భక్తులు ఆ దేవదేవుని దర్శించుకున్నారు. అలాగే కేజీ పురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూడా ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభించారు. అలాగే తిరువీధి ఉత్సవాలు కూడా ప్రారంభించారు. అయితే ఆర్థిక భారంతో దేవాదాయశాఖ ఈ తిరువీధి ఉత్సవాలకు దూరంగా ఉండడంతో గత రెండు సంవత్సరాల నుంచి ఆలయ ఉత్సవ కమిటీ వారు దాతలు ముందుకు వచ్చి రోజుకొకరు చొప్పున సహాయం అందిస్తూ తిరు వీధి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఆలయ నిర్వహణ బాధ్యతలు తీసుకున్న దేవదాయ శాఖ ముందుకు వచ్చి తగు సహకారం అందించాలని భక్తులు కోరుతున్నారు.

## యువగళం ముగింపు సభకు అత్యధిక సంఖ్యలో తరలిరండి



మాడుగుల, డిసెంబర్ 17, ప్రభాతవార్త

ఈనెల 20న విజయనగరం జిల్లాలో జరగనున్న నారా లోకేష్ ఇవ్వగలం ముగింపు సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం మాడుగుల మండలం జమ్మదేవిపేట గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.నారా లోకేష్ యువగలం ముగింపు సభ 20వ విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో నిర్వహించనున్నారని చెప్పారు. ఈ సభకు కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నందమూరి బాలకృష్ణ, జనసేన నాయకులు హాజరవుతారు అన్నారు. ఈ నేపథ్యంలో ముగింపు సభకి మాడుగుల నియోజకవర్గం నుంచి 5000 మందినీ సమీకరించి సభలో పాల్గొంటామన్నారు. ఈ సమావేశంలో చీడికాడ మండల పార్టీ అధ్యక్షులు పోతల చిన్నం నాయుడు, మాజీ సీడీసీ చైర్మన్ మజ్జి తాత బాబు, మాజీ బీసీ సెల్ అధ్యక్షులు లెక్కల కాసుబాబు, సర్పంచ్ సుంకరి సన్యాసి నాయుడు, ఎంపీటీసీ పైల ముత్యాల నాయుడు,మండల యూత్ అధ్యక్షులు వడ్డీ రాజకుమార్, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మరువడ ఈశ్వర్రావు,మాజీ సర్పంచ్ కోరుకొండ రాజుబాబు,మాజీ ఎంపీటీసీ చక్రవర్తి,బీమేష్, నారాయణరావు, కోన చంటి,ఢిల్లీ నానాజీ,కొండలరావు, నారాయణ స్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన మేలుకొలుపు



మాడుగుల డిసెంబర్ 17, ప్రభాతవార్త

ధనుర్మాసం ప్రారంభమైన సందర్భంగా ఆదివారం నుంచి మాడుగులలో శ్రీ కోదండరామ భక్తబృందం ఆధ్వర్యంలో మేలుకొలుపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతిరోజు తెల్లవారు జామున నాలుగున్నర గంటలకు మేలుకొలుపు ప్రారంభించి పురవీధులలో భక్తులు తిరుగుతూ దైవ నామస్మరణ, భజనలు చేస్తూ ఆ దేవదేవుని మేలుకొలుపుతారు. అలాగే ఈ మేలుకొలుపు ద్వారా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడి ప్రజలలో కూడా భక్తి భావన పెంపొందించాలని నిర్ణయించారు. కాబట్టి పుర ప్రజలందరూ ఈ ధనుర్మాసంలో ప్రతిరోజు మేలుకొలుపు కార్యక్రమానికి హాజరై భగవంతుని స్మరించుకోవాలని కోరుతున్నారు.

## అంగన్వాడీలు బానిసలు కాదు... సేవకులు : మాజీ ఎమ్మెల్యే

శృంగవరపుకోట, డిసెంబర్ 17, ప్రభాతవార్త



అంగన్వాడీలను బానిసలుగా కాదు సేవకులుగా గుర్తించాలని మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ప్రభాతవార్తతో మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత ఐదు రోజులుగా అంగన్వాడీలు న్యాయ బద్ధంగా సమ్మె చేస్తున్నా వైసిపి ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం సిగ్గు చేటని ఆమె ఆరోపించారు. అంగన్వాడీల సమ్యలకు పరిష్కారం చూపించకపోయి అంగన్వాడీ కేంద్రాల తాళాలను పగలుకొట్టి తెరవాలని సచివాలయం సిబ్బందికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం ఇది అన్యాయమని తెలిపారు. అంతేకాకుండా సమ్మె విరమించకపోతే ఉన్న వర్కర్లందరిని తొలగించి కొత్తవారిని పట్టుకుంటామని ప్రభుత్వం మరోపక్క అంగన్వాడీలపై బెదిరింపు చర్యలకు పాల్పడుతుందని ఇది ఎంతవరకు సమంజసమని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో అంగన్వాడీ వేతనాలు అదనంగా ఇస్తామని హామీలు ఇచ్చి ఇప్పుడు హామీలు నెరవేర్చకపోవడం దారుణమన్నారు. అంగన్వాడీల పట్ల వివక్షత చూపడం తగదన్నారు. అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేకపోతే అంగన్వాడీల సమ్మెకు టీడీపీ పార్టీ అండగా ఉంటూ పోరాటం ఉధృతం చేస్తామని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి హెచ్చరించారు.

## నేడు గడపగడపకు కార్యక్రమం

రామభద్రపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు మండలంలో కొట్టక్కి గ్రామంలో మధ్యాహ్నం మూడు గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు. కాబట్టి ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొని విజయవంం చేయాలన్నారు.

## పింఛన్ దారుల సంఘం వార్షికోత్సవం



విజయనగరం అర్బన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త

సామాజిక సేవలో పింఛన్‌దారుల పాత్ర కీలకమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అభిప్రాయపడ్డారు. ఆదివారం అఖిలభారత పింఛన్‌దారుల సంఘం వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా వార్షికోత్సవ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ పదవీవిరమణ కేవలం ఉద్యోగానికే మాత్రమేనని సామాజిక సేవకు కాదన్నారు. పింఛన్‌దారులు సమిష్టిగా కృషి చేసినట్లయితే ఎన్నో విజయాలు సాధించవచ్చన్నారు. ఉదోగాల్లో అందించిన సేవలను భవిష్యత్‌లో కూడా సమాజానికి వినియోగపడాలని ఆశించారు. పింఛన్‌దారులు ఎంతో ధైర్యం కలిగి సమాజాభివృద్ధికి ముందుండి నడిపించాలన్నారు. వారి సూచనలు, సలహాలు సమాజానికి ఎంతో అవసరమని వ్యక్తం చేశారు. పింఛన్‌దారులకు ఏ అవసరమున్న తాను అండగా ఉంటానన్నారు. సంఘం తరపున ఏ కార్యక్రమం తలపెట్టిన ఆర్థికంగా, హార్థికంగా తమ సహాయసహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, పింఛన్‌దారులు అద్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా.బొత్స సందీప్ జన్మదిన వేడుకలు

విజయనగరం అర్బన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త



రాజకీయాల్లో తమకంటూ ప్రత్యేక స్థానానిన్న ఏర్పరుచుకున్న ఉత్తరాంధ్ర నాయకుడు బొత్స సత్యనారాయణ తనయుడు డాక్టర్ బొత్స సందీప్ జన్మదిన వేడుకలు ఊరూ వాడా ఘనంగా నిర్వహించారు. పలువురు కార్యకర్తలు బొత్స సందీప్‌ను అభినందిస్తూ వివిధ రకాలుగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. చీపురుపల్లి, మెరకముడిదాం వంటి ప్రాంతాల్లో డాక్టరన బొత్స సందీఎ జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు రక్తదాన శిబిరాలు, వృద్దులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. గరివిడి మండలంలో కూడా పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. అలాగే విజయనగరంలో కూడా సందీప్ శ్రేయోభిలాషులు వైద్య శిబిరాలు, పేదలకు పండ్లు పంపిణీ అందజేశారు. అనంతరం సందీప్ అభిమానులు మాట్లాడుతూ కరోనా సమయంలో దీర పౌండేషన్ సంస్థను స్థాపించిన అనేక కార్యక్రమాలు చేపట్టిన బొత్స సందీప్ నిండు నూరెళ్ళు ఆయురోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుడుని ప్రార్థిస్తున్నామన్నారు. అలాగే తమ తల్లిదండ్రులాగే సందీప్‌కూడా పేద ప్రజలకు నింతరం సేవా కార్యక్రమాలతో పాటు సహయ సహకరాలు అందజేయాలని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆయన రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాలు కొనసాగించాలని, ఆ భగవంతుడు ఆయకు నిండునూరేళ్ళ ఆయష్షు ప్రసాదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు దీర సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## లీడ్ ఇండియా ఫౌండేషన్ శిక్షణ కార్యక్రమాలు

విజయనగరం అర్బన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త



లీడ్ ఇండియా పౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ఎంపిక చేసి వారిలో దేశం, సమాజం పట్ల విద్యపరంగా స్ఫూర్తి నింపే విధంగా సీఎంఎల్‌డిపి రెండో దశ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విద్యార్థులను గుర్తిస్తున్నామని లీడ్ ఇండియా పౌండేషన్ ప్రతినిధి తెలిపారు. ఆదివారం రెండో దశ శిక్షణా కార్యక్రమానికి 440 మంది విద్యార్థులను మార్చేందుకు పాఠశాలలో హెడ్‌మాస్టర్లు, వలంటీర్లకు సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి నాలుగు గంటవరకు స్థానిక జిల్లాపరిషత సమావేశ మందిరంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లీడ్ ఇండియా పౌండర్ ఎన్.వి సుదర్శన్ ఆచార్య, రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు పాల్గొని శిక్షణ ఇస్తారన్నారు.

## ఓల్డేజి హెూంకు కృషి చేస్తాను : ఎమ్మెల్యే



బొబ్బిలి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

ఓల్డేజి హోంకు కృషి చేస్తానని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. ఆదివారం స్థానిక కళాశాల భారతి ఆడిటోరియంలో జాతీయ పెన్షనర్స్ దినోత్సవం రాష్ట్ర ఎన్‌జిఓ సంఘంనాయకులు రౌతు రామమూర్తి నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. సీనియర్స్‌కు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు మాట్లాడుతూ పెన్షనర్లుకే కాదు అన్నివర్గాలకు అనుకూలంగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి సమతూకంలో పాలన సాగిస్తున్నరని అన్నారు. వచ్చేనిధులు ఇచ్చే నిదులుతో ప్రభుత్వ పాలన ఉంటుందని అన్నారు. ప్రజలకు కావలసిన సౌకర్యాలు కల్పేంచడమే ప్రభుత్వ భాద్యత అన్నారు. మీ అత్యవసరాకులు మసేవలు ఉపయోగించు కొనండి అని ఆయన అన్నారు. రెవిన్యూ డివిజనల్‌అధికారి సాయిశ్రీ మాట్లాడుతూ మీందరిని చూస్తుంటే మకుటుంబ నేపద్యం గుర్తుకు వస్తుందిఅని అన్నారు. మీకు కావలసిన బొబ్బిలిలో ఓల్డేజి హోంకు ప్రభుత్వానికి సిఫార్స్ చేస్తానని అమె మాట ఇచ్చారు. మీరు డెత్ భర్త్ సర్టిఫికేట్లునవియంలో నాకు వచ్చే తక్షణమే చర్యలు తీసుకొంటామని అన్నారు. ఈకార్యక్రమంలో అద్యక్షుడు కర్రి సత్యానారాయణ విజయనగరం ఎటుఓ ఆదినారాయణ, మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు, పాల్గొన్నారు.

## చట్టసభలలో తెలగకులస్తులకు ప్రత్యేక స్థానం ఇవ్వండి



బొబ్బిలి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

చట్టసభలలో తెలగకులస్తులకు ప్రత్యేక స్థానం కలిన్పంచాలని ఉత్తరాంధ్రా తెలగ సంక్షేమ సంఘం అధ్యక్షులు చుమల్లు ప్రసాదు రావు కోరారు. నియోజకవర్గ స్యాయిలో వనభోజన మహోతన్సం బొబ్బిలి రాణింగారి తోటలో ఏర్పాటు చేసారు. ఈకార్యక్రమంకు తెలగకులంకు చెందిన నాయకులు కార్యకర్తలు, పెద్దలు కుటుం భాలు విచ్చేయడం విశేషం, ఈకార్యాక్రమం లో ప్రసాదురావు మాట్లాడుతూ మన కులంమంతా ఏకతాటిపై ఉంటే మనసమస్యలుకు ప్రభుత్వం వద్దనుంచి సాధించుకొవడం చిన్నపనే అన్నారు. మీరు అన్నికులాలవలే మనలో ఒకరికి కష్టం వస్తే తోటివారు సహాయ సహకారం అందజేసి మన జాతి గౌరవం నిలబెట్టాలని కోరారు. దాసరి అప్పలరాజు, పొలా వెంకటరమణ, పందిరిపల్లి అప్పన్న,తాడి నానాజి, దమ్మాసత్యారావు, పసుమర్తిగౌరి, తోటానంద పాల్గొన్నారు.

## మన్యంలో పర్యాటకుల సందడి

సీతంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

సీతంపేట మన్యంలోని పర్యాటక ప్రాంతాలకు పర్యాటకులు పోటెత్తారు. వీకెండు ఆదివారం మనన్యంలోని పర్యాటక ప్రాంతాలైన మెట్టుగూడ జలపాతం,ఎన్‌టిఆర్ అడ్వంచర్ పార్క్, ఆడలీ వ్యూపాయింట్, సున్నపుగెడ్డ జలపాతం అందాలను తిలకించేందుకు పర్యాటకులు అధికసంఖ్యలో చేరుకున్నారు. జలపాతాల్లో యువతీ, యువకులు ఉల్లాసంగా ఉత్సాహంగా స్నానాలు ఆచరించారు. అలాగే ఎన్‌టిఆర్ అడ్వంచర్‌పార్క్‌లో సాహసోపేతమైన క్రీడల్లో యువకులు ఉత్సాహంగా గడిపారు.

## ఐటిడిఎలో స్పందన

సీతంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో ప్రతీ వారం మాదిరిగానే ఈ సోమవారం కూడ గిరిజన స్పందన యధావిధిగా నిర్వహిస్తున్నట్లు ఐటిడిఎ అధికారులు తెలిపారు. వివిధ సమస్యలు పరిష్కారం కోరుతు గిరిజనులు స్పందనను ఆశ్రయించవొచ్చునని అన్నారు. సోమవారం స్పందనకు పీవో కల్పనకుమారితో పాటు ఉమ్మడి జిల్లాలకు చెందిన అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఈ అవకాశాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నవజీవన్‌లో వృద్ధులకు రోగులకు నిత్యావసర సరుకులు వితరణ

సాలూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త

సాలూరు పట్టణ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న నవజీవన్ నిరాశ్రత విద్యార్థుల వసతి గృహంలో ఆది వారం ఉదయం మేనేజర్ చిక్కాల చిన్నమ్మలు, ఐ.ఆర్‌డిఎస్ అధ్యక్షురాలు చిక్కాల స్వాతి ఆధ్వర్యంలో అమ్మ సేవా సొసైటీ స్వచ్ఛంద సంస్థ వారి సౌజన్యంతో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టౌన్ సి.ఐ శ్రీనివాసరావు చేతుల మీదుగా వృద్దులకు, విభిన్న ప్రతిభావంతులైన దివ్యాంగులకు, క్యాన్సర్ రోగులకు సుమారు యాభై కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించారు. అనంతరం సి.ఐ మాట్లాడుతూ అమ్మ సేవ సొసైటీ స్వచ్ఛంద సంస్థ పేద విద్యార్థులకు ఎంతో మందికి స్కాలర్‌షిప్‌లు ఇస్తుందని ఇలాగే నిరుపేద కుటుంబాలకు సహాయం అందిస్తు అండగా ఉంటుందన్నారు. మేనేజర్ చిన్నమ్మలు మాట్లాడుతూ నవజీవన్ తిరుపతి ట్రస్టు పౌండర్, ప్రెసిడెంట్ డాక్టరనకె.శ్రీధర్ ఆచార్య ఆర్థిక సహాయంతో పేద విద్యార్థులకు నవజీవన్ హాస్టల్‌లో వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామని అలాగే చదువు కోవడానికి సహాయసహకరాలు అందిస్తున్నామన్నారు. ఐఆర్‌డిఎసన అధ్యక్షురాలు చిక్కాల స్వాతిశ్రీ, హ్యూమన్ రైట్స్ ప్రదాన కార్యదర్శి సంతోష్‌కుమార్, అశ్విని, యూత్ క్లబ్ అశ్విని, నవజీవన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెన్షనర్ల దినోత్సవం వేడుకలు

గరివిడి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



గరివిడిలో ఆదివారం పెన్షనర్ల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక సంఘ కార్యాలయంలో డాక్టరనడి.ఎస్ నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రిటైర్డ్ ఉద్యోగులు అతా నాకారాని సన్మరించుకున్నారు. వారంతా కలిసి ఉద్యోగంలో చేరిన రోజులు, రిటైరైన తరువాత అనుభవిస్తున్న కాలాన్ని గుర్తుకు తెచ్చుకుని ఆప్యాయత అనురాగాలు పంచుకున్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు యజ్జిపురపు సత్యం, వీవీఎస్ఎస్ఎస్.గుప్తా, దొంకాడ రామచంద్రరావు, కల్యాణం పాపారావు తదితరులు పాల్గొన్నారు.



## మన ఊరిలో జనవాణి

నెల్లిమర్ల, డిసెంబర్ 17, ప్రభాతవార్త

మన ఊరిలో జనవాణి కార్యక్రమంలో నెల్లిమర్ల నియోకజక వర్గం గుషిణి పంచాయతీలో చల్లమల్లపేట గ్రామాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జి లోకం మాధవి సందర్శించారు. గ్రామంలో ప్రజలకు తమను తాము పరిచయం చేసుకుంటూ ప్రజా సమస్యలను వింటూ రాబోయే సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన వెంటనే మరెన్నో బహుళ జాతి సంస్థలను నియోజకవర్గాన్ని తీసుకొచ్చి ప్రతీ ఒక్క నిరుద్యోగులకు వారి విద్యార్హతను బట్టి వారికి తగిన జీవనోపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారు. తాగునీటి సమస్యలు, డ్రైనేజి సమస్యలపై ప్రజల ప్రస్తావిస్తూ ఉండగా ప్రతీ వాడలో ఇదే సమస్య వింటున్నానని అసలు ప్రభుత్వ యంత్రాంగం ఏం చేస్తోందని మండిపడ్డారు. మన జనసేన ప్రభుత్వం వచ్చాక ప్రజలందరికీ తాగునీటి, డ్రైనేజి సమస్య లేకుండా పూర్తిస్థాయిలో ప్రజలందరికీ మరింత మెరుగుగా సేవలందించేందుకు జనసేన ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. సీనియర్ సిటిజన్ నుంచి ప్రభుత్వ తీరు మరింత మెరుగుపడేలా సలహాలు తీసుకున్నాన్నారు. ఈ కార్యక్రమంలో కరుమజ్జి గోవింద్, సురేషన నాగరాజు, రామచంద్ర, శివాజీ, యశ్వంత్, నాయుడు, బద్రి, కోటేశ్వరరావు, రేవళ్ళ రమణ పాల్గొన్నారు.

## ఆడుదాం... ఆంధ్ర రిజిస్ట్రేషన్స్‌కు ముగిసిన గడువు

గరుగుబిల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలకు సంబందించి ఆదివారంతో రిజిస్ట్రేషన్‌కు సంబంధించి గడువు ముగిసిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి జి.పైడితల్లి తెలిపారు. గ్రామ సచివాలయాల్లో ఆడుదాం ఆంధ్ర ఆటలు పోటీలకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 15వ తేదీత ఆడుదాం ఆంధ్ర ఆటలు సంబంధించి రిజిస్ట్రేషన్ గడువు ముగిసినప్పటికీ ప్రభుత్వం మరో రెండు రోజులు పొడిగించడం జరిగిందన్నారు. ఇప్పటికే పోటీలకు అవసరమైన కిట్లు పంపణీ చేశామని వెల్లడించారు. అదేవిధంగా ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలకు సంబంధించి ఇప్పటికే కిట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఈ ఆటల పోటీలకు సంబంధించి మైదానాలను సిద్దం చేయాలని ఇప్పటికే మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులకు తెలియజేయడం జరిగిందన్నారు.

## ధనుర్మాసం సందర్భంగా మేలుకొలుపు కార్యక్రమం



గరుగుబిల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో ధనుర్మాసం సందర్భంగా నెలరోజులుపాటు మేలుకొలుపు కార్యక్రమంను నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శ్రీ ఉమారామలింగేశ్వరస్వామి భజన మండలి ఆధ్వర్యంలో మేలుకొలుపు కార్యక్రమం జరుగుతోంది. మేలుకొలుపు కార్యక్రమంలో భాగంగా ఆయా వీధులలో భజన కీర్తనలు పాడుకుంటూ మేలుకొలుపు కార్యక్రమంను నిర్వహిస్తున్నారు. భక్తులు అందజేసే విరాళాలను గ్రామంలో శ్రీ ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంతో పాటు గ్రామంలోని రామాలయాల అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందని శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి భజన మండలి సభ్యులు బంకుపల్లి సూర్యనారాయణశర్మ, బొంతాడ మహేశ్వరరావు, చింతాడ తవిటాచారి, చింతాడ రుద్రకోటేశ్వరరావులు తెలిపారు. 1993 నుంచి ధనుర్మాసం నెలరోజులు మేలుకొలుపు కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

లక్కవరపుకోట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని ఎలనకోట మేజర్ పంచాయతీలో మురికి కాల్వల శుభ్రపరిచే కార్యక్రమం పారిశుద్ధ్య కార్మికులు ముమ్మరంగా చేస్తున్నారు. మేజర్ పంచాయతీ కావడంతో ఒక్కో ఈధిలో ఒక్కో రోజుగా నిర్ణయించుకుని పనులు చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా బిసి కాలనీలో కాల్వలు శుభ్రం చేస్తుండగా ఆదివారం కూడా పారిశుద్ధ్య కార్మికులు డ్రైనేజిలను శుభ్రం చేశారు. గత నెల రోజులపైబడి చెత్త సేకరణ తప్ప కాల్వలలను శుభ్రపరచకపోవడంతో తుఫాన్‌కి కురిసిన వర్షాలకు ఎక్కడికక్కడ కాల్వలలో మురుగు పేరుకుపోయింది. సిబ్బంది కొరత కారణంగా కొంత ఆలస్యం అవుతుందని ఇక నుంచి షెడ్యూల్ ప్రకారం పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఈఓ ప్రసాద్ తెలిపారు.

## కైవల్య రథం సేవలు ప్రారంభం

గజపతినగరం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

స్థానిక సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కైవల్య రథం (అంతిమయాత్ర రథం) సేవలను అందుబాటులోకి తెచ్చారు. ఆదివారం సత్యసాయి మందిర ప్రాంగణంలో సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆర్.లక్ష్మణరావు, స్థానిక ఎంపిపి బెల్లాన జ్ఞానదీపిక జెండా ఊపి ఈ వాహన సేవలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్షుడు సునీల్ కుమార్ రథో, రాష్ట్ర గ్రామ సేవా సమితి ఇన్‌చార్జి మెట్ట సత్యనారాయణ, రాష్ట్ర యూత్ కన్వీనర్ వి.కల్యాణ్, స్థానిక సమితి కన్వీనర్ ఉమ్మడాల వెంకటేష్, వైస్ ఎంపిపి కర్రి శ్రీదేవి, మాజీ ఎంపిపి గంట్యాడ శ్రీదేవి, పొట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మౌళిక సదుపాయాలు కల్పనకు వైఎస్సార్ ప్రభుత్వం కృషి



గుర్ల, డిసెంబర్ 17, ప్రభాతవార్త

మౌళిక సదుపాయాలు కల్పనకు వైఎస్సార్‌సిపి ప్రభుత్వం కృషి చేస్తుందని వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యడు పొట్నూరు సన్యాసినాయుడు అన్నారు. మండలంలోని పున్నపురెడ్డిపేట గ్రామంలో మండల పరిషత్ నిధులు నుంచి రూ.రెండు లక్షలతో కొత్తగా నిర్మించిన సిసి రోడ్డును ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు కోసం నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి సంక్షేమే ధ్యేయంగా వైఎస్సార్ ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు రామకృష్ణ, అప్పలనాయుడు, రాము తదతరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న నిరసన దీక్ష

సీతంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త



అంగన్‌వాడీ వర్కర్‌ల సమస్యలు పరిష్కారం కోరుతూ వర్కర్‌లు చేస్తున్న నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. 6వరోజైన ఆదివారం దీక్ష శిబిరం వద్ద వర్కర్‌లు పెద్దఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొని వారి డిమాండ్‌లు పరిష్కరించాలని నినాదాలు చేసారు. వర్కర్‌ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే తమ పోరాటం ఉధృతం చేస్తామని వారు పేర్కొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## నారా లోకేష్ యువగళం యాత్రను జయప్రదం చేయండి



విజయనగరం అర్బన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ముగింపు సభను జయప్రదం చేయాలని విజయనగరం నియోజకవర్గం పార్టీ శ్రేణులు నియోజకవర్గ ప్రజలకు, టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ ముగింపు సభను ఉద్దేశించి ఆదివారం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర పరిశీలకులు గన్ని వీరాంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం యాత్రను భోగాపురం మండలం పోలిపల్లి గ్రామం వద్ద ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేసిన విషయం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు తెలిసిందే. ఈ కార్యక్రమం రాష్ట్రస్థాయి నాయకులు, కార్యకర్తలు వచ్చే అవకాశం ఉన్నందు వల్ల పెద్దఎత్తున తరలి రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్‌గజపతిరాజు, విజయనగరం పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, విజయనగరం నియోజకవర్గ ఇన్‌చార్జి అతిధి గజపతిరాజు, విజయనగరం నియోజకవర్గ పరిశీలకులు ఆర్.పి.భంజ్‌దేవ్, నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయల్టీ పేరుతో వసూళ్లు చేయడం అన్యాయం



శృంగవరపుకోట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని వెంకటరమణపేట గ్రామ పరిధిలో క్వారీలు, క్రషర్ల నుంచి పేద, మధ్యతరగతి ప్రజలు క్వారీల యాజమాన్యం ఉచితంగా ఇచ్చే రాతి, బుగ్గి మట్టెను తెచ్చుకునేందుకు కూడా వీలు లేకుండా ఒక ప్రైవేటు సంస్థ వారు రాయాల్టీ పేరుతో వేల రూపాయలు వసూళ్ళు చేస్తూ తమను ఇబ్బందులు పెడుతుండటంపై ప్రజలు యువత ఆదివారం ఆందోళన దిగారు. మండలంలోని కొత్తూరు క్వారీకి వెళ్ళి రోడ్డులో కొన్ని చోట్ల వాహనాలు వెళ్ళకుండా గోతులు తవ్వి రోడ్డకు అడ్డుగా ద్విచక్రవాహనాలు నిలిపి మూడు రోజు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు గేదెల శ్రీను, సర్పంచ్ శివకోటి మాట్లాడుతూ తమ సమీపంలో ఉన్న క్వారీల నుంచి ఇళ్ల పునాదులకు పనికి వచ్చే మట్టి, బుగ్గి తెచ్చి వేసుకుంటున్నామని, అయితే వీటికి కూడా ఇటీవల కాలంలో తాము ప్రభుత్వం నుంచి కాంట్రాక్ట్ పొందామని కొందరు వ్యక్తులు తాము తెచ్చుకుంటున్న మట్టిని అడ్డుకుని వెయ్యి చొప్పున రాయిల్టీ పేరుతో వసూళ్ళు చేస్తున్నారన్నారు. పేద, మధ్యతరగతి వారిమని ఇళ్లు కట్టుకోవడమే కష్టమైన పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఇప్పుడు ఇసుక, ఇనుము సిమెంటు వంటి రేట్లు పెరిగి అప్పులు చేసి ఇళ్లు కట్టుకుంటున్నామని వెల్లడించారు. అయితే ఇప్పుడు క్వారీల వారు ఉచితంగా ఇచ్చే వాటికి తాము తెచ్చుకుంటున్నారాయల్టీ పేరుతో డబ్బులు వసూళ్ళు చేయడం సరికాదన్నారు. దూర ప్రాతాలకు ఎలా వసూళ్ళు తీసుకున్నా అభ్యంతరం లేదని, తమ గ్రామంలో ఉన్న క్వారీల నుంచి తాము తెచ్చుకుంటే వసూళ్ళు సరికాదని యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని ఆపాలని, లేని పక్షంలో ప్రజలంతా కలిసి ఆందోళన చేస్తామన్నారు.

## జిల్లా వార్షిక ప్రణాళిక విడుదల



గజపతినగరం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

స్థానిక సాయి గీతా మందిరంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా సేవా కార్యక్రమాలకు సంబంధించిన జిల్లా వార్షిక ప్రణాళికను రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావు చేతుల మీదుగా ఆదివారం విడుదల చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన జిల్లా సేవా సమితుల కన్వీనర్లు సమావేశంలో 2024లో సమితి తరపున చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలకు సంబంధించి దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాలు వివరాలను వార్షిక ప్రణాళికలలో పొందుపరిచారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఆర్.లక్ష్మణరావు మాట్లాడుతూ, సేవా కార్యక్రమాలతో పాటు సమితి ఆధ్వ్యంలో యువత ఉపయోగపడే విధంగా కంప్యూటర్ శిక్షణ, స్కిల్ డెవలప్‌మెంటు, డిజార్డర్ మేనేజ్‌మెంటు వంటి రంగాల్లో కూడా తర్ఫీదును ఇవ్వాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు సునీల్‌కుమార్ రథో, రాష్ట్ర గ్రామ సేవా సమితి ఇన్‌చార్జి మెట్ట సత్యనారాయణ, రాష్ట్ర యూత్ కన్వీనర్ వి.లక్ష్మణ్, స్థానిక సమితి కన్వీనర్ ఉమ్మడాల వెంకటేష్, పొట్టా శ్రీనివాసరావు, వివిధ సేవా సమితుల కన్వీనర్లు పాల్గొన్నారు.

## యువగళం ముగింపు బహిరంగ సభకు తరలిరండి : శివరామకృష్ణ

గజపతినగరం, డిసెంబర్ 17, ప్రభాతవార్త



తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం, నవశకం పేరిట ఈ నెల 20 తేదీన జిల్లాలోని భోగాపురం నియోజక వర్గంలోని పోలిపల్లి వద్ద నిర్వహిస్తున్న ముగింపు బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహఖ కార్యదర్శి కరణం శివరామకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నాయకులకు, కార్యకర్తల సభకు సంబంధించిన అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఈ బహిరంగ సభకు హాజరు కావాలని కోరారు. ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకుని పని చేయాలని ఈ సభను విజయవంం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'బిగ్‌బాస్' విజేత పల్లవి ప్రశాంత్



ఎంతో ఉత్కంఠ రేపిన తెలుగు బిగ్‌బాస్ సీజన్-7 విజేత ఆదివారం రాత్రి ముగింపు పలి కింది.. ఈ సీజన్ విజేతగా రైతుబిడ్డ, యూట్యూబర్ పల్లవి ప్రశాంత్ నిలిచారు.. ప్రేక్షకుల నుంచి అధికంగా ఓట్లు సంపాదించిన ఆయన బిగ్‌బాస్-7 టైటిల్‌ను సొంతం చేసుకున్నారని ఈ కార్యక్రమానికి హోస్ట్‌గా వ్యవహరించిన అక్కినేని నాగార్జున ప్రకటించారు.. కాగా చివరిదాకా నటుడు అమర్ దీప్, పల్లవి ప్రశాంత్ మధ్య ఒకింత తీవ్ర పోటీనెలకొంది. ఇదిలా ఉండగా 'ఉల్టా-పుల్టా' అంటూ ఈఏడాది సెప్టెంబర్ 3న ప్రారంభమైన బిగ్‌బాస్ సీజన్-7 ఇప్పటిదాకా 105 రోజులపాటు సాగింది. తొలిరోజున 14మంది, 35వ రోజున మరో అయిదుగురు హౌస్‌లోకి వెళ్లారు. తుదిగా టాప్-6లో ఫైన లిస్టులుగా అమర్‌దీప్, అర్జున్, ప్రశాంత్, ప్రియాకం, శివాజీ, యావర్ నిలిచిన సంగతి విదితమే. అయితే టైటిల్‌ను పశాంత్ దక్కించుకున్నారు.

# 'మిస్టర్ బచ్చన్.. నామ్‌తో సునా హోగా'...

మాస్ మహారాజా రవితేజ, బిగ్‌బి అమితాబ్ బచ్చన్‌కు వీరాభిమాని.. హిందీలో అనర్గళంగా మాట్లాడగలరు. తన కొన్ని సినిమాల్లో బిగ్‌బిని అనుకరిస్తూ అలరించారు.. అసలు విషయానికొస్తే.. బ్లాక్‌బస్టర్ దర్శకుడు హరీష్‌శంకర్‌తో రవితేజ చేస్తున్న క్రేజీ ప్రాజెక్టు మిస్టర్ బచ్చన్ అనేపవర్‌ఫుల్ టైటిల్ ఖరారుచేశారు.. టైటిల్‌పోస్టర్‌లో రవితేజ అమితాబ్ బచ్చన్ ఫోజునుఅనుకరిస్తున్నట్టు అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది.. రవితేజ పాతస్కూటర్‌పై షేడ్స్‌తో స్టైల్‌గా కూర్చుని కన్పిస్తున్నారు.. అతని వెనుక నటరాజ్ థియేటర్, అమితాబ్ బచ్చన్ ఇమేజ్ కన్పించింది..



అతను సినిమా లవరా? సినిమాలో అమితాబ్ బచ్చన్‌కు వీరాభిమానా? బిగ్‌బి-నామ్‌తో సునా హోగా.. అనే పాపుల్ డైలాగ్ ఈ సినిమా ట్యాగ్‌లైన్‌గా ఉంది.. ఈ మ్యాజికల్ మాస్ కాంబోలో రవితేజ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై



టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. పనోరమా స్టూడి యోస్, టి.సిరీస్ సంయుక్తంగా ఈచిత్రాన్ని అందిసు న్నాయి... మిక్కీజె.మేయర్ సంగీతం అందిస్తు న్నారు. ఆదివారం యూనిట్ అతిథుల సమక్షంలో ఈచిత్రం గ్రాండ్ లాంచ్ అయ్యింది. హీరో రవితేజ, నిర్మాత టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచి భట్ల, రఘురామకృష్ణరాజు స్క్రిప్టును దర్శకుడు హరీష్ శంకర్‌కు అందించారు. తొలి సన్నివేశానికి కుమార్ మంగత్ పాఠక్ క్లాప్ ఇచ్చారు. కె.రఘు రామ కృష్ణ, టివి భరత్ కలిసి కెమెరా స్విచ్చాన్ చేశారు. ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ గౌరవ దర్శకత్వం వహిం చారు.. తొలిషాట్‌కు 'మిస్టర్ బచ్చన్.. నామ్‌తో సునా హోగా' డైలాగ్‌ను రవితేజ చెప్పారు.

# 'సర్కారు నౌకరి' లిరికల్ సాంగ్



ప్రముఖ సింగర్ సునీత కుమారుడు ఆకాష్ హీరోగా పరిచయం అవుతున్న సినిమా 'సర్కారు నౌకరి'... ఈచిత్రంలో భావన హీరోయిన్‌గా నటిస్తోంది.. సర్కారు నౌకరి చిత్రాన్ని ఆర్కే టెలీషో బ్యానర్‌పై దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు నిర్మిస్తున్నారు. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు.. సర్కారు నౌక.. సినిమా న్యూఇయర్ సందర్భంగా వచ్చే జనవరి 1న థియేటర్లలో ఘనంగా విడుదల కానుందని మేకర్స్ తెలిపారు. తాజాగా ఈసినిమా నుంచి ' నీ పసుపు పాదాలే..' లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు.. 'నీ పసుపు పాదాలే' పాటకు శాండిల్య పీసపాటి బ్యూటిఫుల్ ట్యూన్ కంపోజ్ చేసి కీర్తనతో కలిసి పాడారు.. కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు.. 'నీ పసుపు పాదాలే తగిలి గడప పూసెనా.. నీ ఎరుపు సిగ్గులోన్ల ఎలిగి మెరిసినా.. కంచు మట్టె సప్పులోన్ల ఇల్లే కళ్ల.. తెరిసి సూసినా..అంటూ నవ వధువు అత్తింట్లో అడుగుపెట్టిన సంతోషకరమైనప సందర్భంలో సాగుతుందీపాట.. కథలోభాగంగా ఈ పాటను పిక్చరైజ్ చేసినట్టు తెలుస్తోంది..

# భారీ బడ్జెట్ యాక్షన్ థ్రిల్లర్‌గా 'భగీర'

'ఉగ్రం' వంటి బ్లాక్‌బస్టర్ మూవీతో సెన్సేషన్ క్రియేట్ చేసిన రోరింగ్ స్టార్ శ్రీమురళి తాజా యాక్షన్ థ్రిల్లర్ 'భగీర'.. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలేఫిల్మ్స్ బ్యానర్‌పై డాక్టర్ సూరి దర్శకత్వంలో విజయ్ కిరగందూర్ ఈచిత్రాన్ని నిర్మించారు.. కెజిఎఫ్ ఫ్రాంచైజీ కాంతార్, సలార్ వంటి భారీ ఫ్రాంచైజీ చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న హోంబలే ఫిలిమ్స్ సంస్థ భగీర చిత్రాన్ని రూపొందిస్తోంది... భగీర టీజర్‌ను గమనిస్తే లోకంలో అన్యాయం పెరిగినపుడు న్యాయం జరిగినపుడు ఓ హీరో వస్తాడని చెప్పేలా ఉంది.. శ్రీమురళి పవర్‌ఫుల్ పాత్రలో మెప్పించబోతున్నారు.. ఎస్ఎస్ఇ ఫేమ్ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈమూవీలో వెర్సటైల్ ఆర్టిస్ట్ ప్రకాష్‌రాజ్ కీలకపాత్రలో కన్పించ నున్నారు.. యంగ్ మ్యూజికల్ సెన్సేషనల్ అజనీష్ లోకనాథ్ ఈసినిమాకు సంగీత సారథ్యం వహిస్తున్నారు.. పాన్‌ఇండియా రేంజ్‌లో భగీర చిత్రాన్ని వచ్చే ఏడాదిలో విడుదల చేయటానికి హోంబలే ఫిల్మ్స్ సన్నాహాలు చేస్తోంది.. శ్రీమురళి సినిమాను సరికొత్తగా ఆవిష్కరిస్తున్న ఈసినిమాపై టీజర్ అంచనాలు నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్లింది.. ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.







# 'సోదరా' నుంచి 'పిల్ల పిల్ల' సాంగ్

సంపూర్ణేష్‌బాబు, సంజోష్, ప్రాచీ బంపాల్, ఆరతి గుప్తా హీరోహీరోయిన్లుగా మన్‌మోహన్ మేనంపల్లి దర్శకత్వంలో వస్తున్న సినిమా సోదరా... క్యాన్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, మాంక్ ఫిలిమ్స్‌పై చంద్ర చగంలా నిర్మాతగా నిర్మిస్తున్నారు.. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన ఫస్ట్‌లుక్ సాంగ్ అన్నంటే దోస్తీ సోదరా.. మంచి సక్సెస్ అందుకోగా, ఇపుడు ఈసినిమాకు సంబంధించిన సెకండ్ సింగిల్ 'పిల్లా.. పిల్లా' సాంగ్‌ను విడుదల చేశారు.. ఇంతకుముందు విడుదలైన 'అన్నంటే



దోస్తీ సోదరా..' సాంగ్ అన్నదమ్ముల మధ్య అనుబంధాన్ని తెలిపితే,, ఇపుడు రిలీజ్ అయిన 'పిల్ల పిల్ల..' సాంగ్ ఒక ఫ్రెష్ ఫీల్‌తో మంచి లవ్ రొమాంటిక్ సాంగ్‌గా ఉంది... ఈ సాంగ్‌లో సంపూర్ణేష్‌బాబు లుక్స్ చాలా కొత్తగా ఉన్నాయి... నన్ను చూసి నావే పిల్ల నా కలలే నిజమయ్యేలా .అంటూ సాంగ్ సెకండ్ సింగిల్ చాలా బావుంది...

# 'హను-మాన్' ట్రైలర్ డేట్ ఫిక్స్

టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో , తేజ సజ్జ ప్రధానపాత్రలో నటించిన సూపర్ హీరో మూవీ 'హను-మాన్'.. ఈచిత్రం సంక్రాంతి పండుగ సందర్భంగా వచ్చే ఏడాది జనవరి నెలలో విడుదల కానుంది.. ఈ చిత్రం నుంచి రిలీజైన ప్రచార చిత్రాలకు ఇప్పటికే ప్రేక్షకుల నుంచి సూపర్ స్పందన వచ్చింది. అయితే మేకర్స్ ఈసినిమా ట్రైలర్‌ను డిసెంబర్ 19న రిలీజ్ చేయనున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే.. అయితే ఈ ట్రైలర్‌కు టైమ్ ఫిక్స్ చేశారు. డిసెంబర్ 19న ఉదయం 11.07 గంటలకు రిలీజ్ చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈ మేరకు సరికొత్త పోస్టర్ ద్వారా వెల్లడించారు. అమృత అయ్యర్, వరలక్ష్మీశరత్‌కుమార్, వినయ్ రాయ్ కీలకపాత్రల్లో నటించారు. ఈచిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



# రొమాన్స్, స్నేహం, యాక్షన్ ఎలిమెంట్స్

కింగ్ నాగార్జున అక్కినేని మాస్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ'తో రానున్న సంక్రాంతి పండక్కి తెలుగు ప్రేక్షకులను అలరించటానికి సిద్ధంగా ఉన్నారు. ఫస్ట్-టైమర్ విజయ్ బిన్నీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈసినిమాలో యాక్షన్, రొమాన్స్‌తోపాటు ఫ్రెండ్‌షిప్ కోర్ ఎలిమెంట్.. ఈచిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి.. ప్రధాన నటీనటులను పరిచయంచేసి, మొదటి సింగిల్‌ను విడుదలచేసిన తర్వాత, ఇపుడు మేజర్స్ టీజర్‌ను విడుదల చేశారు.. ఇటీవల విడుదలైన గ్లింప్స్ నాగార్జున, అల్లరి నరేష్‌ల స్నేహాన్ని ఎలివేట్ చేయగా, టీజర్ సినిమాలోని అన్ని ఇతర లేయర్స్‌ను పరిచయం చేసింది..నాగార్జున గురించి ఆషికా రంగనాద్, అల్లరి నరేష్ మధ్య జరిగిన ఆసక్తికరమైన సంభాషణతో టీజర్ స్టార్ అయ్యింది.. కింగ్ నాగార్జున మామిడి తోట ఫైట్ యాక్షన్ సీక్వెన్స్‌తో పవర్‌ఫుల్ ఎంట్రీ ఇచ్చారు... నాగ్, ఆషికా పదేళ్లుగా



మాట్లాడుకోరు.. కానీ కళ్లతో కమ్యూనికేట్ చేసుకుంటారు. యంగ్ ఏజ్‌లో వీరిద్దరి ప్రేమ, నాగ్ తన స్నేహితులైన అల్లరి నరేష్, రాజ్‌తరణ్‌తో స్నేహం చాలా అద్భుతంగా టీజర్‌లోచూపించారు.. ముఖ్యం గా టీజర్ చివరి సగం మాస్ స్టఫ్ , యాక్షన్ సీక్వెన్‌న గూస్‌బంప్స్ తెచ్చింది. అన్ని కోణాలను అద్భుతంగా ప్రజెంట్ చేసిన టీజర్.. ఇది పర్ఫెక్ట్ సంక్రాంతి ట్రీట్‌ను ప్రామిస్ చేస్తోంది. ప్రతి సీక్వెన్స్‌ను విజయ్ బిన్నీ ఎక్స్ట్రార్డనరీగా తీర్చిదిద్దారు.. రొమాన్స్, స్నేహం, యాక్షన్ ఎలి మెంట్స్‌ను పర్ఫెక్ట్‌గా ప్రజెంట్ చేశారు. నాగార్జున తన అద్భుతమైన స్క్రీన్ ప్రజెన్స్‌తో అలరిం చారు. నాగార్జున గోదావరి యాస చాలా బాగుంది.. ఆషికతో అతని కెమిస్ట్రీ అలరించింది.. నాగ్, నరేష్, రాజ్‌తరుణ్ స్నేహ మరొక ప్రధాన ఆకర్షణ. శ్రీనివాసా సిల్వర్ స్క్రీనకస్‌పై శ్రీనివాస చిట్టూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# హృదయాన్ని ఆకట్టుకునే మూవీ కోసం రెడీ అవ్వండి

కింగ్‌ఖాన్ షారూక్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ రాజ్‌కుమార్ హిరాని కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ బడ్జెట్ మూవీ 'డంకీ'. డిసెంబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు పీక్స్‌చేరుకున్నాయి.. ఇప్పటికే డంకీ సినిమా నుంచి విడుదలైన సాంగ్స్, ట్రైలర్‌తో డైరెక్టర్ ప్రేక్షకులకు హృదయాలను హత్తుకునే ఓ కొత్త ప్రపంచాన్ని పరిచయం చేయబోతు న్నారని స్పష్టమైంది. సినిమాను ఎప్పుడెప్పుడు చూస్తామా? అని ఫ్యాన్స్ , ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం డంకీ అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి... దీంతో సినిమాపై తమకున్న అభిమానాన్ని ప్రేక్షకులు చూపిస్తున్నారు. మనదేశంలోనేకాదు, ఓవరసీస్‌లోనూ డంకీ అడ్వాన్స్ బుకింగ్స్‌లో టికెట్స్ చకచకా బుక్ అవుతున్నాయి.. ఈ ఏడాది షారూక్ వర్సెస్ షారూక్ అనేలా తన రికార్డులను తనే తిరగరాసుకుంటున్నారు షారుక్‌ఖాన్.. డంకీ చిత్రంలో టాలెంటెడ్



ఆర్టిస్టులు ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతున్నారు.. బోమన్ ఇరాని, తాప్సీ పన్ను, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చర్, అనీల్ గ్రోవర్ సహా బాలీవుడ్ బాద్‌షా షారూక్‌ఖాన్ ప్రేక్షకుల హృదయాలను దోచుకోనున్నారని మేకర్స్ తెలిపారు. ఏ జియో స్టూడియోస్, రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్, రాజ్‌కుమార్ హిరాణి ఫిల్మ్స్ బ్యానర్స్ సమర్పణలో రాజ్‌కుమార్ హిరాణి, గౌరీఖాన్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. అభిజీత్ జోషి, రాజ్‌కుమార్ హిరాణి, కణిక థిల్లాన్ ఈచిత్రానికి రచయితలు.. ఈచిత్రం క్రిస్మస్ కానుకగా ప్రపంచ వ్యాప్తంగా భారీఎత్తున డిసెంబర్ 21న రిలీజ్ కానుంది.

# బ్రేక్ ఈవెన్ సాధించిన 'హాయ్ నాన్న'

నాచులర్ స్టార్ నాని తన కెరీరలో మరో సాలిడ్ హిట్‌ను అందుకునాననరు. శౌర్యున్ దర్శకత్వం లో తెరకెక్కిన ఫీల్‌గుడ్‌మూవీ హాయ్ నాన్న.. బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లను రాబట్టుకుంటోంది. ఈచిత్రం 10 రోజుల్లో బ్రేక్ ఈవెన్ సాధించినట్టు మేకర్స్ తెలిపారు. నాని





కెరీర్‌లో మరో హిట్ రావటం పట్ల అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.. మృణాల్ ఠాకూర్ ఈచిత్రంలో లేడీ లీడ్‌రోల్‌లో నటించిన సంగతి తెలిసిందే.. ఈచిత్రంలో బేబీ కియారా కీలకపాత్రలో నటించింది... యుఎస్‌లో కూడ మంచి వసూళ్లను రాబట్టుకుంటోంది.. హృదయం మూవీ ఫేమ్ హేషమ్ అబ్దుల వహాబ్ సంగీతం అందించిన సంగతి తెలిసిందే.. లాంగ్ రన్‌లో మరింత వసూళ్లను రాబట్టే అవకాశాలు ఉన్నాయని మేకర్స్ తెలిపారు.

## సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవు !



రేగిడి, డిసెంబర్ 17, ప్రభాతవార్త
మండలం ఆముదాలవలస మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి బి.ఎరకయ్య ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు గత తుపాను కారణంగా ఇచ్చిన సెలవులకు ప్రత్యామ్నాయంగా ఆదివారం పాఠశాలలు పని చేస్తున్న తీరును మండలంలో పరిశీలించారు. ఆముదాలవలస పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. విద్యార్థులు హాజరు తక్కువగా ఉండడం గల కారణాన్ని హెచ్ఎంను అడిగి తెలుసుకున్నారు. రేపటి నుంచి పూర్తిస్థాయిలో పిల్లలు స్కూల్‌కు వచ్చేటట్టు చూడాలని సూచించారు. అనంతరం కొత్త చెలికానివలస పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి హెచ్ఎం సిహెచ్.మురళిను సమయపాలన పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని అలాగే పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని ఆదేశించారు.

## కత్తులకవిటిలో ప్రారంభమైన ధాన్యం కొనుగోలు



వీరఘట్టం, డిసెంబర్ 17, ప్రభాతవార్త
మండలంలోని కత్తులకవిటి గ్రామంలో ఆదివారం రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు ప్రారంభమయ్యాయి. ముందుగా గేదెల శ్రీనివాస్, కొత్తవలస పరిమళల నుంచి ధాన్యం కొనుగోలు చేసి రవాణాకు సిద్ధం చేశారు. మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కువ సౌజన్య, సచివాలయం అగ్రికల్చర్ అసిస్టెంట్ గుణశేఖర్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలును ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి సౌజన్య మాట్లాడుతూ మండలంలో ధాన్యం కొనుగోలుకు అనిన్న ఏర్పాట్లు పూర్తి చేశామని, రెవెన్యూశాఖ, వ్యవసాయశాఖ సంయుక్తంగా కార్యాచరణ ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఇందుకు రైతులు కూడా తమ వంతు సహకారం అందించాలన్నారు. ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయాలన్నదే తమ ముఖ్య ఉద్దేశమని ఆమె వెల్లడించారు. తమ గ్రామంలో ధాన్యం కొనుగోలు చేయడం పట్ల జెడ్పీటీసీ జంపు కన్నతల్లి ఉమామహేశ్వరరావు, పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కోకన్వీనర్ మనోజ్, ధనుంజయ పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి.పి.సి కంప్యూటర్ ఆపరేటర్, టెక్నికల్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## పూనావల్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్పు

గార, డిసెంబర్ 17, ప్రభాతవార్త
పూనావల్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఇప్పుడు గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (జిహెచ్ఎఫ్ఎల్)గా రీబ్రాండ్ చేయబడిందని గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మనీష్ జైస్వాల్ తెలిపారు. గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ సంస్థ టీపీజీ ఈ సంవత్సరం ప్రారంభంలో పూనావల్ల ఫిన్‌కార్ప్ లిమిటెడ్ నుంచి కంపెనీలో 99.02 శాతం ఈక్విటీ వాటాను కొనుగోలు చేసిందన్నారు. పేరు మార్పు కోసం అవసరమైన అన్ని నియంత్రణ ఆమోదాలు వచ్చాయన్నారు. జీహెచ్ఎఫ్ఎల్ ఆరేళ్లలో 28శాతం సిఎజిఆర్ వృద్ధి చెందిందన్నారు. నిర్వహణలో ఉన్న ఆస్తులలో (ఏయుఎం) రూ.7,500 కోట్ల మైలురాయిని సాధించిందన్నారు. దీని కస్టమర్ బేస్ 75,000కి పెరిగిందని, 195 శాఖలతో ఉందన్నారు. దాదాపు 85 శాతం మంది కస్టమర్‌లు, మహిళలు (ధరఖాస్తుదారులు, సహ ధరఖాస్తుదారులు)తో కంపెనీ లింగ సమాన విధానాన్ని అవలంభిస్తుందన్నారు. కంపెనీ నికర విలువ రూ.1800 కోట్లకు పైగా ఉండటం వల్ల వ్యాపార సామర్థ్యాన్ని పెంచుకోవడానికి, పరపతిని సమర్థవంతంగా నిర్వహించడానికి ఇది హెడ్‌రూంను అందిస్తుందని తెలిపారు.

## ఎమ్మెల్యేతో ఎఎంసి పాలకవర్గ ప్రమాణ స్వీకారం



హిరమండలం, డిసెంబర్ 17, ప్రభాతవార్త
పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అధ్యక్షతన ఆదివారం సాయంత్రం హిరమండలం పెద్దకోరాడ జంక్షన్‌లోని ఓ కళ్యాణ మండపంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గసభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. హిరమండలం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సారిపిల్లి నిరూష హరి, వైస్‌చైర్మన్‌గా బి.భాస్కరరావుతో పాటు 15 మంది డైరెక్టర్లుతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ హిరమండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ మూడు మండలాలు అనగా ఎల్.ఎన్.పేట, కొత్తూరు, హిరమండలంనకు చెందిన వారినే మండలంకు ఐదుగురు చొప్పున నియమించడం జరిగిందని మార్కెట్ కమిటీని అభివృద్ధి పథంలో నడిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాజకీయాలకు అతీతంగా పాలన అందించి ప్రజల మన్ననలు పొందుతున్నారని మళ్లీ సిఎంగా జగనన్నను నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, ఎఎంసి సెక్రటరీ ఎం.కాళేశ్వరరావు, సూపర్‌వైజర్ కె.ఆలేజా, సారిపల్లి ప్రసాదరావు, ఎఎంసి చైర్మన్ ఎ.వి.సురేష్, ఎఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దరెల్లివీధిలో జిమ్ ప్రారంభం



శ్రీకాకుళం, డిసెంబర్ 17, ప్రభాతవార్త
శ్రీకాకుళం నగరంలోని పెద్దరెల్లివీధిలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని, వ్యాయామశాలను రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రారంభించారు. యువతను ఉద్దేశించి ధార్మన మాట్లాడుతూ యువత ప్రతిరోజు తప్పనిసరిగా వ్యాయామాన్ని చేసి ఆరోగ్యంగా ఉండాలని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మంచి మార్గంలో నడవాలని ధర్మాన సూచించారు. అనంతరం వ్యాయామశాల నిర్వాహకులు చిన్నజ్యోతి, తేజ వారి మిత్రులతో కలిసి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి తాగునీరు



కోటబొమ్మాళి, డిసెంబర్ 17, ప్రభాతవార్త
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి తాగునీరు అందించడం జరుగుతుందని స్థానిక మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవరావు అన్నారు. ఆయన ఆదివారం మేజర్ పంచాయతీ పరిధి సీతన్నపేట, ఉప్పరపేట గ్రామాలకు ఇంటింటికి కొళాయిలు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గ్రామాలకు మౌళిక సదుపాయాలు కల్పనలో భాగంగా తాగునీరు, మురికికాలువలు, సిమెంట్ రోడ్లు నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ జన్మదిన వేడుకలు విజయవంతం చేయాలి



కోటబొమ్మాళి, డిసెంబర్ 17, ప్రభాతవార్త
శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదినం సందర్భంగా సోమవారం కొత్తమ్మతల్లి ఆలయంలో ఉదయం 10 గంటలకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఎంపీ పేరున ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్ తెలిపారు. టీడీపీ శ్రేణులంతా పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

## సత్యసాయి భక్తుల ఆధ్వర్యంలో 1400 మొక్కలు నాటారు..



పాతపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త
పాతపట్నం మండలం తెంబూరు శ్రీసత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో తెంబూరు గ్రామ పరిధిలో శ్రీసత్యసాయి ప్రేమ తరువు అనే కార్యక్రమంలో భాగంగా సుమారు మూడు ఎకరాలల్లో 1450 టేకు మరియు నీలగిరి మొక్కలను ఆదివారం శ్రీసత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు ఎన్ని లింగరాజు మాస్టారు ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవాన్ బాబా ఆశీస్సులతో ప్రతి ఒక్క గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సత్యసాయి సేవా సంస్థల ఆర్గనైజేషన్ మొదలు పెట్టిందని ఆ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో పచ్చని మొక్కలను నాటితే అవి మనుషుల ప్రాణాలకు సంబంధించి ఆక్సిజన్ వాయువును అందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రేమ తరువు ఇన్‌చార్జ్ బోయిన చంద్రమౌళి, జిల్లా ఆధ్యాత్మిక సమన్వయకర్త మద్ది అనాథ గుప్తా, టెక్కలి జోనల్ కన్వీనర్ చంటి, బాలవికాస్ యూత్ కోఆర్డినేటర్, బాలవికాస్ టీచర్ బోయిన సాయి రోహిత్, కన్వీనర్ అందవరపు కామేశ్వరరావు, తెంబూరు సాయి భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## రామన్న జన్మదినం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం

పాతపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త
సోమవారం శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక పంచాయతీ కార్యాలయం పక్కన మెగా రక్తదాన శిబిరంతో పాటు జెమ్స్ హాస్పిటల్ రాగోలు, రెడ్‌క్రాస్ శ్రీకాఉళం వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు టీడీపీ పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్ వెల్లడించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సిరిపురం తేజేశ్వరరావు

పాతపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త
హిరమండలంలో మండల ఫాస్టర్స్ సంఘం సమక్షంలో క్రిస్మస్ నెల సందర్భంగా సత్యసాయి కళ్యాణ మండపంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిరిపురం తేజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఫాస్టర్స్ పడాల రవి, పడాల అంబేద్కర్, కె.శ్రీధర్, శ్రీను, పనుకు సూర్యనారాయణ, తూలుగు కృష్ణ, దారపు గోవిందనాయుడు, మామిడి చినబాబు, పడాల తిరుపతిరావు, రోణంకి చంద్రయ్య, మిత్ర బృంద సభ్యులు పాల్గొన్నారు.

## ప్రేమసాయి వృద్ధాశ్రమంలో ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు



హిరమండలం, డిసెంబర్ 17, ప్రభాతవార్త
పాతపట్నం నియోజకవర్గంలో లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు సోదరులు లోతుగెడ్డ ఇందిరరామ్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు జగనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా 3వ రోజు లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు సోదరులు లోతుగెడ్డ ఇందిరరామ్ ఆధ్వర్యంలో హిరమండలం ప్రేమసాయి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వృద్ధులకు పళ్లు, స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేశారు. వృద్ధులందరూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వృద్ధులకు వచ్చే నెల నుంచి పింఛను 3వేల రూపాయలకు పెంచి పెద్దకొడుకులా మమ్మల్ని ఈ వృద్ధాప్య సమయంలో మాకు అండగా ఉన్నటువంటి ముఖ్యమంత్రి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మళ్లీమళ్లీ ఈ ఆంధ్రరాష్ట్రానికి జగనన్నే ముఖ్యమంత్రిగా కావాలని దీవించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి బెహరా వెంకట సత్యన్నారాయణ, పింద్రువాడ సర్పంచ్ మండ దండాసి, శిమ్మ సన్యాసి, గుడేనా దాలయ్య, శిమ్మ బాబుజీ, కరణం మాధవరావు, తూలుగు తేజ, యేసుబాబు, పొగిరి దుర్గాప్రసాద్, జిల్లా మాజీ వ్యవసాయ సంఘం సలహా సభ్యులు, కొయిలాపు సంజీవరావు, కమిటీ చైర్మన్ శ్రీను, లోతుగెడ్డ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25

## పోలాండ్‌లో ధర్మపురం వాసి మృతి



ఇచ్ఛాపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త
మండలం ధర్మపురం గ్రామానికి చెందిన ఉప్పాడ సోమేష్‌రెడ్డి (34) అనే వ్యక్తి ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లి మృత్యువాత పడ్డాడు. పోలాండ్‌లో వెల్డర్‌గా పని చేసేందుకు వెళ్లిన నెల రోజుల తర్వాత మంచాన పడ్డాడు. కాలు చచ్చుబడిపోయి నడుం కింద నుంచి అవయవ భాగాలు పని చేయకపోవడంతో అక్కడ ఆసుపత్రిలో చేర్పించారు. గత కొద్ది రోజులుగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇతనికి తల్లిదండ్రులు చిన్నప్పుడే మరణించగా మూడేళ్ల క్రితం వివాహమైంది. భార్య పుష్ప అదే గ్రామంలో నివశిస్తుంది. 8 నెలల కావ్యశ్రీ అనే పాప ఉంది. గత కొంత కాలంగా స్థానికంగా వెల్డింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో పని చేసిన సోమేష్ మృతితో ధర్మపురంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతదేహాన్ని స్వగ్రామానికి తెచ్చేందుకు త్వరితగతిన ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవం



ఇచ్ఛాపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త
స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జాతీయ పెన్షనర్ల దినోత్సవం నిర్వహించారు. పెన్షన్ల మూలకారకుడు బిఎస్ నకారి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి వెలిగించి నివాళులు అర్పించారు. పెన్షనర్లకు పెన్షన్లుతో పాటు ఫ్యామిలీ పెన్షన్ పొందే విధంగా న్యాయపోరాటం చేసిన నకారి సేవలను కొనియాడారు. రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి సమావేశానికి హాజరై పెన్షనర్ల సంఘ భవనం నిర్మాణానికి స్థలం మంజూరు చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పి.సి.బెహరా, ఉప్పాడ నారాయణరెడ్డి, కొనతాల మోహనరావు, శ్యామసుందరరావు, పల్లెల నూకరాజు, కృష్ణ, ఆనంద్, కొనతాల బాలరాజు, కొనతాల బాలయ్య, కుండల రామారావు, బెహరా, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ధనుంజయరెడ్డికి నంది అవార్డు పురస్కారం



ఇచ్ఛాపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త
టి.బరంపురం గ్రామానికి చెందిన కళాకారుడు తిప్పన ధనుంజయరెడ్డికి నంది అవార్డు పురస్కారాన్ని అందజేశారు. హైదరాబాద్‌లో తెలంగాణ కల్చరల్ మెగా ఎంటర్‌ప్రైజెస్ రుద్ర ఈవెంట్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నంది అవార్డు గ్రహీత సమీర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు సుమన్, మిమిక్రీ నటులు శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ధనుంజయరెడ్డికి అవార్డు పట్ల పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాబుతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి



కోటబొమ్మాళి, డిసెంబర్ 17, ప్రభాతవార్త
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అని టీడీపీ సీనియర్ కార్యకర్త పాగోటి ముత్తురాజు అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండలం కిష్టిపురం గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరిగి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలోని పథకాలు గురించి వివరించి ప్రమాణపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బడుగు, బలహీనవర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా సూపర్ సిక్స్ పేరుతో ఈ పథకాలన్నీ తెలుగుదేశం పార్టీ విజయం అనంతరం అమలు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ప్రజలంతా చంద్రబాబు చిత్తశుద్ధి ఏంటనేది ప్రజలు గ్రహించి రాబోవు ఎన్నికల్లో ప్రజలంతా టీడీపీ విజయానికి సహకరించాలని వారు కోరారు. అలాగే చీపుర్లపాడు, కోటబొమ్మాళి, తిలారు, తదితర గ్రామాల్లో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామాల్లోని కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు

శ్రీకాకుళం, డిసెంబర్ 17, ప్రభాతవార్త
విశాఖపట్నంలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 13న ప్రారంభమైన మార్గశిరమాసోత్సవములు సందర్భంగా శ్రీ చక్రనవవర్నార్చన, లక్ష్మీహెూమం, వేదపారాయణ, సప్తశతీ పారాయణ, మహావిద్యాపారాయణ నిర్వహించుట జరిగిందని 17న శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి త్రికాల పంచామృతాభిషేకం సేవలో 14 మంది ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పూజలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి కె.శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, ధర్మకర్తలు బి.సత్య రూపవాణి, ఎం. ధనలత, బి. వెంకటరత్నం, వి.మారుతి ప్రసాద్, ఎన్.ఎస్.ఎస్.సుబ్రహ్మణ్యం, ఎస్.సురేష్, ఆలయ సహాయకార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వర రావు మొదలగు వారు పాల్గొన్నారు.

18-12Pg10fVS:Layout 1 1/1/02 6:12 AM Page 1






# తొలివన్డేలో చెలరేగిన టీమిండియా

## 8 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై గెలుపు



**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా బోణీ కొట్టింది. అసాధారణ బౌలింగ్‌కు మంచి బ్యాటింగ్ తోడుకావడంతో ఘనవిజయం సాధించింది. ఆదివారం జరిగిన తొలి వన్డేలో సమిష్టిగా రాణించిన భారత్ ఎనిమిది వికెట్ల తేడాతో గెలిచింది. మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా 116 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్‌సింగ్ 37 పరుగులిచ్చి ఐదు వికెట్లు తీస్తే ఆవేశ్‌ఖాన్ 27 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసాడు. సఫారీ బానయటర్లలో ఆండిలే పెహ్లుక్వాయో49 బంతుల్లో మూడు ఫోర్లు రెండు సిక్స్‌లతో 33, టోనీ డిజోర్జీ 22 బంతుల్లో రెండుఫోర్లు, రెండు సిక్స్‌లతో 28 పరుగులుచేసి టాప్ స్కోరర్లుగా నిలిచారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన భారత్ 16.4 ఓవర్లలోనే రెండు వికెట్ల నష్టానికి 117 పరుగులు చేసి 200 బంతులు మిగిలి ఉండగానే గెలిచింది.రుతురాజ్‌గైక్వాడ్ ఐదు పరుగులతో విఫలంఅయినా అరంగేట్రప్లేయర్ సాయి సుదర్శన్ 43 బంతుల్లో 9 ఫోర్లతో 55 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. శ్రేయస్ అయ్యర్ 45 బంతుల్లో ఆరుఫోర్లు, సిక్స్‌తో 52 పరుగులతో ఇద్దరూ అర్థసెంచరీలుచేసారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో వియాన్ ముల్డర్, ఆండిలో పెహ్లుక్వాయో తలో వికెట్‌తీసారు. ఐదు వికెట్లతో విజయంలో కీలకంగా నిలిచిన అర్ష్‌దీప్ సింగ్‌కు మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా 1-0తో ఆధిక్యంలోనిలిచింది. ఇరుజట్లమధ్య రెండో వండే మంగళవారం జరుగుతుంది. స్వల్పలక్ష్యఛేదనకు దిగిన టీమిండియాకు ఆదిలోనే గట్టిషాక్ తగిలింది. ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ఐదు పరుగులతోముల్డర్ వికెట్లముందు బోల్తాకొట్టించాడు. క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్,మ రో ఓపెనర్ సాయుసుదర్శన్‌తోకలిసి అప్రమత్తంగా ఆడాడు. భారత్ పవర్‌ప్లేలో వికెట్ నష్టానికి 61 పరుగులుచేసింది. ఇదేజోరును కొనసాగించిన ఈ ఇద్దరుజోడీ వేగంగాపరుగులు అందుకుంది. సాయిసుదర్శన్ 41 బంతుల్లో అర్థసెంచరీపూర్తిచేస్తే అయ్యర్ 44 బంతుల్లోఅర్థసెంచరీచేసాడు. విజయానికి ఆరుపరుగుల దూరంలో భారీ షాట్ ఆడే ప్రయత్నంలో శ్రేయస్ అయ్యర్ క్యాచౌట్ కాగా తిలక్‌వర్మ ఒకే ఒక్క పరుగుచేసి సాయిసుదర్శన్ విజయలాంఛనం పూరినతచేసాడు.



# నిన్న షమీ, నేడు ఇషాన్ టెస్టుసిరీస్‌కు దూరం!

**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌ప్రారంభానికి ముందు భారత్ మరో కీలక ఆటగాడు దూరం అవుతున్నాడు. ఇషాన్‌కిషన్ కూడా రెండు టెస్టుల సిరీస్‌కు అందుబాటులో ఉండలేనని బిసిసిఐకి సమాచారం ఇచ్చాడు. దీనితో ఆతడికివిశ్రాంతినిచ్చిన మేనేజ్‌మెంట్ తెలుగు కుర్రాడుకెఎస్‌భరత్‌కు ఛాన్స్ ఇచ్చింది. ఇషాన్‌స్థానంలో భరత్‌ను ఎంపికచేసినట్లు బిసిసిఐ ప్రకటించింది. ముందురోజే షమీ ఫిట్‌నెస్ నిరూపించుకోలేకపోవడంతో టెస్టు సిరీస్‌కు దూరం అయ్యాడు. ఇషాన్‌కిషన్ దూరం కావడానికి కారణాలను బిసిసిఐ వెల్లడించలేదు. వ్యక్తిగత కారణాలవల్ల దూరం అవుతున్నట్లుమాత్రమే వివరణ ఇచ్చింది. దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌కోసం ఎంపికచేసిన టీమ్‌నుంచి విడుదలచేయాలని టీమిండియా యువ ఆటగాడు ఇషాన్‌కిషన్ బిసిసిఐకి రిక్వెస్టు పెట్టాడు. వ్యక్తిగత కారణాలతోనే ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. దీనితో ఇషాన్‌ను టెస్టు టీమ్‌నుంచి తప్పించింది. ఆతడిస్థానంలో కెఎస్‌భరత్‌ఉ ఎంపికచేసాం. భరత్ త్వరలోనే జట్టుతో చేరతాడని బిసిసిఐ ప్రకటన జారీచేసింది. డిసెంబరు 26 నుంచి 30 వరకూ జనవరి మూడునుంచి ఏడో తేదీవరకూ టెస్టుమ్యాచ్‌లుంటాయి. ఇక టెస్టు సిరీస్‌కు రోహిత్‌శర్మ కెప్టెన్సీలో శుభ్‌మన్‌గిల్,యశస్విజైస్వాల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, రుతురాజ్ గైక్వాడ్, కెఎల్‌రాహుల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్, సిరాజ్,ముకేష్‌కుమార్, జస్‌ప్రీత్‌బుమ్రా, ప్రసిద్‌కృష్ణ, కెఎ స్‌భరత్‌లు ఉంటారు.

# పెర్త్ తొలిటెస్టులో కుప్పకూలిన పాకిస్థాన్

## 360 పరుగుల తేడాతో ఆసీస్ విక్టరీ



**పెర్త్:** పాకిస్థాన్‌తోజరిగిన తొలిటెసు ్టలో ఆస్ట్రేలియా 360 పరుగుల తేడాతో గెలిచింది. ఈ విజయంతో మూడు టెస్టుల సిరీస్‌లో ఇప్పటికే ఆధిక్యంతో నిలిచింది. ఆసీస్ గడ్డమీద పాకిస్థాన్‌కు ఇది వరుసగా 15వ టెస్టు ఓటమి కావడం గమనార్హం. పాక్‌చివరిసారిగా 1995లో సిడ్నీ వేదికగా జరిగిన టెస్టులో ఆసీస్‌ను ఓడించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 487 పరుగులకు ఆలౌట్ అయింది. కెరీర్‌లో చివరి టెస్టు సిరీస్ ఆడుతున్న డేవిడ్ వార్నర్ 164 పరుగులు భారీ శతకంచేయగా మిచెల్‌మార్ష్ 107 బంతుల్లో 90 పరుగులు, ఖవాజా 41, హెడ్ 40 పరుగులతో రాణించారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ 271 పరుగులకే ఆలౌట్ అయింది. టాప్ బానయటర్లు షఫీక్ 42, ఇమామ్ ఉల్ హాక్ 62, మసూద్ 30 పరుగులతోరాణించారు. ఒకదశలో 133/3తో పర్వాలేదనిపించేలా కనిపించిన పాకిస్థాన్‌జట్టు తర్వాత వరుసగా వికెట్లు నష్టపోయింది. మాజీ కెప్టెన్ బాబర్ 54 బంతుల్లో 21 పరుగులుమాత్రమే చేసాడు. ఆఘా సల్మాన్ 76 బంతుల్లో 28 పరుగులుచేసి అజేయంగా నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 216 పరుగులు ఆధిక్యం సంపాదించిన ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 233/5 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. ఖవాజా 90 పరుగులుచేయగా వార్నర్ డకౌట్ అయ్యాడు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో కొద్దిలో సెంచరీ మిస్‌చేసిన మిచెల్‌మార్ష్ సెకండ్ ఇన్నింగ్స్‌లో 68 బంతుల్లో 63 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.

450 పరుగులలక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి వచ్చిన పాక్ 89 పరుగులకే కుప్పకూలింది. సాద్‌షకీల్ చేసిన 24 పరుగులే ఆజట్టుకు అత్యధిక స్కోరు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్, హేజిల్‌వుడ్‌లు తలో మూడు వికెట్లు తీస్తే స్పిన్నర్ నాథన్‌లియాన్ రెండు వికెట్లు తీసాడు. కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ ఒక వికెట్ పడగొట్టాడు. మిచెల్‌మార్ష్‌కు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు లభించింది. తొలి ఇన్నింగ్స్‌లో చేతులెత్తేసారు. దీనితో నాలుగోరోజే మ్యాచ్‌ముగిసింది. ఈ టెస్టులో ఐదు వికెట్లు తీసిన నాథన్ లియాన్ టెస్టుల్లో 500 వికెట్లను ఖాతాలో వేసుకున్నాడు. ఈ ఘనత సాధించిన రెండో ఆఫ్‌స్పిన్నర్, ఓవరాల్‌గా ఎనిమిదవ బౌలర్ లియాన్‌కావడం విశేషం. మెల్‌బోర్న్ వేదికగా ఈనెల 26న పాక్ ఆసీస్ మధ్య బాక్సింగ్‌డే టెస్టు ప్రారంభం అవుతుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.